

ద్వితీయ
జన్మదిన
సంచిక

జూన్ 74



మధుమాల

సచిత్ర లిఖిత మాస పత్రిక

నా

ద్వితీయ జన్మదిన సందర్భమున

తమ

ఆశీస్సులను, ఆకాంక్షలను

పంపిన

పాఠకులకు నా హృదయపూర్వక

కృతజ్ఞతాభినందనలు.

ఇట్లు

మీ


సన్నిహిత పత్రిక

"మేఘమాల"


కొంటె వదిన


— పి. సత్య
















సంపుటి 3 | సంచిక 1

జూన్ 1974

-: ఎడిటర్ :-

పూర్ణచంద్

-: మేనేజింగ్ డైరక్టర్ :-

అంబికానంద్

-: పబ్లిషింగ్ :-

కళాకేళి

— ఆర్ట్ —

మా.రా & పూర్ణశ్రీ

ADDRESS EDITOR, 'MEGHA MALA'.

ఈ సంచికలో . . .

1. సంపాదకీయం — 3
2. అభిప్రాయాలూ – అభినందనలూ — 5
3. ఇల్లాలు – పెద్ద కథ — చంద్ — 9
4. విధి – విధానం — శ్రీ వి. వెంకటేశ్వర్రావ్ — 13
5. సెగలు పొగలు — కవిత — రామ్మోహన్ — 18
6. దొరికిన దొంగలు – క్రైమ్ – పి.వి.జి. రాజు — 24
7. వాళ్ళు – వీళ్ళు – ప్రసూన — 27
8. అమృత సిద్ధి — వైధృవ – నాటకం — 29
9. జ్ఞాపకాలు — రాధిక — 43
10. రా! నేస్తం! రా! వేగిరం – వచన కవిత – శ్రీ పి. రంగనాథ్ — 47
11. దేవాలయంలో దేవుళ్ళాటలు – శ్రీపురాణం కుమార రాఘవ — 52
12. ఒరిగిన ఒంటి — గూడపాటి బాబూ శాస్త్రి రావు — 60
13. ప్రేమయాత్ర — రాధ – స్వామి — 67
14. శాంతివదన — పి. సత్య — పెద్ద కథ — 68
15. మోసగించిన మగువ – శ్రీదేవి " — 74
16. విశ్వకవి – యమ్మెల్లె నార్క ప్రసాదు — 85
17. అర్ధరాత్రి ఆర్తనాదం — జనప్రియ — 89
18. కార్టూన్ పేజి — 95
19. దేవుడు ఇట్లాగూ చేస్తుంటాడు. శ్రీ జి. కృష్ణ — 96
— 101
20. స్త్రీ
21 ప్రణయగీతి – గేయం – చిరంజీవి – 105
22. చిత్ర మాల – 106
23.

ముఖ చిత్రరచన
శ్రీ మాధవ్

ఈ సంచికకు
అమూల్య సహకారాన్నందించిన శ్రీయుతులు
[illegible] రామ్మోహనరావు గారికి మా హృదయ
పూర్వక కృతజ్ఞతలు తెలుపుచున్నాము

|| సం ||

సంపాదకీయం 3

ఈ నాడు ఇతర దేశాలను ఆకర్షిస్తున్న, ఆశ్చర్య పరుస్తున్న, ఆందోళన కలిగిస్తున్న విషయం ఇండియా యీ మధ్య భూగర్భంలో అణు పరీక్ష జరపడం.

ఈ అణు పరీక్ష జరిపిన దేశాలు ఐదయితే ఇప్పుడు భారత్ కూడా చేరి ఆరవ దేశమైంది.

ఒక దేశం అణు పరీక్షలు జరపడమనేది అంత సాధారణమైన సంగతి కాదు. అందుకు కోటానుకోట్ల రూపాయలు వ్యయం అవుతాయి. ఇండియా వంటి ఒక బీద దేశం అటువంటి అపూర్వ యత్నం చేయడం, అందులో మొదట్లోనే విజయాన్ని సాధించడం నిజంగానే అపూర్వం. అది మన దేశ ప్రశాస్త్రజ్ఞుల యొక్క ప్రతిభా విశేషాలను కూడా వెలుపలికి తెస్తోంది. అయితే ఇది చాలా ప్రశ్నలు జనిస్తానికి తావాదం చేస్తోంది. ఒకటి ప్రస్తుతం ఇండియా అనేక సమస్యలతో సతమతమౌతుంటే, తన శక్తికి మించిన యీ అణు పరీక్షలను యలా తగింది.? ప్రస్తుత ఇందిరా గాంధి ప్రభుత్వం, ప్రజల దృష్టినుండి ఈ సమస్యలను మళ్లించడానికి ఈ పరీక్షలు జరిపి తన ఆధిక్యతను పునః ప్రతిష్ఠించుకోదలుస్తోందా? లేక దీని వెనుక ఏదైనా రాజకీయ ప్రయోజనముందా? పాకిస్తాన్, నేపాల్, భూటాన్, వంటి పొరుగు రాష్ట్రాలను భయపెట్టాలని చూస్తోందా?? అమెరికా, చైనా వంటి అగ్రరాజ్యాలతో పోటీ పడాలని చూస్తోందా? ఇలా ఎన్నో ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

'ఊరందరిది ఒక దారైతే వులిపికట్టెది వేరొక దారి' అన్నట్లు అమెరికా శకుని పాత్ర వహిస్తు మరింత అగ్నికి ఆజ్యం పోసినట్లుగా వుంది. భారతదేశానికి యిక ముందు ఎటువంటి సాయం చేయదట! అందుతోడే అపాన వాయువు వచ్చినట్లు బ్రిటన్ కూడా గోడ మీద పిల్లి వాటాన్ని అనుసరిస్తోంది. కెనడా తన రక్షణ వస్త్రంతం అధిగమించి యిక ముందు భారత్ కు ఎలాంటి సహాయమూ అందివ్వకూడదని నిశ్చయించింది. చైనాకు భారత్ అణు పరీక్ష ఇంతవరకూ అంతు బట్టినట్లు కనపడదు. దీని వెనుక శాస్త్ర ప్రమేయము ఏదో ఉన్నట్లు భావిస్తున్నది. ఈ రహస్యాన్ని ఎలాగైనా ఛేదించాలని సింగపూరు నుంచి గట్టి సి.ఐ.డి.లను ఏర్పాట్లు చేస్తున్నట్లు వార్తలు వినవస్తున్నాయి.

ఇదంతా ఇలా వుంటే భారత్ ఈ అపూర్వ[illegible] గాథని సెంటో మహాసభలో కొట్టివేసింది.

ప్రపంచంలో తన ఆధిక్యతను పెంచుకోవాలని చూచి, హిరోషిమా, నాగాసాకీలపై అణుబాంబులు వేసి, వాటిని 4 యుద్ధ ముగిసి, అమాయకులైన ప్రజలను నాశనం చేసిన, అమెరికా, [illegible] క్ష పేరుతో అనేక సార్లు సముద్ర జలాలలో అణుశక్తిని నింపి, జడ జాగ్గని మేల్కొలిపి, ప్రపంచ మానవ వర్గాన్నే కలుషితం చేసిన చైనా, అమాయకులైన తూర్పు పాకిస్థాన్ ప్రజలపై కసాయి దాడి జరిపి యా రణ హోమం సాధించిన పాకిస్తాన్, యింతకాలు శాంతి ప్రవచనాలు పలుకుతున్నాయంటే నవ్వొస్తోంది. అది వాళ్ళ సంకుచిత తత్వానికి, అసూయకు నిదర్శనం.

ఎవరేమనుకుంటేం మనకేం! రాజస్థాన్ ఎడారిలో శాంతియుతంగా అణ్వస్త్ర పరీక్ష జరిపి విజయాన్ని సాధించినదన్న వార్త విన్న, [illegible] భారత ప్రజలు ఆనందంతో నృత్యం చేసారు, గీతాలు పాడుతున్నారు. మనకిది ఆనందం; ఇదే పరమానందం.

ఒక పిలుగునా కబళిద్దామనే పాలకొటుకాలు ఆ పిలుగు దగ్గరికి చేరక ముందే పెదిమకి ముంది మస్తై పోయాయి. ఎంత ఖర్మ వారిది!

మొదటినుంచి ఇండియా అణుశక్తి గురించిన ఒకే ఉద్దేశంతో ఉంది. అదే శాంతి! పారిశ్రామికాభివృద్ధి గల్గిన ఆ మహత్తర అణుశక్తిని మానవ కల్యాణానికి కూడ ఎందుకు వినియోగించుకో కూడదు? భూగర్భంలో, బండరాళ్లను పగులకొట్టి ఖనిజ సంపదను వెలికి తీయవచ్చు. యంత్రాలను అవలీలగా నడపవచ్చు. అణుశక్తిని ఇంధన శక్తిగా ఉపయోగించవచ్చు. కత్తి పదునైనది. దానితో కూరలు కోయవచ్చు, పీకలు కోయవచ్చు! ఏది మంచో, ఏది చెడో తెలిసికొనే విచక్షణ జ్ఞానం యిచ్చిన నాడు, యీ మానవులూ దేవతలవుతారు. యీ భూమి స్వర్గధామమౌతుంది. భారత్ తన శాంతి విధానాన్ని నుండి విడనాడలేదు. ఇంక ఎందుకూ ఆ శాంతికే కట్టుబడి ఉంటుంది.

[illegible]!
లోకా సమస్తా సుఖినోభవంతు!

ఓం శాంతి: శాంతి: శాంతి:!

— ఎడిటర్
తే: 2-6-'74

గౌరవనీయులైన "మేఘమాల" సంపాదకులకు

ఆర్యా!

మీరు అమితమైన ఉత్సాహముతో, అనేక వ్యయ ప్రయాసలకోర్చి వెలువరించుచున్న 'మేఘమాల' లిఖిత మాస పత్రికను చూచినాను. దానిని మొదటి నుంచి చివరివరకూ సాకల్యముగా చదివాను. మీ విజయం ఉత్సాహములకు చాలా సంతోషమయినదిగా ఉన్నది. ఇక ముందు కూడ మీ పత్రిక సమధికోత్సాహముతో విజృంభించి, అచిర కాలములో "ప్రింటింగ్ స్టేజి" నందుకొనగలదని ఆశిస్తున్నాను.


ఇట్లు

మీ శ్రేయోభిలాషి

యస్. రామమోహనరావ్,
విజయవాడ-11

'మేఘమాల' చదివాను. చాలా బాగుంది. కొత్తలోనే ఇంత అందంగా ఉందంటే దీన్ని కూర్చిన వారి శ్రద్ధా సంపత్తి కొనియాడ తగినదే!

ఇంతవరకు తిరువూరు మొదలగు ఊర్లకు మాత్రమే పరిమితమైన మేఘమాల ఇప్పుడు మా మేఘమాల అయినది. కనుక దాని అభివృద్ధి మా అభివృద్ధి. మేఘమాల యందు



కేవలం కథలు, సినిమా విషయములే కాక సూక్తులు, సీరియల్స్ కనీసం రెండయినా వుండాలి. ఈ మా సలహాను స్వీకరిస్తారని అనుకుంటూ వ్రాస్తున్నాను.

మా మేఘమాల దినదిన (సాల్) యూస మాసాభివృద్ధినొంది సకాలంలో అందాలి అని కోరుకొంటూ..

మేఘమాల పాఠకురాలు

లక్ష్మి —
విజయవాడ

ఇంతవరకు మీ "మేఘ" మాల అనుకుంటున్న 'మేఘమాల' ఇప్పుడు మా "మేఘమాల" అయినది. ఇక దీనిపైన మా హక్కు కూడ ఉంది.

మేఘమాల చదివాను. చాలా బాగుంది. పత్రిక టైటిల్ ఇంకా బాగుంది. టైటిల్ విషయంలో ఎంత కృషి చేశారో టైటిల్ను చూస్తేనే తెలుస్తుంది.

నాదొక చిన్న విన్నపం. ఇది

పాఠకులందరూ ఆమోదిస్తారని తలంటాను.

మీ పత్రికలో టెక్నికల్ కథలను కూడా ప్రవేశపెట్టగలరని ఆశిస్తున్నాను.

ఇట్లు
ఒక మేఘమాల
పాఠకురాలు
డి. సనుల
విజయవాడ.

మీ మేఘమాల చదివాను. మొదటి దానికంటే మిగిలిన వాటిలో చాలా అభివృద్ధి కనపడింది. దీని తర్వాత సంచిక ఇంకా బాగా వస్తుందని ఆశిస్తున్నాను. సాధ్యమైనన్ని ఎక్కువ కాపీలు సైక్లోస్టైల్ చేసి విడుదల చేయుటకు ప్రయత్నం చెయ్యండి. బొమ్మలు చాలా బాగా వేస్తున్నారు. మీ వారి పత్రికా కాపీని ప్రతినెలా మా కాళహస్తికి పంపిన యెడల circulate చేయగలను. మా (కా. బా. ర. సం) కాళహస్తి బాలల రచయితల సంఘం ద్వారా ప్రచారము చేసి, సహాయము చేయగలను. దీని అభివృద్ధియే మా అభివృద్ధిగా భావించి, సాధ్యమైనన్ని రచనలను పంపి సహాయము చేయగలను.

విజయరాధిక
29-5-76. శ్రీ కాళహస్తి

> పాఠకులు తమ అభిప్రాయాలను పంపునప్పుడు పొగడ్తల కన్నా, సద్విమర్శలకు ప్రాధాన్యత యిస్తారని ఆశిస్తున్నాం.
> ॥సం॥

మేఘమాల సంపాదకులకు,

ఆర్యా

మీ మేఘమాల త్రైమాస పత్రికను అయిదింటిని చదివే అవకాశం కల్గింది. ఇంత చిన్న వయసులో త్రైమాస పత్రికను నడుపుచున్న మీ మేధాశక్తిని కొనియాడుటకు నా శక్తి చాలదేమో. చిత్రముల గీసిన చిత్రాలు చాలా బాగున్నాయి.

మీ పత్రిక అచిరకాలంలో ప్రింటింగ్ స్టేజి నందుకోగలదని ఎంతగానో వాంఛిస్తూ, భగవంతుని ప్రార్థిస్తున్నాను.

డి. ఆర్. కె. ప్రసాదు
శ్రీకాళహస్తి

నేనింతవరకూ అనేక రకాలైన పత్రికలను చూశాను. కానీ, నూతన పద్ధతిలో ఇంత ఉత్సాహంతో వెలువడుతున్న పత్రికను చూడడం ఇదే మొదటిసారి. చిత్రాలను మించి

న ఆత్మికత్వాన్ని, ఆత్మికత్వాన్ని ఒలికించిన చిత్రాలు. వీటిలో ఏది గొప్పో నిర్ణయించుకోవడం కూడా కష్టమే! విద్యార్థులుగా చదువుతూ ఎటువంటి ఆటంకం కల్గించుకోకుండా ఇంత చిన్న వయసులోనే మరింత పెద్ద పని చేయగలిగారంటే కొనియాడటానికి నేను కూడా కవినైతే బాగుండేది!

మీ పత్రిక సాధ్యమైనంత త్వరలోనే ప్రింటింగ్ స్టేజి నందుకొని, యువ రచయితల చాలా మందిని, పెద్ద పత్రికలలో స్థానం దొరక్క, నిరాశాపూరితులైన వారిని ప్రోత్సహించగలదని ఆశిస్తున్నాను. ఇది నా సలహాగా కూడా సంపాదకులు గుర్తించగలరు.

ఇట్లు
వి. విజయలక్ష్మి M.Sc.
మద్రాసు-5

నేను చూసింది మీ దీపావళి సంచికను మాత్రమే! కానీ అది చదువుతున్నంతసేపు, చాలా హాయిగా ఫీలయ్యాను. తొలి యత్నంలోనే ఇంత బాగా తయారుచేసిన మీకు నా హృదయపూర్వక అభినందనలు.

మీ పత్రిక ప్రతినెలా అభివృద్ధి చెందుతూ, ఎప్పుడూ, సాధ్యమైనంతవరకూ క్రొత్త, యువ రచయితలతో వెలుగొందగలదని ఆశిస్తున్నాను.

పి. మీనాకుమారి
విజయవాడ.

యువతలో నవత ప్రతిబింబించే మీ "మేఘమాల"కు 'త్రీ చీర్స్'!

వి. కె. ఎమ్. ఆలక్
సబ్-ఎడిటర్,
ఇండియన్ ఎక్స్‌ప్రెస్

రచనలు, మంచి చిత్రాలతో బాటు ఎక్కడైనా ఫొటోగ్రాఫులు కనబడుతాయేమోనని ప్రతి పేజీ చూశాను. లేవు. ఒక వేళ చదువరులు చింపుకుపోయినా, నేను తీసిన ఫొటోలు మీ పత్రికకు ఇవ్వాలనిపించింది. ఇస్తాను.

ఎస్. మురళీధర్
స్టాఫ్ ఫొటోగ్రాఫర్,
ఆంధ్రప్రభ,
విజయవాడ.

"నవజీవన బృందావన నిర్మాతలైన
కొత్త యువకులు ప్రగతిపథంలు
పురోగమించాలని, పురోగమిస్తూ
స్మరణ నా ఆశ; ఆశతో
అన్న ఋజువు చేస్తున్నది
సుందరమందారములు."
కొండముది దశి
ఆంధ్రప్రభ.

8

హైందవ సంస్కృతి ఆది
నాన్ని ప్రతిబింబించే
ప్రతిభా రూపకల్పన
చేయ గలరని మా
ఆకాంక్ష!

ఈ వార పత్రిక
క్రమాభివృద్ధి చెంది
అచ్చులో వెలువడి
అట్టి మాస పత్రిక
లలమానికం కా
ని ఆశిస్సు!

శ్రీ వై. హరి

A. ELLAIAH
EDITOR.
ADARSINI
(TELUGU WEEKLY)
SRIKALAHASTHI

ఆదర్శిని
12-7-74

ప్రియమైన శ్రీ జి.వి.పి. చంద్ గారికి,

మీరు శ్రమతీసుకొని అందంగా లిఖిత రూపంలో ప్రచురిస్తున్న "మేఘమాల" మాసపత్రిక మిత్రులు శ్రీ విజయరాఘవ ద్వారా చూడడం జరింది. సంతోషాన్ని కల్గించింది. మీరు తీసుకొనుచున్న ఓపిక, శ్రద్ధలను అభినందించ వలసివుంది. మీరు యిలాంటి సత్కార్యములతో ఇంకా ముందుకు పోయి పెద్దల ఆశిస్సులు పొంద గలరని ఆశిస్తున్నాను.

భవదీయ
ఎల్లయ్య
12-7-74

ఆకాంక్ష — ఆశిస్సు.


మిత్రులు పూర్ణచంద్ సంపాదకత్వాన వెలువడుచున్న "మేఘమాల" వారి పత్రిక పఠులు ~~చూచుట~~ భాగ్యాలు కల్గినది.

నేడు 'అశాంతి' తో బాధ పడుచున్న విద్యార్థిలోకానికు ఇది ఒక తరుణోపాయాలు!

ఇల్లాలు

"చంద్"

పెద్ద కథ



జరిగిన కథ

[రఘు, విజయ లోకం దృష్టిలో దంపతులే అయినా దాంపత్య సుఖాన్ని అనుభవించి ఎరుగరు. రఘు తిరుగుబోతు. తనకు చిన్నప్పుడే, ఏ ఊహా తెలియని వయసులోనే విజయని తనకిచ్చి అంటగట్టారని, బంధువులందరితోను తెగతెంపులు చేసుకొన్నాడు. విజయ [illegible] బతుకుతుందని, ఆమె తన ఇల్లాలన్న సంగతే అతను మరిచాడు. అతని చెల్లెలు శారద. వేళ అతనికి బుద్ధిచెప్పి మంచివాడుగా మారుస్తాడు. ఆ విశ్వాసం తోటే శారదని అతనికిచ్చి పెళ్లిచేయాలనుకొంటారు. కాని ఆమె దినకర్‌ని ప్రేమిస్తుంది. తన మనసు మార్చుకోలేనని చెప్తుంది—]

అది సంధ్యా సమయం అస్తమిస్తున్న సూర్యుని ఎర్రని, చల్లని కిరణాల సాయంత్రమది. పగలంతా కష్టపడి వచ్చి, తన కోసం వేచి ఉన్న/ఎదురు చూస్తున్న తన యింటి వారితో ఈ లోకాన్నే మర్చిపోయే కాలమది.

నిశీ కాంత తన నల్లని ముసుగు లో లోకాన్ని దాచుకోవాలని చూస్తోంది. అది పున్నమి రోజు. సూర్యుడు కు వీడ్కోలు చెప్తూ నాకై వస్తున్నాడు చంద్రుడు..

అది నదీ తీరం. ఫ్లోరసెంటు దీపాలు చక్కటి కాంతి గా వెలుగుతున్నాయి. కార్మికులంతా తమ పనులు పూర్తిచేసుకొని వెళ్ళి పోయారు. ఆ ప్రాంతమంతా నిశ్శబ్దం గా ఉంది.

నది ప్రవాహపు సవ్వడి ప్రేమికుల ప్రథమ సమాగపు గుసగుసలను గుర్తుచేస్తున్నది.

నదిలో చంద్రబింబం పాలసముద్రం వెండి పడవలా మెరిసి పోతూంది. అదిప్రక్క ఆ కాంత ప్రాప్తే పాన పాత్రంలా మెరుగులతో కన్పిస్తోంది.

నల్లటి కురులు, మల్లె ఘుంపులం తగరిరం, తెల్లటి చీర, పూల జడ వేసుకున్న ప్రక్కది కాంతే దిగి వచ్చినట్లుంది శారద. ఆనాటి ప్రకృతి ఆమె అందాన్ని మరింత ద్విగుణీకృతం చేస్తోంది.

'గోపీ'! తనకే ఆనుకుని కూర్చున్న గోపాల్ని పిలిచింది శారద.

"ఊఁ" అన్నాడు గోపాల్.

'ఏంటాలోచిస్తున్నావ్!'

'ఏం లేదు, శారదాంగీ పాత గా ఎంతెందుకు ఇంకా ఇంత కాలం మౌనం!'

"అలా చుక్కలు లెక్కపెడుతూ కూర్చుంటే ఎలా సాధ్యం?"

"మా పెద్దవాళ్ళను పిలిపించి మా అన్నయ్యని మాట్లాడమని చెప్తాను."

"ఈపాటికి పొద్దు పోయింది ఇంక వెళ్దామా?" అంది శారద చేతిలోకి పుస్తకాలు తీసుకుంటూ.

"మళ్ళీ రేపు కలుస్తావు కదూ!" అన్నాడు ఆమె బుగ్గ మీద చిన్నగా చిటికె వేసి ఆమెను తన వేపు త్రిప్పుకుంటూ.

"అలాగే వస్తాను, కాని నువ్విలా చేశావంటే మాత్రం నేనసలు రాను మాట్లాడను" అంది అతని కౌగిలిని విడిపించుకుంటూ, కొంచెం అలిగినట్టు బుంగ మూతి పెట్టి.

చిన్నగా నవ్వాడు గోపి, ఆమె చెంపని నొక్కుతూ. రాసాగి శారద మాట్లాడకుండా వెనక్కి తిరిగి నడవసాగింది ఇంటి వేపు పరుగ్గా. సిగ్గుతో తలవంచుకుని నడుస్తోంది. ఆమె ప్రక్కనే కొంచెం దూరంగా నడవసాగాడు గోపి.

* * *

"ఆగు!" ఇంట్లోకి అడుగు పెట్టగానే గద్దించింది స్వరం. మొదట ఉలిక్కిపడి తర్వాత వెనక్కి తిరిగి చూసింది శారద. ఎదురుగా రఘు. భయంతో గజ గజా వణికిపోయింది శారద.

"ఎక్కడికి వెళ్ళొచ్చావు ఇప్పుడు దాకా?" చెప్పకపోతే చంపుతానన్నట్లు ఉన్నాడు ఆవేశంగా ఆమె కళ్ళలోకి చూస్తూ.

ఆ తని కంఠస్వరం వినేసరికి ఆమె గొంతులో మాటలు పెగలేదు. రెండు పెదాలు ఎవరో కుట్టేసినట్లుగా కొంచెం కూడా విడివడలేదు.

"ఇప్పుడు దాకా ఆ గోపీ గాడితో గడిపి వచ్చావు కదూ? మాట్లాడవేం?"


ఇంక అబద్ధం ఆ

ఒక తప్పుడు పని మనసు
లో ఉంచుకుని ఇన్నాళ్ళుగా
పిల్లల్ని కదలించేసారది
" కాలేజీ లో పాలిటిక్స్
తో ఉన్నాయి అందుకని వాళ్ళ.
లో చేతా పోతుంది...
ఉంది...కారణ. ఎంతో
ఇన్నాళ్లుగా. నిశ్శబ్ద నలు
బలం కొన్నేంగా ఉంది.
నేర్చుకుని! ఇంకా
ఉపన్యాసం లేమిచున్నా
రు. పిల్లలెవరు? కాలే
జీలంక లో ఏ గొప్ప
గాడి పిల్లలెంటూ
పై కాలేజి కదా! మనస్సు
చదివే చదువది?
ఆయితే తెలుస్తుంది
కాలేజీ నెంబరులు! ఇ
ళ్లు కదిలింది కాంగ్రెస్
రణాలదాం, ఇబ్బంది!
కారణ ఇంక వాళ్ళ
ద కొకి పోయింది. నిజం
గా ఆ రాయి వాళ్ళన్ను
ఉన్న లోపల ఉద్యోగం
టికి ఎక్కువ కలిపి
వచ్చింది. తన బలం
పొంద తనక్కాలిన
గొంతు కలిగింది. ఆ
రాయి ఉన్నంత సహించ
లేదు. అలాగే వస్తు
పడుతుంది. ఉన్నాయి
లేనంటి ఉంటే! ఇంక
దానికి లేదుగా లేదు.
ఎన్ని తను గానిస్తే
కదిలిస్తాడా? .... పైగా
ఇంక తనకు గల
తన పదవి! ఆ..
సలహా తీసుకుని లా
గ, కర్తవ్యం ఆలో
చించాలి.
పదవి' ఉపయోగించ
టాలా తనకు వాగించు
లో రఘు ఎక్కడ వెళు
తున్నా భయపడింది!
పన్లేదు ఇంకా నాలా
సంగంలో ఉండి ఆలో
చు. తనకు వాళ్లు
నంచియున్న లేదు.
'ఇంక నుంచే నాకు
'తక్కువ' ఉండే తన
గొడవ తెచ్చి ప్రాణాల
కొచ్చి పెట్టి ఇవ్వడం ఇది
. విలయం ఆమెను చూ
స్తే, ఉపనయించేసా
రది.

'మిగతా వచ్చే నెల
చదవండి!'

"ఐ సే, యు షట్ గెట్ అవుట్" అధికార పూర్వకమైన ధ్వని ధ్వనించింది ఆగదిలో. "ముష్టెందుకు అరచి చచ్చినా లాభంలేదు. నాదగ్గర ఖాళీలు లే శాస్త్రి! అనవసరంగా నన్ను విసిగించకు." గద్దించాడతను. "అలా అనకండి సర్! నేను చాలా బీదవాణ్ని. నాతొండా ఆధారపడియుంటే నల్గురు ఏడుస్తున్నా

విధి-విధానం



— వి. వెంకటేశ్వరరావ్

వాళ్లకు నేను తప్ప మరో ఆధారం లేదు సర్! ఏ ఉద్యోగమయినా సరే, చివరకు ఆఫీసు బాయ్ అయినా సరే చేస్తాను. కనికరం చూపండి." అంటూ రెండు చేతులు కట్టుకొని దేవుడి ముందు నిలబడిన భక్తుడిలా విషాద వదనంతో నిలబడ్డాడు ప్రసాదరావు.

'ఇక్కడ ఉండి వెళ్లే బెటర్ టు యు బు గెట్ అవుట్' అనేసి స్ప్రింగ్ డోర్ లోంచి ఎక్స్ ప్రెస్ లా దూసుకు పోయాడు మానేజర్.

నిరాశ నిస్పృహలతో చేతిలో ఉన్న సర్టిఫికేట్ ఫైల్ చంకలో పెట్టుకొని, తడబడుతున్న అడుగులతో ఎవరో బలవంతాన బైటకి నెట్టినట్లు వచ్చి పడ్డాడు, ఆఫీస్ ఆవరణలోకి ప్రసాదు. కడుపులో ఆకలి టైం ప్రకారం విలయ తాండవానికి సిద్ధమైంది-! అనుకున్నట్టు. భోజనం చేసి ఎన్ని రోజులైందో పాపం! — చెత్త కుండీ కన్పించగానే ఆగి పోయే మున్సిపాల్టీ బండిలా ఢక్ మని ఆగి పోయాడు ప్రసాదు, ఒక చోక బార్ హోటల్ చూసి. అప్రయత్నంగా ప్రసాదు త్రేళ్లు పాంటు జేబులో దూరాయి. ఏం లాభం! రెండు పది పైసల బిళ్లలు మినహాయించి ఇంకో రాగి పైసా కూడ దొరక లేదు. అసలు ఉంటేగా దొరకడానికి. అయినా సరే ధీమాగా లోపలికి పోయి ఓ బెంచీ మీద కూర్చున్నాడు.

డ్యూటీలో ఉన్న సర్వరు సుందరం గారు చెవిలో ఓ పెన్సిల్ ముక్కతో, ఓ చేత్తో మంచి నీళ్ల గ్లాసులతో ప్రత్యక్ష మయ్యారు.

" ఏం కావాలి సార్?"—

'ఏమున్నాయి?' అన్నాడు ఏదో పెద్ద బిల్లు చేసే వాడిలా పోజు పెట్టి. కళ్లు మూసుకొని, గుక్క తిప్పుకోకుండా, అలవాటు ప్రకారము చెప్పుకు పోయాడు ఉన్న పదార్థముల జాబితా. క్షణాలు గడిచాయి. ఎప్పటికీ ఆర్డర్ రాక పోవటంతో "ఏయ్ సర్వర్" అన్న కేకకు మరో బెంచి దగ్గరకు వెళ్లి పోయాడు. సింగిల్ ఇడ్లీ అని చెప్పటానికి పెదాల దాకా వచ్చి ఆగి పోయింది ప్రసాద్ కంఠ స్వరం, తన ఇల్లు, పరిస్థితులు, గుర్తుకొచ్చి. అందుకే సుందరం తెచ్చిన మంచినీళ్లు గడ గడా ఓ గుక్కలో గొంతులో పోసుకుని, బయట పడి ఇంటి వైపు దారి తీశాడు. మళ్లీ బెంచీ దగ్గరకు వచ్చిన సుందరం ఆశ్చర్యంగా, అతని వంక అలా చూస్తూ నిలబడి పోయాడు. ప్రసాదు ఇవేమీ గుర్తించ లేదు.

— కాసేపు (స్వ) గతానికి వద్దాం —

అసలు ప్రసాదు తండ్రి ధర్మయ్య డీ ఫాక్టరీ వాచ్‌మన్. పెళ్లైయినా ఒక ఐదేళ్ళ వరకూ పిల్లలు పుట్టకపోయేసరికి తిరుపతి ఎంకటేశునికి మొక్కుకున్నాడు కొండకొస్తానని. చేసుకున్న ప్రకారం మరుసటి సంవత్సరం [illegible] ప్రసాదు చిన్ని సంవత్సరమున తెచ్చినాడు ఆయన ఆ దేవుడు.

వరప్రసాదమని నమ్మారు గనుక వరప్రసాదు అని పేరు పెట్టారు. ఉన్నదాంట్లో ఏ లోటూ కనపడనీయకుండా అల్లారు ముద్దుగా పెంచారు. అంత వరకు జీవితం అంటే ఆనందసాగరం అనుకున్నాడు ధర్మయ్య. కానీ, వరుసగా మరో ఇద్దరు ఆడపిల్లల్ని కని, పెంచి, వచ్చే ఆ జీతంతో కడుపునిండా అన్నం పెట్టలేకపోగా, కనీసం ఆకలి మంట తీర్చలేని పరిస్థితుల్లో గాని తెలుసుకోలేకపోయాడు జీవితమంటే దుఃఖ సాగరమని.

"కొడుకు అందివచ్చాడు కదా కాలం కలిసి రాక పోద్దా! కష్టాలు తీరక పోతాయా" అనుకున్నాడు ధర్మయ్య కష్టపడి బి.ఎస్.సి. దాకా చదివించిన కొడుకును దృష్టిలో పెట్టుకుని. ఆడపిల్లలు పద్మ, విశాలు ఇద్దరూ పెండ్లికెదిగి కూర్చున్నారు. ఇంతవరకూ తిన్నో, తినకో జీవయాత్ర సాగిస్తున్నాడు, వాచ్ మన్ నౌకరీ మీద వచ్చే ఆ నాలుగు రాళ్లతో!

కానీ, విధి ధర్మయ్య కుటుంబ జీవనాన్ని పరీక్షించింది. జరిగిన ఆ దుర్ఘటనలో ధర్మయ్య ఓడిపోక తప్పలేదు. 'రాజు తల్చుకుంటే కొరడా దెబ్బలకు కొదవ లేద'న్నట్లు విధి తల్చుకుంటే మనిషి దాని చేతిలో కీలుబొమ్మ కాక తప్పదు. మరి మనిషెంత? విధి అతన్నిలా జయించిందో తెలుసుకుందాం!

ఓ రోజు.... అదే....అమావాస్య రోజు. అలవాటు ప్రకారం [illegible] అన్నంతో అర్ధాకలి తీర్చుకుని, ఒక చేతిలో టేబుల్ లైట్‌ను, ఇంకో చేతిలో ఉన్న కర్రను పుచ్చుకుని బయల్దేరాడు ఫాక్టరీకి.

ఎలాగోలా నీరసించి ఫాక్టరీకి చేరుకున్నాడు ధర్మయ్య. డ్యూటీ ప్రకారం తాళాలు సరిగా ఉన్నాయో లేదో ఓ మారు చూసుకుని ఫ్రైన్ గేట్ లో ఉన్న స్టూల్ మీద కూర్చుని సగానికి తెగి పోయిన బీడీ ఒకటి తీసి వెలిగించాడు. 'ఈ పూట కూడా కడుపునిండా భోజనం చేయలేదా!' అని

పాపం నిద్రాదేవి జాలి పడింది. అంతే వెంటనే గోడకి తలకాయను పేర్పు చేశేసాడు.

ఎవరు ఎంతగా ప్రయత్నించినా పరుగెత్తే కాలం ఆగదుగా! భారంగా పెద్దముల్లు పన్నెండు మీద, చిన్నముల్లు ఒకటి మీద చేరాయి. టైముయుంది, ఇంకముందుకు కదలండి అని ఆజ్ఞాపిస్తూ క్రిందిలోలకం ఢంగుమని 'గంట' కొట్టింది. ఫాక్టరీ ఊరికి అవతల ఉన్నదేమో, గాలి హోరు మన్న శబ్దంతో వీస్తోంది. ఆ శబ్దంతో పాటు మరో శబ్దం ఏదో వినిపించడంతో కునికి పాట్లు పడుతున్న మన ధర్మయ్య ఉలిక్కి పడి లేచాడు. కళ్లలో మగత, కడుపులో ఆకలి పోరాటానికి సినిమాల్లో మాయలాగ ఒక్కసారిగా మాయమయిపోయాయి. బ్యాటరీ లైటు, కర్ర పుచ్చుకుని, ఫాక్టరీ గొడౌను వైపు పరుగెత్తాడు, ఆదుర్దాగా. ఇంకేముంది. గోడౌను తలుపులు బార్లా తెరువబడియున్నాయి. లోపల కటిక చీకటి. టార్చి ఫోకస్ చేసి లోపలికి అడుగుపెట్టాడు ధర్మయ్య. 'ధన్' మన్న శబ్దం తప్ప మరేమీ కన్పించలేదు, వినిపించలేదు ధర్మయ్యకి. తల పగుల కొట్టిన అగంతకులు మళ్లీ తమ తమ పనుల్లో మునిగిపోయారు. డ్యూటీ పూర్తయింది.

* * * *

తొలి కోళ్లు 'కొ... క్కొ... రో...' మంటూ కూశాయి. రాత్రంతా విశ్రాంతిగా చల్లగాలికి గూళ్లలో ఒదిగిన గువ్వలు ఆహార సంపాదనకై మానవ నిర్మితమైన ప్రపంచంలోకి అరచుకుంటూ వస్తున్నాయి. గాఢాంధకారం చిరుచీకటిగా మారింది. ఇళ్లలోని ఆడవాళ్లు పని పాట్లు సాగించడానికి అలవాటు ప్రకారం మేల్కొన్నారు.

ఇంటి పరిస్థితి ఎలా ఉన్నా, ఇల్లు శుభ్రంగా ఉండాలిగా! కుటుంబ పరిస్థితుల్లో చితికి పోయిన ధర్మయ్య భార్య శాంతమ్మ కళ్లు కునుకు పడీ పడక రక్తపు జీరల్లా ఎర్రగా ఉన్నాయి. పాపం అలా నొసటి దైవంతో సమానమైన మంగళ సూత్రాన్ని కళ్లకద్దుకుని, కోడి కూయగానే ఇంటికి వచ్చే భర్త ఆలస్యానికి కారణం యోచిస్తూ, ఇంటిపనుల్లో లీనమయింది.

ఉదయ భానుడి వాడి కిరణాలతో ఊళ్లో పిల్లా, పాపా, పెద్దా, చిన్నా తేడా లేకుండా అన్ని జీవాలు మేల్కొని ఎవరి పనులు వారు చేసుకు పోతున్నారు. పద్మ, విశాలి ఇద్దరూ వాకిట్లో సంక్రాంతి ముగ్గులు వేయటానికి తంటాలు పడుతున్నారు.

'ఏమేవ్ పద్మా! కాస్త అన్నయ్యని నాన్న దగ్గరకు వెళ్ళమని చెప్పి పంపవే" పెరట్లోంచి తల్లి కేకేసరికి, వేస్తున్న ముగ్గు ఆపి, నీళ్ళ తొట్టి వద్ద పుల్లతో ముఖం కడుగుతున్న ప్రసాదు దగ్గరకొచ్చి," అన్నయ్యా! నాన్నింకా ఇంటికి రాలేదు, రోజూ ఈపాటికూ సెంటరకి వచ్చేవాడు. ఏమయిందోనని, అమ్మ ఒక సారి వెళ్ళి రమ్మంది. త్వరగా వెళ్ళు." చెప్పేసి తనకిష్టమైన సంక్రాంతి ముగ్గులో మునిగి పోయింది పద్మ.

నోట్లో పుల్ల నముల్తూ, ధర్మయ్య కోసం బయల్దేరాడు ప్రసాదు. పది నిమిషాల్లో ఫాక్టరీ చేరుకున్నాడు. పాచిమని షెడ్ లో తండ్రి లేడు. హడావుడిగా గోడౌన్ వైపు ఏవో మాటలు వినిపిస్తుంటే అటుగా వెళ్ళాడు. గోడౌన్ గుమ్మం ముందు వర్కర్స్ గుమికూడి ఉన్నారు. గోడౌన్లోకెళ్ళబోయాడు. ఫాక్టరీ మేనేజర్ బయటకి విచార వదనంతో వస్తూ కన్పిస్తే— "ఏమో! ఈరోజింత పెందలాడే వచ్చాడు మానేజర్' అనుకున్నాడు ఇంతలో, ప్రసాద్ లోపలికెళ్ళి చూడు అన్నాడు. అర్థం కానట్లు చూస్తూ, అనుమానంగానే లోపలికెళ్ళాడు. లోపలి దృశ్యం చూసి స్థాణుడై పోయాడు. ధర్మయ్య తల పగిలి, కారిన రక్తం వంటినిండా, నేలమీద గడ్డ కట్టుకొని పోయింది. అస్తమించే సూర్యుడిలా ఎర్రగా ప్రకాశిస్తున్నాడు ధర్మయ్య. 'నాన్నా' అన్న పెద్ద కేకకు ఆ భవనం మరో సారి నాన్నా అని పలికింది. ఎంత అరచినా, ఎంత మంది పిలిచినా, మానవుల పిలుపందని లోకంలో ఉన్నాడు ధర్మయ్య.

అందరూ ప్రసాదుకు సానుభూతి తెలిపారు. అంతకన్న ఎవ్వరూ ఏమీ చెయ్యలేరు గనక. ఏడుస్తున్న ప్రసాదు దగ్గరకొచ్చి "బాధ పడకు ప్రసాదు. ఎంత విచారించినా మళ్ళీ తిరిగి రాడు మీ నాన్న. ముందు జరగాల్సింది చూడు." అనేసి, ఓ స్టేట్ మెంట్ వ్రాసి ప్రసాదు చేత సంతకం చేయించి, తనతోపాటు శవాన్ని ఇంటికి పంపించాడు మానేజర్.

ధర్మయ్య కోసం ఎదురు చూస్తూ వాకిట్లో కూర్చున్న శాంతమ్మ పద్మ విశాలు ఒక్కొక్కసారి గుమ్మం వైపు చూశారు. నిండా ముసుగు కప్పి బండి మీద నుండి దింపి లోపలికి తీసుకు వచ్చారు ప్రసాదు తండ్రి శవాన్ని. ఆ దృశ్యానికి తట్టుకోలేక కెవ్వుమని కేకవేసి మూర్ఛపడి పోయింది శాంతమ్మ.

"నాన్నా! మమ్మల్ని వదిలి ఎలా వెళ్ళావు నాన్నా! మేమేం పాపం చేశామని మాకీ శిక్ష విధించావు? అనా[illegible]నక పోయినా, ఆదరించి, ప్రేమించి, లాలించే తండ్రి ఉన్నాడని తృప్తి పడే వాళ్ళం. కనీసం అది యిగల కుండా చేశావా నాన్నా" తలబాదుకుంటూ శవం మీద పడి రోదిస్తున్నారు పద్మ విశాలలు.

"చెల్లీ పద్మా! ఊరుకోమ్మా! విచారించి ఏం లాభం? మనకెంత ప్రాప్తి." నచ్చ చెప్తుండగా ప్రసాదు కళ్ళ వెంబడి అశ్రువులున్నంగా కన్నీళ్ళు రాలాయి.


అన్నయ్యా! అమ్మ ఏంటి, ఏమీ మాట్లాడడం లేదు. ఏదోలా ఉంది, నాకెందో భయమేస్తోంది' అంది విశాలి తల్లిని చూపిస్తూ.

మాటా పలుకూ లేకుండా కూర్చుండి పోయింది శాంతమ్మ. తొలి సారిగా భర్త శవాన్ని చూడగా వచ్చిన వేడి కన్నీళ్ళ తాలూకు చారలు చల్లబడి పోయి కన్పిస్తున్నాయి. "అమ్మా" పిల్చాడు. వెంటనే అర్థం చేసుకుని బావురుమన్నాడు. — మైండ్ ఎఫెక్ట్. అయోమయంగా దిక్కు తోచక కూర్చున్న ప్రసాదును లేపి, జరుగవలసిన కార్యక్రమం జరిపించారు ఇరుగు పొరుగు.

సెగల పొగలు

— రామమోహన్.

వర్తమానం వొడ్డు మీద
ఒంటరి జాలరినై
గతం సరస్సుపై
మస్తిష్కపు లోతుల్లోకి
జ్ఞాపకాల వలను విసిరి
రంగుల చేపలెన్నో
పట్టాలని కూర్చున్నాను.
గాలి లేదు, అలలు లేవు.
నిశ్చలంగా వుంది సరసు!
ఆ గాధాల్లో నిట్టూర్పుల సవ్వడి!
నా వల కింద అలజడి
మేల్కొన్నాయి జలచరాలు
వల కిందికి పోయింది
ఇక లాగుతాను పైకి!
సందేహం లేదు, అన్నీ
పెద్ద చేపలే!
అందుకనే ఇంత బరువు
ఏమిటది నా వల నిండా
ఏవేవో ఉన్నాయి!?
చేపలు మాత్రం కావు!
ఇవి పగపట్టిన పాములు
తక్షకుడికి వారసులు.
ఇవి పొంచి ఉన్న మొసళ్ళు
ఏనుగులకు పీడకలలు.



ఒక వైపు తండ్రి పోయాడన్న దుఃఖం; మరొక వైపు చెల్లికి మతి భ్రమించిందన్న బాధ ప్రసాదును కలచివేశాయి. ఏది చేయగలడు తను? ఇంటికి పెద్ద వాడు గనుక బాధ్యత వహించాలి (తప్పదు మరి!) ఏంచేద్దామన్నా ఆధారం అంటూ ఏమీ లేదు. ఆ నాల్రోజులు ఇరుగు పొరుగు వాళ్ళు ఆదుకున్నారు. ఏదో ఒకటి చెయ్యాలనుకున్నాడు.—

అందుకే గాబరాలు ఇలా అష్టమైన పాట్లు కాళ్ళు పట్టుకొంటూ బయలుదేరాడు ఉద్యోగం కోసరమని. కాని పాపం విధి తనను వెన్నాడు తుందని తెలియదతనికి — మనం చెప్పకుండా!

* * *

అసలు తండ్రి ప్రయత్నం తోనే నిరాశ, నిస్పృహలు ఎదురయ్యాయి. అయినా పట్టుదలతో అడగరాని వాళ్ళందర్నీ అడిగి — (తప్పదు మరి —!) చివరకు లేదనిపించుకున్నాడు. ఇంతలో ఏదో ఆశా కిరణం తొంగిచూసినట్లు మెరిసింది ప్రసాదు కళ్ళెదురుగా. ప్రయత్నించి చూద్దామని తండ్రి పనిచేసిన ఫ్యాక్టరీకి చేరాడు.

గది బయట తన కోసమే ఎదురు చూస్తున్న ప్రసాదుని చూసి, 'ఏమోయ్ ప్రసాద్! ఏమిటలా వచ్చావ్?' అని ఆ జీగాడ మేనేజరు!

ఏం చెప్పను సార్! మా పరిస్థితి మీకు తెలియంది కాదు. నాన్న పోయాక కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉంది. ఎక్కడైనా ఓ చిన్న ఉద్యోగం దొరుకుతుందని, కాళ్ళు అరిగేలా తిరిగి, ఫలితం లేక మీరైనా దయతలచి పోతారా అని!" అంటూ తన మీద ఉన్న బాధ్యతని గుర్తుచేస్తూ చెప్పుకున్నాడు ప్రసాదు మేనేజరు తో.

"నిన్ను చూస్తుంటే జాలేస్తోంది — కానీ ఫ్యాక్టరీలో తప్ప ఆఫీసులో ఖాళీలు ఏమీ లేవు."

"ఫరవాలేదు సార్! ఏదైనా చేస్తా పోనీ అదే ఇప్పించండి" అడుగు లేనకుండా ఆశగా అనేశాడు.

పాపం! ఆతని అవస్థ చూస్తే జాలి కలుగుతున్నట్లుగా ఉంది. అందుకనే "సరే అయితే! రేపటి నుంచీ పనిలో చేరు" అన్నాడు మేనేజరు. జరిగిన కాలమైన వ్యవధిలో అంతకంటే ఇంకేమీ చేయలేక.

"చాలా థాంక్సు అండి. రేపటి నుంచి వస్తాను. వెళ్ళొస్తానండి." అని వెళ్తున్న ప్రసాదును పిల్చి "ప్రసాదు, డబ్బేమ

ఫైనా కావాలా?" అంటూ సమాధానం కోసం ఎదురు చూడకుండానే ప్రసాదు చేతిలో పది రూపాయలు పెట్టి 'ఇవి ఉంచు' అన్నాడు.

వెళ్ళొస్తానని కృతజ్ఞత తెలుపుకొని వడి వడిగా బయలు దేరాడు. దాంతో బియ్యం కొనుక్కొని ఇల్లు చేరాడు. పాపం ఎన్నిరోజులైందో ఆ ఇంట్లో పొయ్యి వెలిగించి. అన్నయ్యకు ఉద్యోగం దొరకిందని సంతోష పడ్డారు పద్మ లతాలు.

'కాసేపు నువ్వలా పడుకో అన్నయ్యా! మేం క్షణంలో వంట చేసి పిలుస్తామని' వంటగది చేరారు.

ప్రసాదు స్థిమితంగా కూర్చోలేక పోతున్నాడు. అవును పాపం! ఎలా ఉంటుంది స్థిమితం? పెండ్లి కెదిగి ఉన్న ఇద్దరు చెల్లెళ్ళు. మతిభ్రమించి అనారోగ్యంగా ఉన్న తల్లి. సముద్రపు వాహంలో కొట్టుకు పోతున్న వాడికి తెయిన్నపలక దొరికినట్లు దొరికింది టెంపరరీ ఉద్యోగం. దాంతో పాపం ఆశాసౌధాలు అల్లుకొంటున్నాడు.

"బాగా కృషి చేసి ఎలా అయినా తన్ను తాను అధికారుల దృష్టిలోకి తెచ్చుకోవాలి. స్వయం కృషి తోటి పైకి రావాలి. ఎక్కిన మంచం దిగలేక మెంటల్ వర్డ్ లో సతమతమవుతున్న తల్లి ఆరోగ్యం బాగుచేయించుకోవాలి. ఏదోవిధంగా నాలుగురాళ్ళు వెనకేసి, మంచి సంబంధాలు చూసి చెల్లెళ్ళ పెళ్ళి చెయ్యాలి." ఇదే ప్రసాదు కోర్కెలనే ఆశాసౌధాలు. కానీ నిజానికవి పెద్ద కోరికలు కావు. కానీ మన ప్రసాదు భావాలు మంచివి గదా! ఏమంటారు? — నాకు తెలుసు మీరేమీ అనరు.

'ఆత్మబలంతో ఏదైనా సాధించవచ్చు' అన్న చిన్నప్పటి సుభాషితం గుర్తుకొచ్చి తృప్తి పడి, ఇంకెటూ దారి తోస్తున్న ఆలోచనలను, పానీయకుండా దాటను పట్టి

కృతజ్ఞతలు

వేణుమాల అభివృద్ధినే మనసారా వాంఛిస్తూ, తమకు చేతనైన సాయాన్ని అందించిన మహాభిమానులకు ఇవే మా కృతజ్ఞతాంజలులు.

ఎప్పటికప్పుడు తమ రచనలను మా కందిస్తూ 'వేణుమాల' రెండు జన్మదిన సంచికల వరకూ నిరాటంకంగా వెలువరించుటకు సహాయపడిన రచయితలకు, తదితర పాఠకులకూ, అందరికీ, మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఇట్లు
వేణుమాల సంపాదక, సహాయక వర్గం.

కోవాలని ప్రయత్నిస్తున్నాడు పాపం! * * * *

'అన్నయ్యా! వంటయింది భోజనానికి రా' పిల్చింది విశాలి. అన్నం ముద్ద నోట్లో పెట్టుకోబోయి ఆగి" అమ్మా విశాలీ! అమ్మకు అన్నం పెట్టావా అమ్మా?" అన్నాడు ప్రసాదు

'లేదన్నయ్యా! నీవు భోజనం చేశాక పెడదాం లే!' అంది అప్పుడే నూరి తెచ్చిన ఉల్లిపాయ చట్నీ వేస్తూ.

ఆవురావురు మంటున్న ప్రేగులకు పాపం రుచి తెలియలేదేమో నాలుగు మెతుకులు నోట్లో వేసుకుని, బయట మంచం మీదికి, చల్లగాలిలో కాస్త నడుం వాల్చాడు. భరించలేక భరించింది అప్పుడన్నట్టు, చిక్కి శల్యమైన నులక మంచం

చీకటి అనాలోచితంగానే తొలగిపోయింది. దాని స్థానాన్ని అరుణోదయం ఆక్రమించుకుంది. ముందుగానే పోయి పనిలో చేరాలన్న ఆదుర్దాలో పెందలకాడే లేచి, ఉతికిన బట్టలు వేసుకుని, రాత్రి తెచ్చిన బిళ్ళలు అమ్మకు వెయ్యమని చెప్పి ఆత్రంగా ఫ్యాక్టరీకి బయల్దేరాడు.

* * *

ఫ్యాక్టరీ దగ్గర ఏమిటో అంతా హడావిడిగా ఉంది. 'ఏమయిందబ్బా' అనుకుని నాలుగడుగులు చకచకా వేసి గేటు దాకా వచ్చాడు ప్రసాదు. 'నో వేకన్సీ' బోర్డులా, 'ఫ్యాక్టరీ సీజ్డ్' అన్న 'ఇనకంటాక్సు' వాళ్ళ బోర్డు కన్పించింది. ఎంతో ఆశతో డ్యూటీలో జాయిన్ అవుదామని వచ్చిన ప్రసాదుకు మళ్ళీ నిరాశే ఎదురయింది. భారమయిన అడుగులతో, రైల్వే గూడ్సు బండిలా ఇంటి దారి తీశాడు. పొద్దుటి సాయంత్రం వస్తాడనుకున్న అన్న వెళ్ళిన అర గంటకే తిరిగి రావటంతో 'అన్నయ్యా! ఏమయింది? అప్పుడే వచ్చావేం? పన్లో చేరలేదా? పని లేదన్నారా? అసలేం జరిగింది? ఏకధాటి ప్రశ్నల వర్షం కురిపించారు ఇద్దరు చెల్లెళ్ళు.

'ఆ ఫ్యాక్టరీలో నాకే కాదు, ఇంకెవరికీ పని [redacted]లేదమ్మా!' అన్నాడు ఆ ఉబుక్కువస్తున్న దుఃఖాన్ని మింగటానికి ప్రయత్నిస్తూ.

సరైన మందులేక, ఇవ్వాళో రేపో అన్నట్లు పడి ఉంది తల్లి. పతి

స్థితి, ప్రకృతి వయసులతో పాటు మనసు కూడా పెరిగి, సంసార బాధల్ని ఇప్పుడే అనుభవిస్తున్న చెల్లెళ్ళు అంతకు మించి ఇంకేం ఊహించలేక పోయారు. కాలెండర్లో నాలుగు పేజీలు మారి, జీవితంలో నాలుగు పేజీలు వెనుకకు వచ్చాయి.

హీనస్థితిలో ఉన్న ఆ కుటుంబాన్ని చూసి అయ్యో పాపం అనే వాళ్ళు కూడా లేక పోయారు.

అన్నయ్యా కనీసం కార్డు ముక్కయినా వచ్చేవరకు ఆ యింటికి, పోస్టుమాన్, ఓ కవరు తో ప్రత్యక్ష మయ్యేసరికి, అంతా ఆశ్చర్య పోయారు.

అసలే దిక్కుతోచని సమస్యల్లో కొట్టుకులాడే తనకు ఇంకేమి గడ్డు సమస్యో నని, బెదురుగానే కవరు చించాడు పోస్టుమాన్ ఇచ్చిన ఎకనాలెడ్జిమెంట్ కార్డు మీద సంతకం పెట్టి.

"You have been appointed as clerk, in our municipal Council at Rajahmundry, Join within four days." మళ్ళీ మళ్ళీ చదువుకున్నాడు తన కళ్ళను తానే నమ్మలేక పోయాడు.

వచ్చిన ఆ ఉత్తరం చేత్తో పట్టుకుని ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూన్న అన్న దగ్గర కొచ్చి 'అన్నయ్యా! ఎక్కడ్నుంచి వచ్చిందా ఉత్తరం అన్నారు ఇద్దరు చెల్లెళ్ళు సంశయ నివృత్తికోసం.

ఇద్దరు చెల్లెళ్ళను ఊరడిస్తూ, "అమ్మా! మన కష్టాలు గట్టెక్కాయి, నాకు మున్సిపాలిటీలో ఉద్యోగం వచ్చింది. ఇంక మనందరం హాయిగా బ్రతకొచ్చు. మీ అన్నయ్య ఇప్పుడు 260 రూపాయల జీతగాడవుతున్నా అన్నాడు గర్వంగా. ఏవేవో మాటలు నదీ ప్రవాహంలో దొర్లుతున్నాయి అతని నోట్లో నుంచి. అప్రయత్నంగాము మురళి కళ్ళ వెంట ఆనంద భాష్పాలు రాలాయి. మళ్ళీ తేరుకునే సరికి, పది నిమిషాలు పట్టింది — అవును మరి ఉద్యోగం దొరికింది.

ఒంగోలు నుంచి రాజమండ్రి వెళ్ళాలి. పాపం గంజి కాచుకునేందుకే చిల్లిగవ్వ లేని తను ఎలా వెళ్ళగలడు? — ఆలోచిస్తున్నాడు — ఆపద్బాంధవునిలా అతని కళ్ళముది మెరిశాడు ఫ్యాక్టరీ మేనేజరు. వెంటనే వెళ్ళి అపాయింట్మెంట్ ఆర్డర్స్ చూపించాడు. సహృదయుడు, జాలి గలవాడు కనుక ఆ మేనేజర్

తను ఇబ్బంది పడుతున్నా సరే" 'పాపిష్టి! ఇప్పటికైనా దేవుడు నిన్ను చల్లగా చూశాడు, క్షేమంగా వెళ్లొర' వస్తానికి కొంత డబ్బిచ్చి పంపించాడు.

ఆరోజే తన ప్రయాణం, ఉన్న కాసిని బట్టలు, ఓ సంచిలో సర్దుకుని, నాలుగురోజులకు సరిపడ డబ్బులు చెల్లెలికిచ్చి తల్లిని ఎలా చూసుకోవాలో మళ్ళీ ఓ మారు హెచ్చరించి, తల్లి మంచం దగ్గరకు వెళ్ళి "అమ్మా! నేను వెళ్తొస్తానమ్మా, నేను వెళ్ళి అక్కడ ఇల్లు అదీ చూసి నాలుగు రోజులలో వచ్చి మిమ్మల్ని తీసుకు వెళ్తాను. ఆరోగ్యం జాగ్రత్త! నన్నాశీర్వదించమ్మా!" అంటూ కాళ్ళకు నమస్కరించాడు. మాటా పలుకూ లేని ఆ తల్లి కళ్ళలోని పాడి కన్నీటితో, ఆశీర్వదించింది. తల్లికి వీడ్కోలు చెప్పి, జాగ్రత్తగా ఉండమని చెల్లెళ్ళను మరోమారు హెచ్చరించి, ఎగిసి వస్తున్న ఆలోచనలతో, మెల్లగా స్టేషన్ చేరాడు.

కాలం ఎంతో విలువైంది అని నమ్మేమన్నట్లు కరెక్టు టైంకి వచ్చింది మద్రాసు-కాకినాడ ప్యాసింజరు.

ఆనందంగా ఏదో కొత్త వెలుగు వచ్చినట్లుంది ప్రసాదు ముఖవర్చస్సు. మంచి సీటు చూసుకుని కూర్చున్నాడు ప్రసాదు రైలులో. అనుభయిత్వారు ఉన్నట్లు యుండే తెలియు పరుస్తూ ఒక పెద్ద కూత వేసి, భారంగా సాగిపోయింది ప్యాసింజరు. కాలం గడచిన కొద్దీ రైలు వేగం పెంచింది. అంతకన్న వేగంలో పరుగెడుతోంది ప్రసాదు మనస్సు.

ఉన్నట్లుండి సడన్ బ్రేకు పడ్డట్లు ఆగిపోయింది రైలుబండి యాదృచ్ఛికంగా కాదు, శాశ్వతంగా. ఒక కంపార్టుమెంటుకో, ఇంకొక కంపార్టుమెంటుకో సంబంధం లేకుండా ఇటువటు చెల్లాచెదురైపోయినాయి.

మరుదినం ప్రొద్దున్నే పేపరులో, 'మద్రాసు-కాకినాడ ప్యాసింజర్ ఏక్సిడెంట్' పెద్ద పాటు కాయింత అక్షరాల లోపడింది.


కాలచక్రమనే పుస్తకంలో మరో నాలుగైదు పుటలు దొర్లిపోయాయి. ప్రసాదు తల్లి, చెల్లెళ్ళ గురించి, ఇంత వరకూ ఎవరికి తెలియదు ఏమయ్యారో నాకూ తెలియలేదు.



ఆధారం: 24
3. ఫ్రాంకెన్

దొరికిన దొంగలు ☆

పి.వి.జి.రాజు



ఆరోజు ఆదివారం కావటం జగన్నాథం, మేనల్లుడు విశ్వం తో కలసి బిజినెస్ పని మీద విజయవాడ వస్తున్నాడు. ఆ త్రోవలో బ్రహ్మాండమైన వర్షం రంకు మొగుడిలా తగులుకొంది వాళ్ళకి. సాయంత్రం 6 గంటలకి తగ్గింది ఆ వర్షం. ఫోర్డు కారు చల్లగాలిని చీల్చుకుంటూ దూసుకుపోతూంది. విశ్వం ప్రకృతి సౌందర్యాన్ని ఆలకిస్తూ రెండు గంటలు అలాగే గడిపాడు. ఆయి కావచ్చింది.

ఇంకా గుంటూరు పది మైళ్ళుందనగానే, కారులో పెట్రోలు అయిపోయింది. అదంతా పల్లెటూరు అయివుంటుంది. ఎక్కడా పెట్రోల్ దొరకదేమోనని ఖంగారు పడసాగారిద్దరూ. యాదృచ్ఛికంగా షెడ్ ఒకటి కనపడింది. రోడ్డు పల్లంగా ఉండటం వలన, ఎక్కువ శ్రమ పడకుండానే కారు అక్కడికి చేరింది. ఆ షెడ్డు పెట్రోల్ స్టేషన్ అవడంతో వాళ్ళ ఆనందానికి అవధులు లేవు.

తీరా అక్కడకు వెళ్తే చాలాసేపటికి, ఎవరో బైటకి వచ్చాడు ఒకడు చొక్కా బటన్లు పెట్టుకుంటూ. బాగా నిద్రమత్తులో వున్నాడేమో, ఆ కారుకు పెట్రోల్ టాంక్ ఎక్కడుందో అర్థం కాలేదు. దాని కోసం కారంతా వెదకసాగాడు.

నానా అగచాట్లు పడుతున్నా,

ఆ అటెండెంట్ అవస్థకు నవ్వొచ్చింది కాంతమ్మగారికి. 'ఇదుగో చూడు బాబూ ఇది ఫోర్తు కారు. దానికి రూం కి ఎక్కడుందో తెలియదూ?' అన్నాడు. అసలాం నిద్ర మత్తులో పైపును కూడా పొప్పుచ్చు కాపాక పోతున్నాడువాడు.

"నువ్వెక్కడివో ఇక్కడున్నావో" అని అడిగాడు జగన్నాథం. ఇప్పుడన్నట్లు ఆ బొంబాయి వాడు, కదుల్తున్న అంకెల్ని లెక్కపెడుతూ. ఇంతలో లోపల వాడో ఆలికిడి అయింది. వెంటనే ఆయితే చెక్ చెయ్యాలన్నాడు వాంమయ్య.

ఆ మాట వినేసరికి వాడు లోపలికి పరిగెత్తాడు. చూసేసరికి వాడు టీ తాయితే కాని ఉన్నాడు, ఒక లీటర్ పరిమాణం తాలు బైటికి వచ్చి, టీ సెట్ తాయిల్ని కాలులో పోస్తాడు. జగన్నాథం వంద రూపాయల నోటు తీసి ఇచ్చాడు దాన్ని వాడు జేబులో పెట్టుకొని చిల్లర కోసం కాఫీ ట్రాయిర్ తెరచి చూస్తాడు. అది ఖాళీ గా ఉంది. అందుకని వెంటనే యూనేసి జేబులోంచి, ఇవ్వవలసిన చిల్లర తీసి ఇచ్చేశాడు.

ఓరోయ్ విశ్వా! ఇక్కడ భోజనానికి ఇబ్బంది పడాల్సి ఉండవం. ఈ పక్క స్టేషన్లో మాత్రేంది కి వస్తున్నట్లు ఫోన్ చేస్తాను. ఇందులో ఉండగా అన్నాడు జగన్నాథం లోపలికి చూస్తూ.

"అయ్యో సారీ సార్! ఈ ఫోన్ నా దగ్గరుంచుకొని పనిచెయ్యడం తోడు." అని అన్నాడు. వెంటనే ఆయన కోకొండా ఆ అటెండెంట్.

'సర్లే' అనుకుంటూ ఇద్దరూ కాని కట్ట బయలు దేరారు.

కొంచెం దూరం వెళ్ళేసరికి కాంపు మేడ స్త్రీ పడింది. విశ్వాం ఏమిటా అనుకుంటూ ఆశ్చర్యంగా చూసాడు. ఎదురుగుండా పోలీస్ స్టేషన్ కన్పడింది. 'ఏమిటో' అనుకుంటున్న విశ్వానికి అర్థం అయింది.

ఇద్దరూ కలిసి లోనికి వెళ్ళి పని అవగానే బైటకు వచ్చారు.

★ ★ ★

పై కథలో.....
అసలు పోలీస్ స్టేషన్లోకి వాళ్ళిద్దరూ ఎందుకు వెళ్ళారు? వెళ్ళిన తరువాత ఏం జరిగింది?. జవాబు ఊహించి చూడండి! మీ ఊహ సరైనదో కాదో "78"వ పేజీలో చూసుకోండి. ఇది మీ మేధా సంపత్తికి చిన్న పరీక్ష లాంటిది! ★

తనువంతా
పులకింత!





వాద్య - లేఖ్య 27

— ప్రసూన

మానవుని ఆహారము నందలి పోషక ద్రవ్యాలలో హెచ్చు భాగము స్టార్చ్, చక్కెర మొదలగు కార్బోహైడ్రేట్స్ రూపములో నున్నవి. ధాన్యాదులందును, దుంప జాతులందును గల స్టార్చ్ పదార్థము నీటిలో కరుగకపోవుటచే మనము భుజించిన తరువాత, కరగు లక్షణములు గల ఒక విధమైన చక్కెరగా మారి, రక్తమున ప్రవేశించి వంటబట్టును. కాండము నందు చక్కెర అధికముగా గల మొక్కల జాతులలో చెరకు ప్రధానమైనది. చెరకు నుండి తయారు చేయబడు వస్తువులయొక్క బెల్లము పంచదారలను ఆహార పదార్థములుగా నుపయోగించుచుంటిమి!

చెరకును ఆహారముగా నుపయోగించుటకు దానిని నమిలి అందలి రసమును ఆస్వాదించుట శ్రేష్ఠమైన పద్ధతి. ఈ చెరకును భోజనానంతరము తినుట మంచిదంటారు. తాజా చెరకు రసములో చక్కెర పదార్థమే కాక, ఖనిజ పదార్థాలు, విటమిన్లు చేరియుంటాయి.

చెరకు రసములో మిరియాల పొడిని గానీ, ఏలకుల పొడిని గాని చేర్చి తీసుకొనిన చాలా రుచిగా ఉంటుంది. అయితే చెరకు రసమును అధికముగా తీసుకొనరాదు. అట్లు తీసుకొనిన వచ్చు జబ్బునకు ఈ పద్ధతి విరుగుడుగా కూడా పనికి వస్తుంది. రుచికోసం ఇంకా నిమ్మకాయ రసం కూడా పిండుకోవచ్చు.

చెరకునుండి తీయు పంచదార లేకుండా సాధారణంగా ఏ ఇల్లూ ఉండదు. ఈ చక్కెర తోటే పటిక బెల్లము కూడా తయారు చేస్తారు. దాని తయారీ పద్ధతి ఇక్కడ చెబుతాను.

2 కిలోల చక్కెరకు, పావునర నీళ్ళు దాదాపుగా పోసి కరిగించి, పొయ్యి పైనుంచి సన్న మంటలో కాగనిస్తూ పాకం పట్టాలి. పాకం పట్టేటప్పుడు ప్రారంభంలో నలకలు వగైరా మలిన పదార్థాలు తేలుతాయి. అందుకనే (కాసినే) పాలు పోసి కాస్తే మలిన పదార్థాలు బైటకు వచ్చేస్తాయి. ఆ తెట్టును గరిటతో తీసి మంట పెంచి

తగిన పాకం వచ్చేవరకూ కాచాలి. [redacted] ముదురు పాకం పట్టాలి. అది లేత పాకం కంటే ముదురుగా ఉన్నా, చక్కెర పాకం కంటే లేతగా ఉండాలి

ఆ వచ్చిన పాకాన్ని చిన్న కుండలలో పోసి ఆరనివ్వాలి. రెండు మూడు రోజులలో కుండలో పోసిన పాకం గడ్డకట్టి పటికబెల్లంగా మారుతుంది. పాకం ఎంత స్వచ్ఛంగా ఉంటే పటిక బెల్లం అంత తెల్లగా ఉంటుంది. ఇట్లా ఏర్పడిన పటికబెల్లముప్పిన ఉన్న కుండను పగులకొడితే, ద్రాక్షాసు కోవచ్చు.

ఇది తయారు చేయడం తేలికైనప్పటికీ పాకం విషయంలో మాత్రం మంచి అనుభవం కావాలి. పాళ్ళు సరిగా కుదరాలి.

యువకులుగ ఆ రెండేళ్ళుగా మేఘమాల లిఖిత మాసపత్రికను ఎంతో ఉత్సాహంతో నడుపుతున్నారు. సాహసోపేతమైన వారి కృషికి భగవంతుడు చేయూత నివ్వాలని కోరుకుంటున్నాను.

మొదటి నుండీ వారు ప్రోత్సాహం నన్ను నిర్వహించమని, వారు కోరడం, నా వ్యాసముల [redacted], స్త్రీల సమస్యలనెన్నో చర్చిస్తూ ముందు కొంత వరకు నిర్వహించి మా రూపు-తీర్పులలో తీర్పుగా ఒకవంటు [illegible] తెలియచేయడం పాఠకులకు విదితమే!

ఈ నా విషయములను ప్రచురిస్తున్న మేఘమాల సంపాదకవర్గానికి నా కృతజ్ఞతలు.

— ప్రసూన —

అమ్మలసిద్ది

“నైద్యవ”

“నాటికం”



[సాందీపముని ఆశ్రమ సమీపా
రణ్యంలో ఒక ఇందుగుచె
ట్టు క్రింద బూరె నాను కొని
శ్రీకృష్ణుడు సాలోచనగా కూ
చుని వుంటాడు. ఓండి ఓండి
లేచి ముందుకు పరిక్రమిస్తూ...]

శ్రీకృ: ప్రపంచంలో కెల్ల మృత్యువు ఒక పెద్ద అనర్థం. అది తొలగి ప్రపంచానికి, జీవ పరిపుష్టి చేకూరటం....

[వెనుక నించి బలరాముడు ప్రవేశిస్తూ]

బల: మన గురుదేవులు సాందీపుల వారికి గట్టి శిష్యుడవే దారి కావు. భేష్, కృష్ణా! మనసులోని ఆలోచనలను పైకి కూడ పలికేస్తున్నావు. ఎందుకంత ఆవేశం?

శ్రీకృ: ఇలా వచ్చావేం బలరాం అన్నా! మన ప్రయాణపు ఏర్పాట్లలో ఉన్నావనుకొన్నానే!

బల: అసలు రోజు రోజుకీ తత్వచింతన మరీ ఎక్కువై పోతోంది నీకు!.

శ్రీకృ: తప్పేముంది? సాందీపుల వారిచ్చిన నూతన యోగ మార్గంలో నీకు నమ్మకం లేదా?

బల: సాంప్రదాయ విరుద్ధంగా ఉన్నవి వారి బోధనలు. నమ్మకం కుదరటం లేదు మరి? తమ్ముడూ మనం మృత్యువును చెరిపేయ గలమా?

శ్రీకృ: ఏం? వ్యాధులు, వరదలు, కాటకాలు మొదలైనవి నివారించేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నాము. అలాగే మృత్యువును కూడ....

బల: కానీ, 'జాతస్య మరణం ధ్రువం' అని కదా జనవాక్యం?

శ్రీకృ: అది ఇంతవరకు మనకుగల అనుభవాన్ని బట్టి తేల్చుకున్న సారాంశం. ముందు తరాల వారికి అది అన్వయించక పోవచ్చు.

బల: అయినా తమ్ముడూ! ప్రపంచం మీద నీకెందుకింత ప్రేమ? నీవే సృష్టి కర్త వైనట్లు...

శ్రీకృ: అది ఇంత వరకు మనకున్న అనుభవాన్ని జన్మెత్తిన తరువాత సృష్టిలో కొంత ప్రగతిని సాధించేందుకు ప్రయత్నించటం వ్యక్తి ధర్మం అన్నయ్యా!

బల: అట్లని మృత్యువు మీద కత్తి గట్టి కృతకృత్యుడివి కాగలవా? యముడంటే నీకంత దూడలు కాచినట్లుగా ఉందేమిటి? అతని పై విజయం సాధ్యమా?

శ్రీకృ: ఎందుకు సాధ్యం కాదు. ఆది వెలుగు లోని సచ్చిదానంద తత్త్వం ఇక్కడ సువ్యక్తం అయ్యేందుకే కదా ఈ విశ్వ పరిణామ గాథ సాగుతున్నది!

బల: పరిణామ శీఘ్ర సిద్ధింపవలసిన పరమార్థం కోసం మన ప్రయత్నాలు ఎందుకు? ఈ ప్రయాసం ఎందుకు?

శ్రీకృ: పరిణామ వ్యవధిని తగ్గించుకొనేందుకే!

బల: మన సాందీపుల వారూ అలాగే చెబుతున్నారు. అందుకే చేత ఈ నూతన యోగ సాధనలు చేయిస్తున్నారు. కాని....

శ్రీకృ: ఊఁ! ఏమిటి మరి నీ అనుమానం?

బల: మన గురుదేవుల కుమారుడు ప్రభాస తీర్థంలో స్నానార్థం వెళ్ళి అక్కడ మరణించిన సంగతి నీకూ తెలుసుగా!

శ్రీకృ: ఔను! మనం ఈ గురుకులానికి రాక పూర్వం జరిగింది ఆ దుర్ఘటన.

బల: పుత్రశోకంతో మనసు విచలితమై ఈ నూతన యోగ మార్గాన్ని సాందీపుల వారు ఆవిష్కరించినట్లు సాంప్రదాయకులు విమర్శిస్తున్నారు.

శ్రీకృ: సుశ్లోకమైన శోకం లోని ఆ మహాప్రేమను చూడలేని వారిది సంకుచిత బుద్ధి అనాది.

బల: అమృత సిద్ధి మన పరమావధిగా గురుదేవులు చెబుతున్నారు. చనిపోయి బ్రహ్మపదార్థంలో ఐక్యం కావటమే మోక్షం అని సాంప్రదాయకుల వాదన. ఏది సత్యమో నేను నిర్ణయించుకోలేక పోతున్నాను.

శ్రీకృ: బ్రహ్మ పదార్థం అనేది మన జన్మస్థానమే గానీ, గమ్య స్థానము కాదు. మళ్ళీ అందులోనికి వెళ్ళి

లీనమయి కావటమే పరమార్థం అయితే అసలు మొదట అందుం బైటకి రావడమెందుకు?

బల: అదొక లీల, మహామాయ, అనిర్వచనీయం అంటున్నారు.

శ్రీకృ: ఆ సమాధానం సమంజసంగా ఉందా? దానితోటి తృప్తి పడి ఉండగలవా?

బల: మహా పండితులు, తార్కికులు, వేదాంతులు, పురాతన కాలం నుంచీ, అలాగే చెబుతున్నారు మరి!

శ్రీకృ: కానీ నువ్వు ఆలోచించలేవూ? బంధనం ఉన్న చోటనే ముక్తి అవసరం. 'పరంధామం' అనబడే చోట ఆ ప్రసక్తే లేదు. వచ్చి ఎక్కడిదో, దేనిలోనో ఐక్యం కావటమే శ్రేయః పదం అన్న భావన కేవలం ఒక భ్రమ. మనిషి స్వయం వ్యక్తుడు కావాలి. అందుకే ఈ పరిణామ లీల.

బల: అమృతత్వ సిద్ధి అనేది కూడా ఒక ఉన్మాద జనితమైన భ్రమే నన్న విమర్శన ఉంది.

శ్రీకృ: ఏమైనా మర్త్యుడే మృత్యువును తెగటార్చి అమరుడు కావాలి. స్వేచ్ఛకోసం తపించేది పీడిత ప్రజే- ఆ జ్ఞాన భూతి అవసర మయ్యేది అనాథులకే. ప్రపంచమే అమరావతిగా మారాలి. కుచేలుడే శ్రీమంతుడుగా మారాలి....

బల: అన్నట్టు కుచేలుడు ఇందాక ప్రయాణమై వెళ్లాడు తెలుసునా?

శ్రీకృ: వెళ్లాడా! ఇక్కడ మనతో పాటు చదువుకొన్న వాళ్లంతా వెళ్లిపోతున్నారు. మనం కూడా రేపు...

బల: సెలవు తీసుకొని కుచేలుడు వెళ్లిపోయాంటే.. మన గురుదేవుల కన్నుల్లో నీళ్లు గిర్రున తిరిగాయి, తమ్ముడూ!

శ్రీకృ: అవును! గురుదేవులు మనల్ని కన్న బిడ్డల్లాగా చూసుకున్నారు.

బల: కుచేలుడు వెళ్ళిపోయాక వారు ఆశ్రమం పైపు అరు
గు మీద అలాగ కూచుండి పోయారు-చాలాసేపు, దే
న్నో వెతుకుతున్నట్లు శూన్యం లోకి చూస్తూ.

శ్రీకృ: కన్నబిడ్డ ప్రభాస తీర్థం లో చనిపోయాడు. రేపు
మనం కూడ వెళ్ళిపోతే ఇక వారికి మిగిలేది అంతు
లేని దుఃఖమే.

బల: మనం ఏదైనా గురుదక్షిణ చెల్లించకుండా వెడితే
బాగుంటుందా కృష్ణా!

శ్రీకృ: ఏమిస్తే మాత్రం అటువంటి గురువుగారి రుణం తీర్చు
కో గలమా?

బల: అట్లని ఊరికే వెళ్ళిపోదామా? ....

శ్రీకృ: గురువు గారిచ్చిన యోగ బలం తో వారి మృత
పుత్రుడిని బ్రతికించి ఇవ్వగలిగితే ...

బల: ఆవేశంలో అలా వాగ్దానం చేసేవు సుమీ! అది
వారి చేత గాక పోతే అప్రతిష్ఠ.

శ్రీకృ: నీవు తోడుగా ఉండగా నాకు చేతగానిదేముంది
అన్నా! ఆ నాడు శ్రీరామునికి తమ్ముడు, ఈనాడు
శ్రీకృష్ణునికి అన్న నిజంగా ఆదిశేషుడే సుమీ!

బల: అయితే నీవు శ్రీ మహావిష్ణువా (నవ్వు) అదుగో
సాందీపుల వారు ఇటు వైపే వస్తున్నారు. ఇక నేనెం
దుకిక్కడ? మీ తత్వ చింతనలకు అంతరాయం!
వెడతాను. (నిష్క్రమణ)

* * *

[సాందీపుడు -- సర్వరసములు తగు
పాళ్ళలో మిశ్రితమైన ఒక రసాయనము
వంటి సాధుమూర్తి -- ప్రవేశం]

సాందీ: శ్రీ కృష్ణా!

శ్రీకృ: శ్రీ గురుభ్యోనమః


సాందీ: శుభమస్తు! మీరు కూడ రేపే ప్రయాణమా?

శ్రీకృ: ఇంకా నిశ్చయించుకోలేదు స్వామీ! బలరాం అన్నయ్య మాత్రం రేపే వెడదామంటున్నాడు.

సాందీ: వెళ్లండి బాబూ! వెళ్ల వలసిందే. మీవల్ల ఎంతో లోక సంగ్రహం జరుగవలసి వుంది. మిమ్మల్ని నా దగ్గరే కట్టి పెట్టుకోవాలన్న స్వార్థం నాకు తగదు.

శ్రీకృ: మీరిచ్చిన నూతన విలంగ సాధనతో మేమొక నవ చైతన్యాన్ని పొందగలిగాము. జన్మ జన్మలకు మీ ఋణం తీర్చుకోలేం స్వామీ!

సాందీ: శ్రీ కృష్ణునకు గురువునన్న పేరు అదృష్ట వశాత్తు నాకు దక్కింది. నాయనా కృష్ణా! నీవు గురువులకు గురుడవు, కారణ జన్ముడవు:



సంగనేరు లోని జైన్ మందిర్

చిత్రం: పూర్ణశ్రీ

శ్రీకృ: నా మీద గల వాత్సల్యం చేత మీరలా అంటున్నారు. మీరు చూపిన నూతన ఆశయాలే కర్మక్షేత్రం లో మాకు జీవగర్ర.

సాంది: అధ్యాపకుడు మార్గదర్శకుడు మాత్రమే నాయనా! వెలుగుని ఎవరి అంతరాత్మ నుంచి వారు సంతరించుకోవలసిందే.

శ్రీకృ: శిష్యం జ్ఞానం తరములు కేవలం అనుపూరకములు. మీరు మాకు పరమాత్మ స్వామి!

సాందీ: ఒక్క కొడుకు మరణించినందుకే నేనే ఇంత బాధ పడ్తున్నాను. అడుగడుగునా మృత్యువు నీడలు పడుతున్నాను. అడుగడుగున మృత్యువు నీడలు పడుతూవున్న ఈ లోకం ఇంకెంత యాతన పొందుతున్నదో కదా!

శ్రీకృ: మీ కుమారుని నేను బ్రతికించి తెస్తాను స్వామీ!

సాందీ: నా సంగతి అలా ఉంచు. ప్రపంచం వైపు చూడు. నవ నాగరికత అనబడే దాని కంతకు మృత్యుభీతి పునాదిగా ఉన్నది.

శ్రీకృ: కనుక మృత్యువును మొదట మాత మార్చవలసిన అవసరం ఉంది. ఆ పని నాకు విధించండి స్వామీ!

సాందీ: కానీ అందుకు తరుణం ఆసన్నమైందా? మన యోగ మార్గం ఎంత వరకు ఫలించిందీ తెలుసుకోవటానికి మన పరిసరాలే కొలమానం.

శ్రీకృ: ఇప్పుడు మన సాధనల ఫలితం ఏమిటి వేదంటారా?

సాందీ: జరాసంధాది దుష్ట నాయకులు పైశాచిక మారణాస్త్రాల్ని సృష్టిస్తూ ప్రపంచాన్ని మృత్యు ఛాయతో కప్పేస్తున్నారు. ఈ తరుణంలో మానవ జాతికి నీ వంటి వారి సేవ అవసరమే!

మీరు చదివిన ఏదైని నవలలో, కవి
అవలంభించిన పద్ధతిని, అందలి
తప్పొప్పులను తగిన కారణం తో వర్ణిస్తూ,
ఒక వ్యాస రూపంలో, రెండు పేజీలకు
మించకుండా వ్రాసి పంపగలరు.
దాని వలన వ్యక్తిలో విమర్శనాత్మక
జ్ఞానం అభివృద్ధి చెందగలదు.

— ఎడిటర్.

శ్రీకృ: కనుక ఆశీర్వదించి పంపండి. మృత్యువుతో పోరాడైనా మృత ప్రాణిని రక్షించి తెస్తాను.

సాంది: అంత సమర్థుడివే నని నీ ముఖ వర్చస్సుల్లో నాకెప్పుడో స్ఫురించింది. కాని....

శ్రీకృ: మీరు నన్ను ఆశీర్వదించి పంపండి.

సాంది: వద్దులే బాబూ! ఇప్పటికే నేను, నా యోగ మార్గం చాలా విమర్శలకు గురి అయి నాము.

శ్రీకృ: ప్రపంచానికి అమృతసిద్ధిని ప్రసాదించే యోగ మార్గం మీరు మాకు అందించారు. విమర్శించే వాళ్ళకి కనువిప్పు నేడు కాక మరెప్పుడు కలుగుతుంది.

సాంది: వద్దులే బాబూ! ఈ ప్రేమ బాధతో నలిగి, నలిగి, నేనా నశించి పోయాను. ఆ తరువాతనే నా యోగం ఫలించనీ-

శ్రీకృ: నశించి పోవటం కాదు; జీవ పరిపుష్టి కదా మన పరమావధి! మీరు చెప్పిన మాటే.

సాంది: కాని అందుకు పరిసరాల్లో, పరిస్థితుల్లో, ప్రకృతిలో మార్పు రావద్దా? ఇంకా మనం సాధన చెయ్యాలి కృష్ణా!

శ్రీకృ: పరిస్థితులు కల్పించుకోవలసింది మనం. ప్రకృతిని మార్చుకోవలసింది మనం!

సాంది: ఔనౌను. ప్రకృతి రథసారథులగు మేధావుల మీదనే ప్రగతి ఆధారపడియుంటుంది.

శ్రీకృ: లోక సంగ్రహార్థకమైన ఈ కృషిలో మమ్మల్ని నియోగించండి స్వామీ! సంకోచించకండి. మా బలరాం అన్నయ్యా నేనూ వెడతాం; మృత్యువు పని తేల్చుకుని వస్తాం.

సాంది: ఆc! నీ ఉత్సాహం చూస్తుంటే నే నేమై పోతున్నానో నాకే తెలియటం లేదు. విజయీ భవ!

శ్రీకృ: ఇదుగో ఇప్పుడే బయలు దేరి వెడుతున్నాం. (ఆవేశంగా) బలరాం అన్నయ్యా! ఓ అన్నా!.... (నిష్క్రమణ)

* * *

[సంయమనీపుర సౌధ భాగంలో యమధర్మరాజు తన భార్య
లయిన 'రుజ' తో చదరంగం ఆడుతూ ఉంటాడు. రెండవ
భార్య 'జర' ఆట పరికిస్తూ ఉంటుంది. గంభీర నిస్తబ్ధ
వాతావరణం]

రుజ: (ఒక గుర్రపెత్తు వేసి) మీ ఆట కట్టి పోతున్నది !

యమ: ఆc! నా ఆట కట్టించటానికి నిన్ను పుట్టించిన దే-
వుడు రావలసిందే ప్రియా!

రుజ: నీ జ్ఞానికి ఇంకా మూడెత్తుల్లో మీ ఆటకట్టు! దంబాలెందుకు?

యమ: సృష్టాదినుంచీ కూడ, సృష్టికర్తతో సమానంగా మన
అధికారం సాగిపోతూ ఉన్నది — తెలుసా? యనకెప్పుడూ,
ఎక్కడా ఎదురంటూ లేదు. ప్రపంచమంతా నా ముఖంగా
నడుస్తున్నది. నాకే పాదాక్రాంతం చేతోంది...

రుజ: నే నుండ బట్టి కాదూ మీకా ఘనత? ఎప్పటికప్పుడు
కొత్త రోగాల్ని సృష్టిస్తున్నాను. మానవులైనా తెలివైన
వాళ్ళే. మందులు, ఇంజెక్షనులు కనిపెడుతూనే ఉన్నారు.
వాటికి అందని రోగాల్ని నేనూ పంపిస్తూనే ఉన్నాను.

జర: పోనే రుజా! నీవు, నేను ఉండబట్టే ఈయనగారి
సార్వభౌమత్వం సాగుతూ ఉంది. భూలోకంలో ఇప్పు
డు మనుషులు పాతికేళ్ళకే తలలు నెరిసి ముసలి
వాళ్ళవుతున్నారు. అది నా ప్రభావం కాదూ!

రుజ: నా రోగాలతో బాగా బలక్షీణం అయిన్న.....

జర: నా ముసలితనంతో అన్ని ఉడిగి పోయి....

రుజ: }
జర: } నరుడు మరణిస్తున్నాడు, తీరుచొస్తున్నదేమిటండీ?

యమ: జబ్బుల్లేకుండా, ముసలితనం రాకుండా ఎంతమంది
తమ ప్రాణాలు కోల్పోవడంలేదూ? ఆత్మహత్యలు, ప్రమాదాలూ...

రుజ: అటువంటి సందర్భాలు చాలా అరుదు లెండి.

జర: మీరేమైనా చెప్పండి. ఎప్పుడూ కృషి ఆడదానిది; కీర్తి

మగ వాడికి.

యమ: ఆడవాళ్ళకు జవాబు చెప్పటం కష్టమే. సమయులిద్దరూ ఏకమై ఇవాళ మొగుడి మీద ధ్వజం ఎత్తుతున్నారు. ఇదొక వింత ప్రణయ ఘట్టం; మధురంగానే ఉంది నాకు.

(ఒక యమ దూత ప్రవేశం)

దూత: (ఆతృతగా) దండధరా! ప్రభూ!

యమ: ఏమిటా కంగారు? నీ ముఖంలోనే వ్యగ్రత్వం తాండవిస్తున్నదేమిటి?

రుజ: మానవుడు సర్వరోగ నివారిణి మందేమైనా కనిపెట్టాడా?

జర: ముసలితనం రాకుండా మానవుడు ఏమైన కాపుదల సృష్టించలేదు కదా?

దూత: అటువంటి ప్రయత్నాల్లోనే ఉన్నాడు మానవుడు ఆది నుంచీ. ఒక వంక అమరత్వాన్ని వాంఛిస్తూనే ఉన్నాడు, మరొక వంక మహా మారణాస్త్రాలు సృష్టిస్తూ తన విలయానికి తానే త్రోవ చేసుకుంటున్నాడు.

యమ: మరి ఇప్పుడు మనకు వచ్చిన ముప్పు ఏమిటంటావు?

దూత: భూలోకం మీద నించి మన సంయమనీ పురం వైపుకు, సాందీప ముని శిష్యుడు శ్రీకృష్ణుడు, అన్నగారైన బలరామునితో సహా యమపురికి దాడి వస్తున్నారు ప్రభూ!

యమ: ఊఁ! నా మీదికా? గురు పుత్రుని బ్రతికించుకపోదామని కాబోలు.

దూత: ప్రధానాశయం అమరత్వ సాధన మాత్రమేనని మన వేగుల వాళ్ళు అంటున్నారు.

యమ: అంటున్నారు. నేనూ అనుకుంటూనే ఉన్నాను.

రుజ: అదేమిటండీ! పక్షపాతం వచ్చిన వాడులా అలా బాధ పడుతున్నారేం?

జర: మూడు కాళ్ల ముదుసలి లాగ మీరు కూడ అలా చచ్చుబడి పోతున్నారేం?

యమ: మహామృత్యువును నాకే ఈ ముఖంలో మృత్యువు బాంధవం కనిపిస్తూ ఉంది.

రుజ: మీరలా మాట్లాడుతూ ఉంటే మాకు మూర్ఛల జబ్బు వచ్చేస్తున్నట్లుంది.

జర: అమంగళవాక్యాలు పలుక బోకండి. నాకు నూరేళ్లు నిండినట్లు గుండె జారిపోతున్నది.

యాద: శ్రీకృష్ణుడు మొదట సముద్రుని అంతు తేల్చేసుకున్నాడట. సముద్రుడాయన ముందు నలాననుస్లైల వణకుతూ గురుపుత్రుడు ప్రభాస తీరానికి స్నానార్థం వచ్చిన మాట నిజమే గాని, తరువాత ఏమి జరిగిందో తనకు తెలియదని సవినయంగా విన్నవించుకున్నాడుట.

యమ: ఔను! ఆశ్చర్యపడనవసరం లేదు. సాందీపుని ఆశ్రమంలో నూతన యోగ సాధనలు వృథా పోయేవి కాదు. రుజా! ఇక నీవన్నట్లు మన ఆటకట్టినట్లే!

రుజ: మీరంత అధీరులై పోతున్నారు. నాకేదో మైకం కమ్ముకొస్తున్నట్లుగా ఉన్నదండీ.

యాద: సముద్రగర్భంలో దాగిన పంచజనుడు గురుపుత్రుని మ్రింగి ఉంటాడని శ్రీకృష్ణుడతన్ని హతమార్చాడు. అతని పొట్ట ఛేదించి చూచాడు. గురుపుత్రుడు కన్పించలేదు.

యమ: ఇక పంచభూతాల్ని అతిగమించినవాడు మన సంయమనీపురం మీదికి వచ్చేస్తున్నాడన్న మాట?

రుజ: ఇక మన గతేమిటండీ?

జర: నాకు అవయవాలు వశం తప్పి పోతున్నాయండీ!

యమ: నా కీర్తి ప్రతిష్ఠలకు కారకులైన మీ ఇద్దరూ అలా కుంగిపోతుంటే నాకూ కాళ్ళాడ్డం లేదు.... అయినా పరవాలేదు. శ్రీకృష్ణుడంతవాడు మనకీనాడు అతిథి కానున్నాడు. మా

రు వెళ్ళి పూజా ద్రవ్యాలు సిద్ధం చేసుకొని వుండండి.

రుజ: మంచి మాట!

యమ: నేనెదురు వెళ్ళి శ్రీకృష్ణునికి స్వాగతం చెబుతాను.

జర: యింకొక పోతే రుక్మాంగద?

యమ: [బయట నుంచి పాంచజన్య ధ్వని]

యమ: అబ్బ! మహా మృత్యువును నాకే మరణ సంస్కారం గా ఉన్నది ఆ శంఖ ధ్వని. అందులోనూ ఒక తీయని పిలుపు కూడ నా గుండెను లాగి వేస్తున్నట్లుంది.

దూత: తాను చంపిన ఆ పంచజనుని వెన్నెముకతో తయారైన శంఖం అది. పుర బహిర్ద్వారం వద్ద నిల్చి శ్రీకృష్ణుడు పాంచజన్యం పూరిస్తున్నాడు.

యమ: రుజా! జరా! ఇక మీరు వెళ్ళి పూజా ద్రవ్యాలు సిద్ధం చెయ్యండి. (యమదూత వైపు తిరిగి) నువ్వు వెళ్ళి బలరామ కృష్ణులను సగౌరవంగా తీసుకు రా! (రుజ, జర, ఒక వైపు నించి, యమదూత మరో వైపునించి నిష్క్రమిస్తారు. యముడు అటు నిటు పచార్లు చేస్తూ) నిజానికి ఇవి మధుర క్షణాలు. అసత్యం సత్యం లో మునిగిపోతుంది. చీకటి వెలుగులో అంతర్హితం ఔతుంది. మృత్యువు పూర్ణ ప్రాణ శక్తిలో విలుప్తం అవుతుంది.....

[శ్రీ కృష్ణుడు ప్రవేశం]

యమ: యోగీశ్వరేశ్వరునకు, శ్రీకృష్ణునకు స్వాగతం.

శ్రీకృ: ఇదేమిటి? నీవు యుద్ధ సన్నద్ధుడివి ఔతావనుకున్నాను.

యమ: నీలి మబ్బుల నిగ నిగలు చిలుకుతున్న దివ్య మంగళ మూర్తితో ఎవరు యుద్ధానికి తలపడతారు?

శ్రీకృ: చాలు, చాలు; దండం, పాశం ధరించి ముందుకు రా — నా పని నీ పని వేగిరం తేల్చుకుందాం.

యము: అవసరం లేదు; ఉన్నది నీవే, నేను లేను.

శ్రీకృ: అబద్ధంగా కూడ నీవు ఉండటానికి వీలులేదు. ఈ ఉండటం, లేక పోవటం అన్న ద్వంద్వాన్ని నిర్ధ్వంసం చేసేందుకే వచ్చాను.

యము: మరి యోగి కులం నన్ను మొదటి నుంచి ప్రాణాలు తీసేదు అంటున్నారు. సావిత్రి నన్ను నిరసించి, వేడించి భర్తను బ్రతికించుకున్నది. రురు కుమారుడు నన్ను అల్లాడి అల్లాడి చేసి భార్యను బ్రతికించుకున్నాడు. నా గుండెలు పిండేశాడు మార్కండేయుడు. నేడు నీవు నన్ను.... అదిగో గురు పుత్రుని ఎత్తుకొని బలరాముడు [అంటూనే మాయమైపోతాడు]

బల: (ప్రవేశించి గురు పుత్రుని నేలపై దించి) ఏడీ కృష్ణా! ఆ యముడు? ఇప్పుడిక్కడ ఉండేనే!

శ్రీకృ: [గురు పుత్రుని తల నిమురుతూ] నీవు రావడం తోనే అదృశ్యుడైపోయాడు.... (చుట్టూ చూచి) అదేమిటి, మన గురువు గారు కూడ వస్తున్నారే! [సాందీపుని ప్రవేశం]

గురు పుత్రుడు: నాన్నగారూ! నాన్నగారూ! [పరిగెత్తుకుంటూ వెళ్ళి తండ్రిగారికి పాదాభివందనం చేస్తాడు]

సాందీ: [కుమారుని పొదువుకొని, మూర్ధాఘ్రాణం చేసి] బాబూ!

గు.పు: నాకిదొక విచిత్రమైన అనుభూతి నాన్నగారూ! కటిక చీకటి లోనించి వెలుగు లోకి వచ్చినట్టుంది. పోయిన ప్రాణం తిరిగి వచ్చేసినట్టుగా ఉంది.

సాందీ: ఔను బాబూ! నీకు అంతటి మహోపకారం చేసిన పుణ్య మూర్తులు వీరే బలరామ కృష్ణులు.

గు.పు: పుణ్యమూర్తులకు నమస్కారం.

శ్రీ కృ:, బల: చిరంజీవ!.... గురుదేవా! ఇదేమిటి మీరు కూడ ఇంత దూరం.....

సాందీ: ఇటువంటి దుర్ఘటమైన పనికి పిల్లల్ని మిమ్మల్ని పంపించానే అని మనసు ఉండబట్టక లేక వెనుకనే నేను కూడా....

త్రు: }
బలు: } సద్గురు చరణం శరణం (నమస్కరిస్తాడు)

సాందీ: ([illegible] మనసా ఆశీర్వదించి) ఇక ఆశ్రమానికి వెళ్ళిపోదాం, రండి.

~~[illegible]~~

బలు: యముడు ఉన్నట్టుండి చటుక్కున మాయమైపోయినాడు!


యము: (అదృశ్యుడై) నేను, నా సంయమనీ పురము ధన్యులైనాము. శ్రీకృష్ణ దర్శనంతో నాకు నామరూపాలు లేని విదేహ ముక్తి దొరికింది. మీకు జీవన్ముక్తి లభించుగాక.

[దృశ్యం హఠాత్తుగా మారిపోతుంది. సాందీపముని ఆశ్రమంలో ఆయన కుమారుడు పాడుకుంటూ, కనిపిస్తాడు]

"ఇహైవ తైర్జిత స్సర్గో
యేషాం సామ్యే స్థితం మనః
నిర్దోషం హి సమం బ్రహ్మ
తస్మా ద్బ్రహ్మణి తే స్థితాః

లభంతే బ్రహ్మనిర్వాణం,
ఋషయః క్షీణ కల్మషాః,
ఛిన్న ద్వైధా యతాత్మాన
సర్వభూతహితే రతాః"





జ్ఞాపకాలు

“రాక్షో”

ప్రియమైన అన్నగారికి,

ఈ మధ్య మరీ మీ ఉత్తరాలు తరుపైనాయి. దాంతోపాటు మీ దర్శనాలు కూడా! మేం ఏం పాపం చేసుకున్నామో! పోనీ జయ విజయుల్లాగా మీతో ఏడు జన్మలు విరోధం పెట్టుకుని త్వరగా కలిసి పోదాం! దానికైనా నేను సిద్ధమే! — మీ సాహచర్యం కోసం. — ఏదో కవిత్వ ధోరణిలో పడి పోయినట్లున్నాను — మన్నించండి! ఓC! [illegible]

ఆ! ఇది ఉత్తరం కదూ! - వియ్యం సారీ! - మరి విజయవాడలోనూ మళ్ళీ మన్నా వుహాల్లాలు జరిగాయూరా - ఏది! దేనికైనా మొండుటుకూ పలుకూ ఉందేగా! - అది సరే - పంతాలు ఎందుకొక్కానీ, మా ఉత్తరం మీకు వ్రాయడంలో ముఖ్య విషయం, మీరు సతీసమేతంగా తక్షణం - అనగా వివాహం వారం రోజులుందనగానే బయలుదేరాలి - మా వదినగారికి సహస్ర వందనాలని చెప్పండి - ఆవిడ దయలేనిదే ఏదీ జరగదు - పిల్లలకు వాళ్ళ బాబాయి ముద్దులని చెప్పండి. వుంటాను - మీ చంద్రం.

అప్పుడే జవాను తెచ్చిన ఇన్‌లాండ్ చదువుకుని తృప్తిగా నవ్వుకున్నాను.

చంద్రం నా తోడల్లుడు. నిజానికి కొంచెం ఎడం అంటే మారిన మామ అల్లుడు - మరి. దానికి 'పేట విడిచిన' అంటారుకాబోలు, కానీ మా ఇద్దరి మధ్య అటువంటి భేదాలు ఏనాడు లేవు - నేను వుద్యోగస్తుణ్ణి - అతను పనివాడు. - ఆ రకంగానూ అంతరాలు లేవు. నేను రాజమండ్రి వెళ్ళినా, అతను విజయవాడ వచ్చినా వెళ్ళేటప్పుడు ఇద్దరికీ ప్రాణసంకటం...... తన సొంత వాళ్ళతో కూడ చెప్పని రహస్యాలు నాకు చెప్తాడు. మా ఇద్దరి మధ్య చనువు అలాంటిది.

ఉత్తరం చదవడం పూర్తిచేసి, మడతపెట్టి, జేబులో పెట్టుకున్నాను. సెక్షను క్లర్కు ఒక మోపెడు ఫైల్సు తెచ్చి బల్లమీద పెట్టిపోయాడు - తన విద్యుక్త ధర్మం ప్రకారం 'అర్జంటు' అనిపోతూ, - ఆ మాట నేను రోజూ వినేదే! అందులో కొత్తలేదు. కట్టల కొద్దీ ఉత్తరాలు, ఎక్కడ నుంచో వస్తూనే ఉంటాయి రోజూ - వాటికి ఓపికగా స్పష్టంగా సమాధానాలు వ్రాసేస్తూనే వుంటారు - భయం భక్తులు కలిగిన గుమాస్తాలు, రోజు రోజుకీ ఫైల్సు పెరుగుతూనే ఉంటాయి. వాటిని "క్లియర్" చేసే ధైర్యం మా ఆఫీసర్ గారికి కూడా, లేదు.

డ్రాయర్ లోంచి తెల్లకాగితం ఒకటి తీసి 'లీవ్ లెటర్' వ్రాశాను. ఆఫీసరు రూంలోనే వున్నాడు. వాడి మొఖాన్ని చూడొద్దామని, చరచరా వెళ్ళాను. 'స్ప్రింగ్ డోర్' వరకూ.

"మే ఐ కమిన్ సర్" [illegible] [illegible], మనసులో భయపడుయా

శిల్పసుందరి (ఖజురహో)

చిత్రం: పూర్ణశ్రీ



నసుగుతుంటే అన్నాను. ఆఫీసర్, తలెత్తి చూశాడు కొంత అనుమానంగా.

"రాజమండ్రిలో మా బంధువుల వివాహానికి వెళ్ళాలి. సోమవారం ఒకరోజు 'సి.యల్.' అప్లై చేశాను'. అన్నాను నోళ్ళు తడబడుతూ ఉన్నట్లు ఎక్కడ అబ్జెక్ట్ చేస్తాడోనని.

"ఎలా రాయం! ప్రైవేట్ ఇన్స్పెక్షన్ శ్రీం దనిపోకుం తెలుసుకదా! ఈలోగా రెండు రోజుల్లో నీవు అందుకు సిద్ధం కావాలి కదా! సీనియర్ వి నువ్వే కాక పోతే పరిస్థితంతా పెట్ మెమో, అర్రె ఉండేదేమో! – పోనీ ఆదివారం 'ఎక్సైట్' చేసుకుని రాత్రికి, వచ్చారాదూ?" అన్నాడు సావధానంగా. మా ఆఫీసరు పిరికి వాడని ముందే చెప్పానుగా! ఆ అని దగ్గరనుంచి అటువంటి సమాధానం వస్తుందని నాకు ముందే తెలుసు.

" మనదే ఒకరోజే సార్! కావాలంటే ఆరోజు నైట్ కే అటుర్నలి టాను!" ప్రతిమాలుతున్న ధోరణిలో, చేతులు నలుపుతూ అన్నాను.

"ఆల్ రైట్! ఆఖరికి ఒప్పుకున్నాడు. 'బ్రతికిపోయిరా' అనుకున్నాను మనసులో వాడికి థ్యాంక్సు చెప్పుకుంటూ. నిజానికి నా ఎనిమిదేళ్ళ ఉద్యోగ జీవితంలో మానసికంగా నేను పొందిన సుఖం అంటూ ఏమీ లేదు. కాగితాలతో కుస్తీ

పట్టీ పట్టీ మనసులాంటు తో
లిపోయింది. ఎప్పుడైనా ఇలాంటి
శుభ ముహూర్తాల అంతస పడితే
నలుగుర్నీ కలుసుకొని. మాట్లాడుతు
న్నపుడు; కొంత అలోప్ఫీ ఫీలవుతాను.

సాయంత్రం మా శ్రీమతి పను
ల్ని చకచకా పూర్తిచేసి, నాకోసం
ఎదురు చూస్తూ గుమ్మంలో నిలబడిం
ది. "హమ్మయ్య! వచ్చారా! ఎంతసే
పటాం ఎదురు చూస్తున్నాను. ఇప్పు
డైనా త్వరగా వచ్చారు అదేచాలు!"
అనుకుంటూ మా శ్రీమతి ఆనందం
గా వంటింట్లోకి వెళ్లింది.

"ఏమండీ! మా వాళ్ళంతా ఇప్పు
డే వచ్చి వెళ్ళారు, స్టేషనులో వుంటా
మని. త్వరగా వచ్చేయమని చెప్పివె
ళ్ళారు. పిల్లలకి స్నానాలు చేయించి
బట్టలు తొడిగి రెడీగా వున్నా మీరింత
యారు కావాలి — త్వరగా......!

నేను పదినిమిషాల్లో తయారై
పోయాను. రిక్షావాడు ఇంటి ముందు
నుంచే పోతున్నాడు ఖాళీగా. రిక్షాని
పిలిచాను. ఇద్దరికీ బేరసారాల్లో కొంత
ఘర్షణ జరిగిన త్వరలోనే నిర్ణయా
నికి వచ్చాం. విజయవాడ రైల్వే
స్టేషన్ లాబాలంగా చిటిగానే వుంది.
ఆ వేళ ఇంకా రద్దీగా ఉన్నట్లనిపిం
చింది ఎందుకనో!

మా శ్రీమతి, నేనూ మా చిన్న
మామగారిని, ఆయనగారి బావ
మరిది కుటుంబాలను ప్లాట్ఫా
రం మీద వెతికే సరికి మా తల
ప్రాణాలు తోకదాక వచ్చాయి. చం
కలో బుజ్జిగాడు మా శ్రీమతి
ప్రాణాలు తోడేస్తున్నాడు. వీడి
స్నేడు నా చిటికెన వేలు పట్టు
కుని నన్ను చికాకు పెట్టేస్తున్నా
డు, "నాన్నా! అవి కావాలి, ఇవికావా
లి!" అని కనిపించిన వాటినల్లా
చూపిస్తూ.

సర్కార్ ఎక్స్‌ప్రెస్ గోదావరి
స్టేషన్ చేరేసరికి రాత్రి పది
గంటలు అయింది. చంద్రం ఆప్యా
యంగా నన్ను కావలించుకున్నం
త పనిచేశాడు.

పెండ్లివారి సందడి చెప్పనలవి
కాదు. చంద్రం నా చెయ్యి పట్టుకు
ని ఎక్కడికెక్కడికో తీసుకు
పోతున్నాడు. మా శ్రీమతి ఆడ
మళయాళంలో ప్రముఖురాలిగా
ఖాసిల్లింది.

"అన్నయ్యా! ఈ గదిలో పూర్ణాలు
కావాలట — ఇదిగో ఈ పంక్తిలో మం
చినీళ్ళు కావాలి!" అమ్మగారి వాళ్ళకు
అన్నాలు వడ్డించాలి" చంద్రం నన్ను
తొందర పెట్టేస్తున్నాడు. నన్నువద

లి. ఒక్క క్షణం కూడా వుండడం లేదు. నాకూ మంచి సరదాగా వుంది. వివాహం అయిపోయింది. పెళ్ళికొడుకూ, కూతురు, వున్నామా అని అందరికీ బాగా. కసరత్తు యోగం పట్టింది.

శోభనం రోజు సాయంత్రం — అమ్మలక్కలు మల్లెపూలు గుచ్చుతూ — సిగ్గుల మల్లె దొంతరపులతో క్షణాలు గడుపుతున్నారు. — ఏవేవో ముచ్చట్లు — గుసగుసలు — పెళ్ళవగానే వచ్చే నవ్వులు [redacted] లు — వెనకటి వాళ్ళ యౌవనం వికాసాన్ని తలుచుకుంటూ ......

కాసేపటికి శోభనం గది మల్లెపూల సౌరభాలతో మత్తెక్కింది. నవదంపతులు గదిలో అడుగుపెట్టారు — వింత వింత అనుభూతులతో — అమ్మలక్కలు కసిగా తలుపులు వేసి లోపలి రహస్యాన్ని భేదించాలని డిటెక్టివ్లుగా మారిపోయారు. అందులో మా శ్రీమతి కూడా వుంది.

మగ మహారాజులంతా అలసిపోయి ప్రక్కల మీద వాలిపోయారు. చంద్రుండి మేఘాల సొమ్మసిల్లిపడి వున్నాడు. ఆతన్ని చూస్తే జాలి వేసింది నాకు. పాపం వారం రోజుల నుంచీ చెల్లెలి పెళ్ళితో బాగా అలసిపోయాడు. అతన్ని పాపాలంటే నాకు బాధ కనిపించింది. ఏమో తోచక ఒక్కణ్ణి అలా రోడ్డు మీదకు వెళ్ళాను.

అప్పుడు సమయం రాత్రి 7 గంటలు అవుతుంది. దూరంగా గోదావరి రైల్వే స్టేషన్ కంటే గోదావరి స్టేషన్ ఎప్పుడూ సందడిగా వుంటుంది, అన్నిరకాల మనుష్యులతోనూ. వాళ్ళ మాట్లాడే భాష యింసగా వుంది, వినడానికి చాలా సొంపుగా వుంటుంది.

అనుకోకుండా నా కాళ్ళు గోదావరి స్టేషన్ వైపు దారితీశాయి. కళ్ళు మిరుమిట్లు గొలిపే దీపాల కాంతిలో స్టేషన్ వెనుక ప్లాట్ ఫారం వున్నతంగా కనిపించింది.

ఎత్తుగా వున్న ప్లాట్ ఫారం మీద నడుస్తున్నాను పరధ్యాన్నంగా. రైల్వే కూలీలు, టీ వాళ్ళు, హడావిడిగా తిరుగుతున్నారు. అప్పుడే స్టేషన్లో

సెగలు క్రక్కుకుంటూ వచ్చి ఆగింది. ఒక అర్ధగంట సేపు అలా ప్లాట్ ఫారం పైన కని పించే కొత్త కొత్త ముఖాలని చూస్తూ గడిపేశాను. చంద్రం గుర్తుకు వచ్చాడు. ఈ పాటికి వచ్చి నా కోసం ఎదురు చూస్తుంటాడేమో! వెళ్ళాలి.

నేను సత్రం వైపు తిరుగు ముఖం పట్టాను. ఎత్తైన ప్లాట్ ఫారం అంచున కిందికి కట్టిన మెట్ల మీద నుండి దిగుతు న్నాను.

అక్కడ మెట్లకి ఇరుప్రక్క లా ఎవరో స్త్రీలు నిలబడియున్నా రు— తలలో వత్తుగా పూలు నింపుకుని. వాళ్ళ మీద వీధి లైటు స్థంభం నీడ పడింది. ఆ నీడలో వాళ్ళు ఎవరికోసమో ఎదురు చూస్తున్నట్లు నాకనిపి చింది.

అయితే నేను ఏమీ యోచించు కోలేదు. నా దారిన నే ను మెట్లు దిగుతున్నాను. నాకు ఆశ్చర్యం వేసింది. ఎందుకంటే మెట్లమీద నుండి తప్పుకో కుండా నా పైపే తిరిగి పకపకా నవ్వుతున్నారు. వాళ్ళ తలల్లో పూలు, నా ముక్కు దగ్గరగా తాకి, వాటి సహజమైన సుగు బాళింపులతో నన్ను ముత్తెక్కిం చాయి.

నాకు భయం వేసింది. అవ మానం కలిగింది. చరచరా అక్కడ వుండకుండా నడుచు కుంటూ వెళ్ళి సత్రంలో పడ్డా ను. చంద్రం నా కోసమే చూ స్తూ 'ఎక్కడకి వెళ్ళావు' అని అడిగాడు. నేను అదీ చెప్పి ఇం కా నేను మెట్ల దగ్గర చూసిన దృశ్యాన్ని గురించి చెప్పాను. చం ద్రం ఒక్కసారి బిగ్గరగా నవ్వేశాడు.

కాసేపు అయిన తరువాత ఇద్దరం కలసి బజార్లోకి నడి చాము. అదే దారిన. నా దృష్టి మళ్ళీ ఆ మెట్ల మీదికి పోయింది. ఎవరో ఒక యువకుడు అక్కడ ఉన్నాడు. నిలబడిన ఆ స్త్రీ మూర్తులలో ఒక మూర్తి రో డ్డు వెంట ప్రక్క సందులోకి నడి చింది. నాకు పరిస్థితి ఏమిటో పూర్తిగా అర్థమైంది. అం[illegible]త్రి తం వాళ్ళు నన్ను చూసి నవ్విందీ ఎందుకో అర్థమైంది. తిరిగి ఏమీ తెలియని వాడిలా ముఖం తిప్పేసి చంద్రంతో మాట్లాడుతు

[మిగతా వచ్చే పేజీ..]

రా! నేస్తం! రా! వేగిరం!

— పి. రంగనాథ్

వచన కవిత

రా! నేస్తం! రా! వేగిరం!
రా! నేస్తం! రా! వేగిరం!

మా ఉనికి కి నీ పరాశికి
మధ్య అల్లుకుంటున్న అపోహల
సాలి గూళ్ళను ఊడిపే 'పావని'పై
నిజానికీ - అబద్ధానికీ మధ్య
పోరాడుతున్న పెంటికటి
సంద్రాన్ని చిలికే కాంతి కవ్వానిపై
రా! నేస్తం! రా! వేగిరం!

* * * *

మా మనస్సులు శవాలు కాక ముందే
మా కళ్ళు ముళ్ళుగా మారక ముందే
మా అంచనాలు అగచాట్లు కాక ముందే
మా విశ్వాసాలు ఊపిరి ఆగక ముందే
రా! నేస్తం! రా! వేగిరం!

కాకి గోల జనం కబంధ హస్తాల
వాస్తవం తెలుసు కోక ..... అబద్ధాల
ఆమిషం కబళించి ..... నిముషం
కూడా మమ్మల్ని ఆలోచించ నీక
అమకో నిజం తెలుసు నన్నట్లు
త్రేచ్చి చెప్పకుండా ..... తేల్చి నిర్ధారించకుండా
వాడి వాడి చూపుల గోళ్ళ మా
అభిమాన కణికల మాంసాన్ని
సుభారంగా చీల్చ కుండా
రా! నేస్తం! రా! వేగిరం!

తల్లి చరణ సీమలో మనం
ఉంచిన 'పూజా పుష్పాలు'
నీకోసం వేచి వున్నాయి -
మార్చు గిరిశిఖరం మీద మనం
వెళ్ళిన సాహితీ యజ్ఞం సమిధలు
నీ కవితా గాన అమృతం కై చూస్తున్నాయి -
మన స్నేహం పసికందు
పరాయి వాళ్ళ పాదాల 'కందుకం'
కారాదని తపిస్తున్నది -
రా! నేస్తం! రా! వేగిరం!

* * * *

మాతృత్వం నింపుకున్న మనిషి
గుండెలలో పల్లేరుల పటాసులు
పేలకుండా, అబద్ధాల' నఖ కేశాలలో
కొన ఊపిరితో వున్న 'వాస్తవం'
చచ్చిపోకుండా రా! నేస్తం!
విశృంఖలంగా నర్తిస్తున్న మానవ
మృగాల స్వైర విహారం విశ్వ
వ్యాప్తం కాకుండా ..... మామిడీ,
వేప, చెరకు కలిపిన ఉగాది పచ్చడి
'చేదు మాధుర్యం' చవి ఆరి పోకుండా
రా! నేస్తం! రా! వేగిరం!

* * *

అప్పుడప్పుడు జీవితం
స్ఫోటకం పోసిన బాలింత....
వట్టిపోయిన గోమాత.... వెన్నెసిన
చెఱకు...కానీ శిశిరం ఎంత వాస్తవమో
వసంతమూ అంతే వాస్తవం!
ఇది జీవిత అద్వైతం! — అని చాటడానికి
రా! నేస్తం! రా! వేగిరం!

* * *

అబద్ధాల జీడులలో నిజం
వాడి నారు నాటడానికి మేం
వెనుకాడం... కాని.... అందుకు
నీ 'వరుణ సాక్షాత్కారం' అవసరం!
కవిసి పోయిన గుండెలలో కవోష్ణ
మమతా రుధిరం నింపడానికి
మేం వెనుకాడం...కాని.... అందుకు నీ
'గుండె గదుల' ఖాళీ చేసుకోవడం ముఖ్యం!
పల్లేరులు, బ్రహ్మజెముడులు విలాసంగా
హోళీ చేసుకుంటున్న 'అసుర ఉషస్సు'లో
రేపటి వసంతం పల్లవించడానికి
మేం వెనుకాడం.....కానీ... అందుకు
గతం ఆకులు రాల్చేసిన వటానివి,
రంగు చెరిపేసుకున్న నటుడివి
కావాలి..... నువ్వు! రావాలి!
రా నేస్తం! రా! వేగిరం!

దేవాలయంలో దేవుళ్లాటలు



శ్రీ పురాణం కుమార రాఘవశాస్త్రి

[విమర్శనాత్మక వ్యాసం]

చర్చి : గుడి.

డిశెంబరు 25 వ తారీఖున అర్థరాత్రి చర్చికి వెళ్ళి చూశాం. చెప్పతగ్గ విశేషమేమీ అక్కడ జరుగలేదు. కానీ మూడు నెలల అనంతరం విష్ణ్వాలయంలో శ్రీ రామ నవమి ఉత్సవాలు మహా వైభవంగా జరుగుతున్నై. మా ఇంటి పక్క నున్న ఆడెమ్మ గారు ఒకసారి వచ్చి "ఎప్పుడూ గదిలో కూచుని పోచికోలు కబుర్లు చెప్పుకొంటూ ఉండక పోతే గుళ్ళోకి వెళ్ళి చూచి రాకూడదు, నాయనా? ఎంత మందో వెళ్తున్నారు. ఆ భక్తి, ఆ సంగీతాలు చూడక పోతే ఎందుకు జన్మ?" అని ఇంకా ఏమేమో ఉత్సవాన్ని గురించి నోరూరేలాగు చెప్పింది. ఆనాటి రాత్రే మేం నలుగురమూ భోజనం చేసిన తరువాత కిళ్ళీలు నములుతూ, దేవాలయ ప్రవేశం చేశాం.

"ఆ అమ్మాయి ఎవరూ?"

ఏం జనం! ఏం జనం! పుట్టపగిలి చీమలు పారకాడినట్టు దేవాలయపు ఆవరణలో జన సమ్మర్దము జాస్తిగా ఉంది. వెళ్ళే వాళ్ళు, వచ్చే

వాళ్ళు, నిల్చి చూచే వాళ్ళ-యింతో కోలాహలంగా ఉంది. ముగ్ధ బాలికలు గడుసు యువకుల సందిళ్లలో నలుగురుతున్నారు. మరికొన్నిచోట్ల కొందరు పాపం భీరువులైన మగవారు ధీర బాలల ఉరోజాల తాకిడికి మనస్సు కలత చెంది 'హరి, హరి' అనుకొంటున్నారు. 'ఏం పోగాలం వచ్చింది నాయనా?. అంత మీదికి వచ్చి పడుతావేం?' అనే కోపఘూర్ణిత వాక్యాలు కొంత మంది స్త్రీల నోటినుండి వెలువడుతున్నై. 'ఆ అమ్మాయి ఎవర్రా?' అనేటువంటి ప్రశ్నలు కొంచెం తగ్గుస్థాయిలో పక్కనున్న మిత్రులకు వేయబడుతున్నై.

'పిలక శాస్త్రి:'

మేము నలుగురమూ తిన్నగా ముందుకు జొరబడ్డాం. పిలక శాస్త్రి భలే ఉత్సాహంతో ఉన్నాడు. జన సమ్మర్దము అధికంగా ఉన్న చోటులో ప్రవేశించేటప్పుడు అతని నరాల్లో ఉద్రేకం పొర్లు వారుతుంటుంది. పద్మ వ్యూహాన్ని భేదించుకు పోగల శక్తి ఒక్క అభిమన్యుడికి ఉంది, జన సమూహాన్ని చొచ్చుకు పోగల ప్రజ్ఞ పిలక శాస్త్రికి ఉంది. మంగళగిరి, కోటప్ప కొండ తిరునాళ్ళ రోజుల్లో; మస్తాను ఉరుసు నాడు ప్రజా బాహుళ్యంతో క్రిక్కిరిసి ఉండే విజయవాడ బుకింగు ఆఫీసు దగ్గరకు అతి సునాయాసంగా వెళ్లి టిక్కెట్టు కొనుక్కొని వస్తాడు. అతని ఆసరా చూసుకొనే తెలుగు ఫిలిం వచ్చిన మొదటి రోజునే మేము సినిమాకు వెళ్ళగలుగుతున్నాం. పట్నంలో ఏ మూల ఏ పోట్లాట జరుగుతూ నలుగురుమూగినా అక్కడ తప్పకుండా మన శాస్త్రులు: ఉండవలసిందే. ఇంతవరకూ చెప్పవచ్చినదేమంటే: తేనె తెట్టె మీద ఈగల వలె దట్టముగా ఆ ప్రదేశాన్ని ఆక్రమించి ఉన్న జనాన్ని చూడ్డంతోనే పిలక శాస్త్రి మహోత్సాహ పూరితుడై, ముందు తాను తోవ చేస్తూ, మాకు నాయకత్వాన్ని వహించారు.

'ఆడ పిల్ల జడలాగి':

లోపలికి వెళ్లినకొద్దీ అనేక విచిత్రాలు కనిపించు

తూ వచ్చినై. ముఖ్యంగా బడి పిల్లలు కొంతమంది చేస్తోన్న అల్లరి చాలా హాస్య జనకంగా ఉంది, ముందు నడుస్తోన్న ఒక పురుషుని ఉత్తరీయపు కొంగూ, ఒక యువతి పైట కొంగూ ముడి పెడుతున్నాడు ఒక గుంటడు. పోతూ ఉన్న ఒక ఆడపిల్ల జడ లాగి, ఆ అమ్మాయి వెనక్కి తిరిగి చూచేలోగా, తా సామీ ఎరగనట్టు పక్కన్నే పోతుడితో ఎంత సేపటి నుంచో, ఏదో ముఖ్య విషయాన్ని గురించి మాటల ధోరణిలో ఉన్న కవళికల్ని ప్రదర్శిస్తున్నాడు ఒక పెద్దబ్బాయి. సందు దారికి నట్టడల్లా ఒక బడిపిల్లాయి చెవి లాగి రబ్బరు స్టాంపుకు, సిరా అంటించి రవికల మీదా, చొక్కాల మీదా, కొన్ని విపరీతార్థం గల మాటలను ముద్రించుతున్నాడు. ఇలా ఉంది కుర్రవాళ్ళ మధ్య తున్నాం.

"ఒళ్ళో ముడి కొడని వాలుజడ":

గుంపంతా ఒకసారి కలియ చూస్తే ముప్పాతిక భాగం స్త్రీ లోకమే కనిపిస్తారు.

పాపం! అవమానం అలాంటి వాళ్ళకి జరుగుతోంది. గృహద్వారం దాటి బైటకి రావలసిన అవసరం లేని కాంతలకు గుళ్ళో హరికథో, పురాణమో, ఉత్సవమో జరుగుతోందనే వార్త అప్పుడప్పుడు నా చెవిని బడుతుంది. బంధ విమోచనం పొందబోయే శైలిలకు వలె వాళ్ళ హృదయాల్లో ఆనందం తొణుకుతుంది. ఇంకేం? కనీసం నాలుగైదు గంటలు ముస్తాబుకోసం ప్రత్యేకించుకొని సమ్మోహనాస్త్రాలు లాగా తయారౌతారు. శయనాగారంలో భర్త దగ్గరకు వెళ్లేటప్పుడు గూడ సింగారింపు విషయంలో కొంత అశ్రద్ధ ఉండవచ్చునేమోగాని, ఇల్లి



బయలు దేరవలసి వస్తే మాత్రం స్త్రీలకు ఎక్కడా లేని కళాదృష్టి అబ్బుతుంది. గళ్ళ చీర కాదని పువ్వుల చీర, బర్కా ముడి కాదని వాలు జడ, కాసుల పేరు కాదని ఎసి గొలుసు, — ఇంతా తర్కం అయ్యే సరికి బ్రహ్మదేవుడు బహిర్భూమికి వెళ్లి వచ్చినంత కాలం పడుతుంది. అందుకనే ఆడవాళ్ళతో ప్రయాణం మహా కష్టం. సినీమాకు వెళ్లామంటే ఎప్పుడూ సకాలానికి అందుకో లేము - వాళ్ళతో ప్రయాణం పెట్టుకొన్నామంటే మన అదృష్టవశాత్తు రైలు బండి ఆలస్యమైతే తప్ప అందటం దుస్తరం.

"పొట్టి చేతుల జాకట్లు"

కాబట్టి గుడిలో పూజకైన మహిళా మణులు అనేక తరహాలుగా ముస్తాబై ఉన్నారని ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. కృష్ణుడితో రాసక్రీడ లాడిన గోపికలు, మహామునుల తపోభంగానికి కారణ భూతలైన ఊర్వశీ మేనకాది అప్సరః కాంతలు, నేటి ఆంధ్ర సినీమా లోకంలోని ఆ వాల్లుడులు అభినేత్రులు జ్ఞాపకం వచ్చే లాగున్నారు. ఆ పూల చెండ్లు — వాలె వాటు పై, భాగాన్ని కుంచించి వక్షస్థలపు ఔన్నత్యాన్ని ప్రస్ఫుటం చేస్తున్న ఆ పైట పిన్నులు - జబ్బల మెలుపు ప్రదర్శిస్తున్న ఆ పొట్టి చేతుల జాకెట్లు — అన్నీ పురుష హృదయాల పాలిట అయస్కాంతాలయి పోయినై. సామాన్యులైన యువకులు వెంట బడ్డారు. పవిత్రత, భగవద్భక్తి ఉజ్వలమై ఉండవలసిన దేవాలయంలో మోహావృష్టి వెలి గ్రక్కుతూన్న పురుషుల ముఖాలూ, స్త్రీలకు జరుగుతున్న అవమానాలు కనిపిస్తున్నై.

'స్త్రీల సౌందర్య ప్రియత్వం'

ఎవరిది తప్పు! స్త్రీలు అంత మధురంగా సింగారించు కోవటమూ అపరాధంగా ఎంచేవాళ్లూ సంకుచిత చిత్తులే అనాలి. కేవలం పురుషుని ఆకర్షించేందుకే వాళ్ళు అంతగా శృంగారించుకుంటారని చెప్పటానికి సాహసించలేము. అట్టి వారు కొంత మంది అల్ప సంఖ్యాకులు ఉండవచ్చు. వాళ్ల సంగతి అటుంచి సర్వసాధారణంగా ఆలోచిస్తే — స్త్రీలకు సౌందర్య ప్రియత్వం ఉగ్గు పాలతో వచ్చిన నైజగుణం..

గృహాలంకరణాలతో, ప్రాంగణములందు ప్రాతః కాలాన రచింపబడే ముగ్గులతో, ఆఖరుకు తమ కట్టుతో బొట్టుతో కూడ వాళ్ళ సౌందర్యోపాసన అభివ్యక్తమౌతూ ఉంటుంది.

"పుష్పాల్ని కోరే ప్రాణులు"

పుష్పాలంటే వాళ్ళకెంత ప్రేమో చూడండి. తండ్రిగాని, అన్నగాని, బజారుకు వెళుతున్నప్పుడు ఆడపిల్ల తరచుగా ఏమి కోరుతుంది? పుష్పాన్ని. ఆడపడుచులు బడికి పోతూ దారిలో ఏ పున్నాగ చెట్టో ఉంటే, అక్కడ పుష్పాలేరుకొంటూ తన్మయులై పోతారు. సౌకుమార్యానికీ, మార్దవమునకూ, పవిత్రతకూ, పరామోదకరమైన జీవితమునకూ తావలమైన సుమనోరాజిని శిరస్సుల దాల్చి మన్నించుతోన్న గుణవతులు స్త్రీలంటే! అట్టివాళ్ళను పురుషుడు తన క్షణిక — వ్యామోహా — దుశ్చేష్టితాలతో అవమానించడం మతనిదే తప్పు. తన మనస్సు చలించటానికి వాళ్ళ ఆకర్షకమైన సింగారింపే కారణంగా చెప్పేవాడు ఏమంత స్థిర చిత్తుడు? నవరసాల్లో అగ్రగణ్యమైన శృంగార రసానికి అధిష్ఠాన దేవత స్త్రీ అయినప్పుడు ఆమె సింగారించుకుంటుంది, తప్పులేదు. హావ భావ విలాస విభ్రమాలతో పురుషులను ఆకర్షించడమే ప్రధానోద్దేశంగా ఉండే స్త్రీలు కొంతమంది ఉండవచ్చును. కాని స్త్రీ జాతినంతా ఆ తరగతిలోనికి చేర్చడం పెద్ద పొరపాటు.

"బాలికల చిత్తముల్"

అసలు మన మగవాళ్ళకుం స్త్రీలంటే గౌరవాదరణలు లేవని చెప్పడం సత్యదూరమైన మాట కాదు. సుమతీ శతకంలో చిన్నప్పుడు "కొమలి నిజమునే, తెల్లని కాకులును లేవు తెలియుర.." అని చదువుకున్న పద్యం మొదలుకొని నైషధంలో "చెప్పెడిదేమి? బాలికల చిత్తములుం తరంగలోలముల్" అని గడ్డాలు, మీసాలు వచ్చాక చదువుకొన్న పద్యం వరకూ స్త్రీలయెడ మనలో సద్భావాన్ని మొల

కెత్తించే సారస్వతం చాలా కొద్ది. విక్రమార్క చరిత్ర ప్రారంభం చేసిన సంస్కృత విద్యార్థికి మొదటి సర్గలోనే "క్షణో నాస్తి, రహో నాస్తి, నాస్తి ప్రార్థయితా జనః, ఇదం నారద! నారీణాం పాతివ్రత్యాయ కల్పతే" అనే శ్లోకం తగులుతుంది. అంటే— "అవకాశమూ, రహస్య స్థలమూ, కోరే పురుషుడు, లేకపోవడము చేతనే స్త్రీలు పతివ్రతలనిపించుకొనగలుగుతారు." అని ఆ శ్లోకానికి భావం. ఆ మూడున్నూ సందర్భపడే పక్షంలో ఏ స్త్రీ కూడా పతివ్రతగా ఉండలేదు, అని తేలుతున్నది. ఇలాంటి శ్లోకం విద్యార్థి హృదయంలో పునాది రాయిగా ఉండిపోతుంది. పెద్దై పెరుగుతున్నకొద్దీ వాడు దానిపై స్త్రీని గురించి ఎలాంటి భావసౌధాన్ని కట్టగలుగుతాడో ఊహించుకోవచ్చు. "స్త్రీ బుద్ధిః ప్రళయాంతకః", "భార్యా రూపవతీ శత్రుః", "సుందరం పురుషం దృష్ట్వా యోనిర్ద్రవతి నారీణాం" ఇత్యాది అసంఖ్యాకమైన సామాన్యోక్తులు పురుషులకు స్త్రీ సౌశీల్యంలో ఏ మాత్రం నమ్మకం లేదనే చాటుతున్నై.

విద్యావంతుల జంతు దాహం


అదిగాక— లౌకికమైన ఆంగ్ల విద్యనభ్యసించడం చేతనో, లేక స్వబుద్ధి వికాసమో— కొందరు నవయువకులు విపరీతమైన జంతు దాహాన్ని ప్రబోధించుతోన్న సిద్ధాంతాలను నిర్వచించుచున్నారు. అవి అంటు జాడ్యాల వలె అవ్యాహతంగా వ్యాపించి పోయున్నై. లోకంలో ఉన్న స్త్రీలందరినీ ఒక్కొక్కరినే తను చూపున పొందుతూ పోవటమే ఆత్మ వికాసానికి ఏకైక మార్గమనీ— స్త్రీతో ఐక్యమైనప్పుడే కొత్త ప్రాణిని పుట్టించబోయేటప్పుడే సృష్టికి కలిగేటువంటి ఆనందం కలుగుతుందనీ— ఇలా ఉంటై వాళ్ళ ఉద్దేశాలు. స్వచ్ఛందంగా ప్రవహించవలసిన ప్రేమకు వివాహమనేది ఒక అవరోధమని వారు చెబుతారు. కాని సృష్టి చేయుగలంత శక్తిని కలిగి ఉన్న ఓజస్సును— ఎంతో విలువైన పదార్థంగా తెలుసుకొని, దాన్ని ఎంత జాగ్రత్తగా ఖర్చు చేసుకోవాలో గమనించాలి ఆ

పెట్టాలి. పురుషుడికి ప్రాణమైన ఆ ఓజస్సును తనలాంటి మరొక జంతువును సృష్టించేందుకు ఉపయోగించడంతో ఉన్న సంరంభ సమ్మేళనానందం కంటే— చక్కని కళా సృష్టికి గాని, మానవ సేవకు గాని, వినియోగించినప్పుడు, వేయి రెట్లు అధికమైన పవిత్ర — నిశ్చల — నిరంతరా మోదము కలుగుతుంది. పొట్ట దొక్కల కంటుకు పోయి, మోకాలు దిగని చింకి పాతల్లో దరిద్రు. కావడా పేటికపై ఉన్న నిర్భాగ్యుడికి కొంత సానుభూతిని చూపినప్పుడు కలిగే ఆనందం దయు ముప్పై మంది ముగ్ధలను కావలించుకొన్నా చేకూరదు.

"అందకత్తె వాలు చూపు"

ఇంతకూ మానవ జీవితంలో బ్రహ్మచర్యం విధిగా అనుష్ఠితము కాకుండా— ఉండుటమే పురుషులకు స్త్రీ అంటే దురభిప్రాయాలు కలగడానికి ముఖ్య కారణం. ఒక అందగత్తె వాలు చూపుకూ, ఒక విలాసిని హంస నడకకూ, ఒక చంద్రవదన

దూర తీరాలు... (చిత్రం: పూర్ణశ్రీ)



ముంగురుల నాట్యానికీ, ఒక సురదన మందహాసానికీ, ఒక నీలకైశిక వాల్జడ అందానికీ, ఒళ్లు మరుపు తగిలి, కామతాపము ప్రకోపించి, పౌరుషం నశించి, వాళ్ళకు దాస్యంచేసి, వాళ్ల పాదాల మీద నుదురలు మోపి, పెంపుడు కుక్కలై చివరకు ఎప్పుడో తమ్ము తాము తెలుసుకొని స్త్రీలు వట్టి మాయలాడులు, వంచకులు, శనగలు తింటూ ఉలవలు పెడతారు, అంటూ తాపలి కోపం వెళ్లగక్కుకుంటే ఏం లాభం? పురుషుడంటే ప్రేమ. స్త్రీ శక్తి. శక్తి ప్రేమను ఉద్ధరించింది. చివరకు శక్తి ప్రేమ

లో కీ నప్పై పోవాలి. మన యువకులు ఫొటోగ్రఫీ, సైన్సులతోపాటు, నైతిక విజ్ఞానం కూడా పొందటాల్లో నేర్చుకోవాలి. "ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ సంపత్తు తాండవిస్తుంది." అనే సూక్తిలోని సత్యాన్ని చూడాలి...

ఇలాగ ఒక చాలా, మాలో తెలిని ఆలోచనల్లో నడుస్తున్నాను. మిత్రుల వెంట ఆ జన సమ్మర్దంలో. ఇంతలో ఒక తమాషా జరిగి, నా మనస్సు అటు ఆకర్షింపబడినందు వలన ఆ ఆలోచనలకు ఆశ్వాసాంతమయింది.

"పొంగి వచ్చిన వెర్రి ఆవేశం"

పిలక శాస్త్రి— జన సమూహాన్ని చూచినప్పుడు ఉద్భవించిన వెర్రి ఆవేశం క్షణ క్షణానికి శత గుణాధిక మౌతూ ఉంటే లోపల అణచి పెట్టుకోలేక పోయినాడు. అది కొంతవరకు బైటకి పొంగి ప్రవహింపక తప్పింది కాదు. ఆతనికి ముందుగా ఒక దాక్షిణాత్యుడు బాగా పెంచిన బొజ్జతో జనాన్ని తోసుకుంటూ, తోవచేసుకొని, నెమ్మదిగా వెళుతున్నాడు. వెనక నుంచి చూస్తే ఒక పెద్ద కోడి గుడ్డు ఆకారంలో ఉన్నాడు మనిషి. నడినెత్తిన పిడికెడంత జుట్టు ఆకాశం వైపు పైకి సూటిగా చూస్తోంది. అంతవరకు ఏ అంత్యార వెళ్లి కాఫీ హోటల్ పెట్టని జోళ్ళమ్మె నా ఉండేమో వెళదాం అన్నంత ఆప్తయంగా, చూస్తో లేక పోవడం చేత— ఎంతో కష్టానికైనా ఆగగలంత శరీరపు గట్టితనం, సాంబారు భోజనం వలన అబ్బిన ముసుపూ స్పష్టంగా ప్రస్ఫుటమౌతున్నాయి. ఆ పెద్ద మనిషిని చూసినప్పుడు పిలక శాస్త్రి చిలిపితనంగా

"మొద్దు కరి పిల్ల, పోరున మేక పిల్ల
పోరు బోలు తనంబున పంది పిల్ల,
ఖిల్ల పనులకు చెరుపంగ పిల్లి పిల్ల,
అందమున కోతి పిల్ల యూ అరవ పిల్ల

అనే పద్యాన్ని ఆయన చెప్పిన్ని ఆకర్షించేటంత బిగ్గరగా, రాగయుక్తంగా చదివి, ఒక మహా వీర కార్యం చేసిన వాడువలె భావించుకొని, ఆయనకు మా అభినందన విలోకనాల కోసం మా వైపు తిరిగి చూచాడు చిరునవ్వుతో.

"గండు ముఖం మీద కోప చిహ్నాలు"

ఆ తమిళ దేశస్థుడికి బాగా కోపం వచ్చేసింది. ఒళ్ళు తెలీకుండా అయి పోయాడు. ఘట్టం [illegible]నడం

మిగతా 79వ పేజీలో



యాక్సిడెంట్

— గూడపాటి బాబూరావు

ఒరే! రామ్మూర్తీ! నమస్కారం రా!.....అన్నట్లు ఈ మహానుభావుడెవరూ?.... ఆహా! భలే అందంగా ఉన్నాడే!.... అదేమిటి ఏదో పనిగా అటు చూస్తున్నారు?... ఓహో! అమ్మాయిలొస్తున్నారా? చూడండి! బాగా చూడండి! వద్దు... చూడకండి!... మీకు తెలియదూ? అందమైన అమ్మాయిల్ని నమ్మకూడదనీ... అంటూ ఏకధాటిగా ప్రవాహంలా, మాట్లాడుతున్నాడీ యువకుడు, భగ్న ప్రేమికుడు!...

విరిగిన హృదయంతో నలిగిన మనస్సుతో, ఆరిపోని అభిమానంతో, పేలుకుపోయిన ప్రేమతో, పిచ్చెక్కిన మత్తుతో, సు... అతిషైన హృదయంతో, మైమరచి తూగుతున్నాడా యువకుడు, భగ్న ప్రేమికుడు అతను భాస్కర్.

"ఇంద్రాణి ఇక్కడికొస్తుందట..! నీకు తెలీదూ? అవున్లే! నేను చెప్పందే నీకెలా తెలుస్తుంది. చూడు, ఇదే ఉత్తరం," అంటూ ఒక ఉత్తరం చూపించబోయి ఆగిపోయాడు భాస...

"సారీ! ఇంద్రాణి తన ఉత్తరాలు ఎవరికీ చూపించ వద్దంది, అసలు ఇంద్రాణి నన్ను పెళ్లి చేసుకో నంటున్నారు అంటే, ఇది నేను నమ్మడం లేదురా! నువ్వయినా నిజం చెప్పరా రామ్మూర్తీ!" అంటూ అనే తను గాలు కుల్పింటు నట్లు పిచ్చిగా మాట్లాడు తున్నాడు భాస్కర్.

"ఎవరన్నారు? ఇంద్రాణి తప్పకుండా నిన్నే పెళ్లి చేసుకుంటుంది" జవాబిచ్చాడు రామ్మూర్తి అతన్ని ఓదారుస్తూ.

"ఛవే! ఇంద్రాణి నన్ను మోసం చేయలేదురా?... నో.... చేసింది. నన్ను తిరస్కరించింది. నేను ఆమెనెంతగా ప్రేమించానో తెలుసా! కానీ అది నన్ను ప్రేమించినట్లు నటించి, చివరకు నన్ను చేసుకోనని కాలేజి నుండి వెళ్లిపోయింది. నేను హాస్పిటల్లో ఉండగా, చూడ డానికి కూడ రాలేదు. నిజమేరా! ఇంద్రాణి నన్ను మోసం చేసింది.... పోనీలే; ఆమె పైనా తనోసం, సుఖంగా ఉంటే నాకంతే చాలు..... నో.... నో.... సుఖంగా వుండాలా....! లేదు; నాకు సుఖం లేకుండా చేసింది. ఆమె మాత్రం ఎందుకు సుఖపడాలి.... కన్పించనీ చంపేస్తాను... లేదు... నాకా వెదుక్కుంటూ వెళ్తాను... వస్తున్నా ఉండు... ఇదిగో ఇంద్రాణీ.... వస్తున్నా ఉండు....."

గుక్క తిప్పుకోకుండా పిచ్చిగా మాట్లాడేసి, పరుగెత్తుకుంటూ వెళ్లిపోయాడు భాస్కర్.

భాస్కర్ వెళ్లిన వైపే ఆశ్చర్యంగా చూస్తూ, అతని ఆవేదనకు చలించి చేష్టలుడిగిన వాడై నిలబడిపోయాడు, కిరణ్.

కిరణ్ ప్రాక్టికల్ ఎగ్జామినర్ గా ఆ కాలేజీ కి వచ్చాడు. రామ్మూర్తి ఆ ఊరి కాలేజి లోనే ఫిజిక్స్ లెక్చరర్ గా ఉంటున్నాడు. ఆ సంవత్సరం రామ్మూర్తి ఇంటర్నల్ ఎగ్జామినర్ కాగా, కిరణ్ ఎక్స్టర్నల్ ఎగ్జామినర్. కిరణ్ ఆ ఊరికి రావడం ఇదే ప్రథమం. రామ్మూర్తి ఆ ఊరి వాడే కావడం వల్ల కిరణ్ కి తన ఇంట్లోనే బస ఏర్పాటు చేశాడు.

"కిరణ్ గారూ! ఏమిటలా చూస్తున్నారు.?" అన్నాడు రామ్మూర్తి అచేతనంగా నిలబడ్డ కిరణ్ ని చూస్తూ.

"ఏం లేదు! అతని పరిస్థితి....."

"అలా అయినందుకు మేమూ చాలా బాధ పడుతుంటాము." అన్నాడు బాధగా.

'ఇంతగా ప్రేమించినా ఆ అమ్మాయి ఇతన్ని ఎందుకు తిరస్కరించి వుంటుందంటారు?' అన్నాడే కిరణ్ అతని జీవిత చరిత్ర మీద ఇంట్రెస్ట్ కనబరుస్తూ..

"ఏమోనండి! ఆవిడొక గర్వి. దానికి తోడు ఆమె అందం ఆమెపై జ్ఞానికి తోడయింది. అతిశయం ఎక్కువని చాలా మంది అంటూంటే వాళ్ళు. మొదట వాళ్ళిద్దరూ పెళ్ళి చేసుకోవడానికి నిశ్చయించుకున్నారని విని చాలా సంతోషించాం. కానీ ఇంతలో ఆమె తిరస్కరించడం, వీడికిలా పిచ్చెక్కడం అంతా కాకతాళీయంగా జరిగిపోయినాయి...." రామశాస్త్రి గొంతు దుఃఖంతో నిండిపోయింది.

"నాకు ఇవన్నీ గురించి తెలుసుకోవాలని ఉంది. కాస్త వివరంగా చెప్తారా...!"

"తప్పకుండా చెప్తాను. అతని పరిస్థితి అని చూస్తే ఎవరైనా సానుభూతిని చూపక మానరు". అని చెప్పడం మొదలు పెట్టాడు రామశాస్త్రి.

"భాస్కర్ ఇంటికి పెద్దకొడుకు. కాస్త ఉన్నవాళ్ళే. చదువులో తెలివిగలవాడు. మేమిద్దరం చిన్నప్పట్నుంచీ, మాస్టర్ డిగ్రీ వరకు కలిసే చదువుకొన్నాం. ప్రాణానికి ప్రాణంగా మెలిగే వాళ్ళం. ఇద్దరం ఒకే సారి ఈ కాలేజీలో ఎపాయింట్ అయ్యాం. భాస్కర్ది జువాలజీ డిపార్ట్మెంట్. మేము కాలేజీ లెక్చరర్స్‌గా చాలా సంతోషంగా గడిపాం. అందులోనూ మేం చదివింది ఈ కాలేజీయే కదా! ఒకనిండు సంవత్సరం కాలగర్భంలో కలిసిపోయింది. భాస్కర్ సహృదయుడు. ఆడపిల్లలంటే అతనికి తగని భయం. సినిమాలు చూడడం, సిగరెట్లు తాగడం ఇలాంటి అలవాట్లు అతనికి లేవు.

మా రెండో సంవత్సరం కోసం కాలేజీ రీ-ఓపెన్ అయింది. మా కాలేజీకి మరి … దరు లెక్చరర్లు కావాలని ప్రకటించారు. ఇ … దొరికి జువాలజీ డిపార్ట్మెంటుకి అప … యింటే అయ్యింది. ఆడవాళ్ళు ఓ పార్ట్మెంట్‌కి రావడం హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ కి ఇష్టం లేదు. అయినా కాలేజ్ కమిటీ వారిని ఏమీ చేయలేక పోయాడు. ఇంక మా భాస్కర్ పని సరే సరి. ఇంద్రాణి చాలా అందమైందని మొదట చెప్పాను గదా! విశాల నేత్రాలు... పొడపైన వంకీలు తిరిగిన నీలి కురులు ..... పసిమి బంగారు ఛాయ.... ఆమెను చూడగానే ఎవరైనా ఆ అందానికి లొంగిపోతారు.

ఆమె కాలేజీలో చేరి నెలలు వచ్చినా, భాస్కర్ మాత్రం ఆమెతో పరి … చయం పెంచుకోలేదు. ఆమె మాత్రం మా వాడిని కళ్ళతో కవ్విస్తుండేది. అవన్నీ చూసి నవ్వుతూ ఉండేది. మొదట్లో మా వాడు కాస్త సందిగ్ధంలో పడిన, ఆమె అందం పట్ల ఒక నిర్ణయానికి రాలేక పోయాడు. ఇంతలో వాళ్ళ చెప్పే క్లాసుల టైం టేబుల్ తో మార్పులొచ్చాయి. ఇంతకు ముందు భాస్క

చెప్పిన సిలబస్ ఇంద్రాణి చెప్పుకుని వచ్చింది. మామూలు ప్రకారం ఆరోజు ఇంద్రాణి పాఠం చెప్తోంది.

"క్లామిడో మోనాస్ ఏక కణ జీవి. ఇది పత్రహరితాన్ని కలిగి ఉండి ఆహారాన్ని స్వయంగా తయారు చేసుకోగలదు. ఇది దారము వంటి సన్నని ఫ్లాజెల్లానొకదాని కలిగి యుండి దాని సహాయంతో నీటిలో ఈదుతుంటుంది. ఆహారాన్ని స్వయంగా తయారు చేసుకోవడం మొక్కల లక్షణం. ఫ్లాజెల్లాను కలిగియుండి, చలించుట జంతువుల లక్షణం. దీనిని మొదట జంతువుల క్రింద వర్గీకరించారు. గాని, మొక్కల్లోకి వర్గీకరించ లేదు. కాలక్రమంగా శాస్త్రజ్ఞులు క్లామిడో మోనస్ ని, మొక్కల జాతితో వర్గీకరించడం జరిగింది. ఇలాంటివే మరికొన్ని ఏకకణ జీవులున్నాయి...." అని పాఠం చెప్తోంది. మధ్యలో ఒక అబ్బాయి నిలబడి,...

'ఎక్స్ క్యూజ్ మి మేడమ్' అన్నాడు.

"డూ యూ వాంట్ ఎనీ ఫర్దర్ ఎక్స్ప్లతి [illegible] ఎక్స్ప్లనేషన్" ఇంద్రాణి అడిగింది.

'నో మేడమ్. ఐ వాంట్ టు క్లెరిఫై డౌట్, ఇఫ్ యు పర్మిట్స్' అని వినయంగా అడిగాడతను.

"ఆల్ రైట్. వాట్ ఈజ్ యువర్ డౌట్"

క్లామిడో మోనాస్ ని మొక్కలతో గాని, జంతువులతో గాని ఇంకా వర్గీకరించ లేదని భాస్కర్ మాస్టర్ చెప్పారండి. మరి మీరేమో క్లామిడో మోనాస్ ని మొక్కల్లోకి వర్గీకరించారని చెప్పారు. ఏది కరెక్ట్" ఆ అబ్బాయి తన కున్న సందేహాన్ని వ్యక్త పరిచాడు.

"వాట్ ఐ ఎక్స్ప్లెయిన్డ్ ప్రీవియస్లీ ఈజ్ కరెక్ట్" అని కచ్చితంగా చెప్పింది ఇంద్రాణి.

ఈ విషయమై క్లాసులో పెద్ద వివాదమే బయలు దేరింది. ఆరోజు భాస్కర్ ఆ క్లాసుకి వెళ్లడం జరిగింది. స్టూడెంట్స్ క్లామిడో మోనాస్ ని గురించి అడిగారు. భాస్కర్ ఆ విషయమై, తనింత వరకు చెప్పిన ఉద్దేశాలనే చెప్పి వాళ్లని సంతృప్తి పరిచాడు. ఇంతలో మరో విద్యార్థి ఇంద్రాణి గారు క్లామిడో మోనాస్ గురించి చెప్పిన విషయాలు చెప్పాడు. భాస్కర్ ఆ రోజు ఆ క్లాస్ లో చాలా విసుగెత్తి పోయాడు. ఆ కోపం మీద పరధ్యాన్నంలో ఆమె పేరు తెలియదని అన్నాడు.

ఈ విషయం ఇంద్రాణికి కొంత మంది విద్యార్థుల ద్వారా తెలిసింది. ఆమె కోపానికి అంతు లేదు. అసలు భాస్క

రికు ఆడవాళ్ళంటే భయం. ఆరోజు సాయంత్రం కాలేజీ అయిన తరువాత ఇంద్రాణి భాస్కర్ మీద దాడి డిక్లేర్ చేసింది.

సాయంత్రం కాలేజీ వదలింతర్వాత, భాస్కర్ వెళ్ళి పోబోయున్న సమయంలో ఇంద్రాణి అక్కడకు వచ్చింది.

వెళ్ళబోతున్న భాస్కర్ ఇంద్రాణి పిలుపు విని ఆగి పోయాడు.

"మీతో రెండుమాటలు మాట్లాడాలి ఇలా వస్తారా'?" కొంచెం కటువుగా పిలిచింది ఇంద్రాణి. తడబడుతున్న అడుగులతో తడారి పోయిన గొంతుకతో వెనక్కి వచ్చాడు భాస్కర్.

"మీరు ఈరోజు జూనియర్ బై.పి.సి క్లాసులో ఏం చెప్పారు!" గద్దించి అడిగింది ఇంద్రాణి. భాస్కర్ తెల్లబోయాడు.

'పాఠం చెప్పాను' తడుముకొనకుండా, తడబడుతూ చెప్పాడు.

"కాదు. నా మీద చాడీలు చెప్పావు." హెచ్చిన ఆమె కంఠ ధ్వనికి లాంజ్ రీసౌండ్ నిచ్చింది.

'నేనా' ఆశ్చర్యంగా అడిగాడు భాస్కర్.

'అవును. నాకేమీ తెలియదని, ఆ క్లాసులో చెప్పలేదూ"


'అదే! నా ఉద్దేశం...' నీళ్ళు నములుతూ, ఇంకా ఆపైన సమాధానం చెప్పలేక ఆగి పోయాడు.

"ఏమైన కానియ్యండి!... అలా చెప్పడం ఏమంత మర్యాదగా వుండదు. మీరు పైకి అంత నంగనాచిలా కనపడుతూ లోపల ఇంత కుళ్ళు దాచుకున్నారని నేను ఊహించలేదు. ఛీ! మీలాంటి వాళ్ళని చూస్తేనే నాకు వళ్ళు మంట. సబ్జెక్టు మీకు మాత్రమే కాదు, నాకు తెలుసు. నేనూ మీలాగే మాస్టర్ డిగ్రీ తీసుకున్నాను. అలా నామీద పిల్లలకి చెప్పి అభిమానం సంపాదించాలని చూస్తున్నారు కాబోలు, ఏమైనా గాని, కాస్త ఇంగితజ్ఞానం తెలుసుకొని బిహేవ్ అవ్వండి. బి ఇన్ లిమిట్" అదిటూ ఆవేశంతో ఊగి పోతూ ఇంద్రాణి మళ్ళీ మాటకు అవకాశమివ్వకుండా, అక్కడ నుండి వెళ్ళి పోయింది.

భాస్కర్ కు తల తిరిగింది. అభిమానం దెబ్బతింది. ఎవరన్నా విన్నారేమోనని, అటూ ఇటూ చూశాడు. అటెండర్లు అతన్ని చూసి వాళ్ళలో వాళ్ళు నవ్వుకొంటున్నారు. అవమానంతో కృంగి పోయాడు. ఈ సంఘటన కుట్టిమిడతలాగా అతని మనసుని, హృదయాన్ని కలచి వేసింది.

మర్నాడు భాస్కర్ కాలేజీకి శెలవు పెట్టాడు. జ్వరం కూడా వచ్చింది. అలాగే ఒక వారం గడిచింది.

ఇంద్రాణి కి ఈ విషయం తెలిసిన తరువాత వెంటనే ఏమీ అనుకోక పోయినా, తరువాత నొచ్చుకొంది.


కొత్త సైకిల్ కొన్నానురా...! నాలుగు వందలు
తొంభై అయింది.... ఇంకా
STOP

అనంతరయు రుసుగా ప్రవర్తించినందు వలననే, భాస్కర్ కు జ్వరం వచ్చింది అని అనుకొని, భాస్కర్ ను పలకరించాందుకు వాళ్ళ ఇంటికి వెళ్ళింది...

'మీరా! రండి ఇలా కూర్చోండి' అంటూ లేవబోయాడు భాస్కర్. ఆమె వస్తుందని కలలో కూడ ఊహించలేదు.

"పర్వాలేదు, మీరు పడుకోండి" అంది ఇంద్రాణి.

'కాలేజీ ఎలా జరుగుతోంది'

"బాగానే వుంది"

'అలా ఉన్నారేం'

"మీకంటే బాగానే ఉన్నాను"

'కాదు'

"భాస్కర్ గారూ! నేను మిమ్మల్ని క్షమాపణ కోరుకోవాలని వచ్చాను."

'దేనికి క్షమాపణ'?

"నేను ఆరోజు రూడ్ గా మాట్లాడడం, తత్ఫలితంగా మీకు అనారోగ్యం కలగడం నాకు బాధను కల్గించాయి."

'జరిగిందేదో జరిగింది, నన్నర్థం చేసుకున్నారు. అంతేచాలు'.

ఇలా రాజీ కుదిరింది వాళ్ళిద్దరికీ, భాస్కర్ త్వరగానే కోలుకున్నాడు. వారి స్నేహం క్రమంగా చిక్కనై, చక్కని ప్రణయంగా మారింది. కొత్త చిగురులు తొడిగి, మొగ్గలు తొడిగి, పూలు పూశాయి, వారి హృదయాలు. భాస్కర్ తలిదండ్రులు ఇంద్రాణిని, కోడలుగా అంగీకరించారు.

వేసవి శలవలు వచ్చాయి. ఇంద్రాణికి బదులు ఆమె రాజీనామా పత్రం మరుసంవత్సరానికల్లా వచ్చింది కాలేజికి. ఇది తెలుసుకొని కృంగిపోయాడు భాస్కర్. ఆ కారణం తెలుసుకొందామని, ఇంద్రాణి వాళ్ళ ఊరు వెళ్ళాడు.

"నేనేం చెయ్యను భాస్కర్! మా వాళ్ళు మాట ఇచ్చారు."

'కానీ, నువ్వు నాకు మాటిచ్చావు'

"నిజమే! మరి పెద్దవారిని కాదనడం ఎల

'ఆ మాత్రానికే నాతో ఎందుకు ప్రవేశించావు?', అన్నీ తెలిసి ఇలా ఎందుకు సిద్ధపడ్డావు'

"పెద్దవారిని ఎదిరించే శక్తి లేక.."

'ప్రేమించిన వారిని త్యజిస్తున్నావా!

"నన్ను క్షమించు భాస్కర్"

'క్షమించుకొన్నంత మాత్రాన మనసులు మార్చుకొన గలమా?'

"ప్రయత్నించాలి"

'హుఁ! నువ్వేనా ఆ మాట అంటున్న

"చెప్పానుగా, మనసు మార్చుకొనక తప్పదని"

'అయితే ఈ పెళ్ళి నీ ఇష్టప్రకారమే జరుగుతున్నదన్నమాట'!

ఇంద్రాణి ఎదురు జవాబులు లేచిపోయాడు భాస్కర్.

"అవును!"

'ఇంద్రాణీ' దాదాపు బిగ్గరగా అరిచాడు భాస్కర్ ఆవేశంతో.

"ఎందుకిలా అడుస్తావు? యు
ళ్లో చెప్తున్నాను, ఈ పెళ్లి నాయిష్టం
ప్రకారమే జరుగుతున్నదని"

'ఛీ! వంచకీ! ప్రేమంటూ
మొదలుపెట్టావు, అసలు ప్రేమంటే
ఏమిటో నీకు తెలుసా? బట్టలు మా
ర్చినట్లు మనసుల్ని మార్చుకోవడం,
కాదు. అవసరానికనుగుణంగా ప్రేమిం
చేది ప్రేమ కాదు. మోహమాంటం
కోసం ప్రేమించేది ప్రేమకాదు స్వార్థం.
జీవితంలో కోరుకున్న వ్యక్తితో కల
సి, సంతోషంగా కాపురం చెయ్యడం ఎం
తో పవిత్రమో తెలుసా? చదువుకు
న్నంత మాత్రాన చాలదు, సంస్కారం
ఉండాలి." అన్నాడు భాస్కర్. పాలవంటి
అతని హృదయం ఆ చిన్న సంఘటన
తో విరిగిపోయింది. లోకమంతా అతని
కి నరరూప రాక్షసుల్లా కనిపించసా
గారు. అతని కాళ్ల క్రింద భూమి కదు
లుతున్నట్లు ఫీలయ్యాడప్పుడు.

"ఆహా! ప్రేమాయణం బాగా వం
టపట్టించుకున్న మాట. యిప్పటికి భాస్కర్!
నేను చెప్పేది కాస్త జాగ్రత్తగా విను. ప్రే
మించానంటూ ముక్కుమూసుకొని ఇం
ట్లో కూర్చోవడం తప్ప యింకేమి చేత
గాదు నీకు. ఒక సరదాలేదు, షికార్లు
లేవు. నీలాంటి వాణ్ణి పెళ్లి చేసుకు
ని ఎలా బ్రతకడం" యనసులోని స్వా
ర్థాన్ని బైటపెట్టింది ఇంద్రాణి.

'ఇదన్న మాట నీ ప్రేమ రహస్యం
సరే! అదే నీ అభిప్రాయం అయితే,
జీవితంలో ఇంక నువ్వు సుఖపడవు. కా
ఒకటి గుర్తుంచుకో, ఒకర్ని ప్రేమించి, కా
న్న వాళ్లెవరూ సుఖపడరు. అయినా నే
ను నిన్ను ప్రేమించాను కాబట్టి, నువ్వు న
మోసం చేసినా, నీ సుఖం కోరుకుంటు
న్నాను. వెళ్తున్నాను'. భాస్కర్ వెనక్కి చూ
డకుండా వెళ్లిపోయాడు. ఇంద్రాణి పె
దవి విరిచింది. నిర్లిప్తంగా నిలబడింది

* * *

ఇంద్రాణి చెలువల్లీ, వాళ్ల అత్త
గారింటికి వెళ్లింది. అక్క, బావ ఇద్దరూ
డాక్టర్లే! వాళ్ల ఇంటి ప్రక్కనే మరో
డాక్టర్ గారుంటున్నారు. ఆ డాక్టర్ కి
అందగాడైన తమ్ముడు, నవనాగరికు
లెక్చరర్. అతనితో పరిచయం
ప్రణయాలు, పెళ్లి ఏర్పాట్లు, భాస్కర్
నుండి తప్పించుకొనడం కోసం రాజీ
నామా అన్నీ ఒక నెల రోజుల్లో జరి
గిపోయినాయి.

భాస్కర్, శారీరకంగా, మాన
సికంగా రోజు రోజుకి క్రుంగిపోసాగాడు
మనస్సు పూర్తిగా చెడిపోయింది. వెర్రి
గా మాట్లాడడం, పిచ్చిగా చూడడం, కొం
పు నవ్వడం, ఏడవడం, ఇంతలోనే
కోపం తెచ్చుకోవడం, ఇలా మాన
సికంగా బలహీనుడవటంతో, ప్రిన్సి
పాల్ అతన్ని ఉద్యోగం నుండి తీసి
వేశారు. రానురాను బాగా పిచ్చి ముదిరింది.

ప్రేమయాత్ర


రాత్రి-శ్యామ

మూలం: రవీంద్రుడు

ప్రియ మిత్రమా!
నిర్ఘోషలతో
నిర్ఘాతాలు
పడుతున్న
ఈ నిబిడాంధకారంలో,
ఎటుకోయీ
నీ ప్రేమయాత్ర?

నిట్టూర్పులు విడుస్తూ
నిరాశలావున్న
ఈ నభము
క్రింద నుండే పోవుచూ
నీవు చేయుచున్న సవ్వడి
నేను నిద్రలో
హృదయ కవాటం తెరచి
నిమీల నేత్రుడనై నిరీక్షిస్తున్నాను.
అయినా అంతు చిక్కలేదు
ఎటుకోయీ నీప్రేమ యాత్ర?

ఏ తమముల
నిర్ఝరిణిల నుండి
ఏ నిశ్శబ్దమైన కారడవుల నుండి
ఏ చిక్కనైన చీకటి నుండి
అంతు తెలియని
అగాథాలు బడి
పరుగెడుతున్నావు?
ప్రియ మిత్రమా!
ఎటుకోయీ
నీ ప్రేమయాత్ర?



Page Missing.

ఆలోగా రిజల్ట్సు వచ్చాయి. అందరూ పాసైనారు. రవికి ఫస్ట్ క్లాస్ వొచ్చింది. రాధ ఈ విషయం తెలియచేయటానికి మాధవి వాళ్ళ ఇంటికి వెళ్ళింది. ఇంట్లో అంతా సంతోషించారు. రాధ కళ్ళు మాధవ్ కోసం గాలించాయి. కాని మాధవ్ జాడే అగుపడలేదు. చాలాసేపు ఓపిక పట్టింది. తన బావ ఎందుకు మారిపోయాడు. నేను ఏ పాపం చేశానని, తనకీ శిక్ష; ఎన్నాళ్ళని ఈ ఎడ బంధం. బావ తన్నపార్థం చేసుకోలేదు కదా? అయినా ఈ మగ వాళ్ళంతా ఎప్పుడూ ఇంతే! మరీ సున్నిత హృదయులు. ఇట్టే వస్తుంది కోపం, మళ్ళీ ఎవరూ ఓదార్చకుండానే దానంతట దే పోతుంది.

ఒక సారి ఆమె ఆలోచనలు, చిన్నతనం రోజుల మీదికి పోయాయి. తనూ, తన బావల మధుర స్నేహను బంధం, ఆమె మస్తిష్కంలో మెదలసాగింది..! బావ తన ఆరాధ్య దైవం. జీవితంలో ఆమె కోరుకునేది అతని సాహచర్యమే!

మాధవ్ సినిమా నుంచి వచ్చేసరికి పది గంటలు కావస్తోంది. ఇంట్లో అంతా నిద్రలోకి ఒరిగి పోయారు. బావను గూర్చిన ఆలోచనలతో శాంతి, ఉక్కిరి బిక్కిరై పోసాగింది.

మాధవ్ తన రూములోకి వెళ్ళి డ్రెస్ ఛేంజి చేసుకుంటున్నాడు. 'అంతా నిద్రలో మునిగి పోవడం వలన రాత్రే తెచ్చి, వడ్డించమంటారా బావా' అని అడిగింది సౌమ్యంగా. 'ఆ' అని తనపనిలో నిమగ్నమైనాడు మాధవ్. ఆమె వచ్చిందన్న సంతోషంగాని, ఒంటరిగా కలిసికొనే సమయం వచ్చిందన్న ఆలోచన, ఆనందం అతని మనసులో ఉన్నట్లు రాధకనిపించలేదు. బావ ఇలా ఎందుకు మారిపోయాడు. బహుశః రమేష్ లాగా తన చనువును చూసి అపార్థం చేసుకొని వుంటాడు. ఈ కిటుకే ఇక్కడకు తేవడం, ఒక విధంగా మంచే జరగవచ్చు. ఆలోచనలకు స్వస్తి చెప్పి వడ్డించడం ప్రారంభించింది. భోజనం చేసినంత సేపూ ముభావంగానే ఉన్నాడు.

నటి తీసుకొని వెళ్ళింది రాధ.

'స్నేహితులంతా కులాసాగానే ఉన్నారా?' ఉన్నాడు మధనలో. ఆ మాట ఆమె గుండెల్లో బాకులా నాటుకుపోయింది. అయితే తను అనుమానించినట్లు నిజమే నన్నమాట. ఈ ఆలోచన రాగానే వళ్ళు జలదరించిందామెకు. ప్రపంచమంతా శూన్యంలాగా తోచిందా పరిస్థితుల్లో. ఏది ఏమైనా సరే ఈ రోజు బావని ఏ సంగతో తేల్చి చెప్పెయ్యమని అడగటానికే నిశ్చయించుకొంది.

'బావా! నాకు అసలు విషయం చెప్పకుండా ఎన్నాళ్ళిలా తప్పించుకొంటావని అడుగుతారు? నేను మిమ్మల్ని ఈ విషయం గురించి అడుగుదామనే ఇక్కడకు వచ్చాను. మీరిలా మౌనంగా ఉండి, [redacted] నన్ను బాధించకండి. ఏంచేసినా నన్ను మీరు, నా మూలాన బాధ పడకు కానీ, ఇలా మాట్లాడకుండా వుండి నన్ను శిక్షిస్తున్నారు. దయచేసి, నా నేనైనా తప్పుచేస్తే నను క్షమించండి." ప్రాణం ఆగని కన్నీటిని ఆపుకోవడానికి ప్రయత్నిస్తూ, వెక్కి వెక్కి ఏడ్వసాగింది.

మాధవ్ ఏమీ మాట్లాడలేదు. జాలి, దయ, ఆవేశం, ఆవేదన, అన్నీ ఒక్కసారిగా అతన్ని ఆవహించాయి.

"రమేష్ ప్రత్యక్షన మీరు నన్ను అపార్థం చేసుకోవడానికి అవకాశం ఉంటుంది; స్నేహితుడిగా నటిస్తూ ఆ రమేష్ పొరపాటు పడినా, మిమ్మల్ని మోసం చేసే ధైర్యం, సాహసం, అసలా ఆలోచనా నాక్కలిగాయని, మీరెలా అనుకున్నారు బావా?" అంటూ బ్యాగ్ లోనుంచి ఒక ఉత్తరం తీసి ఇచ్చింది.

'ప్రియమైన సోదరికి,

మీ అన్న దీవించి వ్రాయునది. మీరు నన్ను క్షమిస్తారన్న ఆశతోనే ఈ ఉత్తరం వ్రాయడానికి ధైర్యం చేస్తున్నాను. నేను మీతో చాలా అసభ్యంగా ప్రవర్తించి ఉంటాను. మీరెంత సహృదయంతో మాట్లాడినా, దాన్ని గ్రహించుకోలేక పోయిన మూర్ఖుణ్ణి. స్త్రీ పురుష స్నేహం అన్న పదానికి అర్థం తెలుసుకోకుండా ప్రవర్తించాను. నిర్మలమైన మీ మనస్సుని గాయపరచి ఉంటాను. అందుకే నన్ను క్షమించమని ప్రార్థిస్తున్నాను.

నన్ను కూడా రవిలాగానే ఒక సోదరుడిగా భావించుకొని జవాబు వ్రాస్తారనుకుంటాను.

మీకు ఒక బావ ఉన్నారని, అతనితో మీ వివాహం జరగనున్నదని రవి వ్రాశాడు. నా పశ్చాత్తాపానికి అది కొంత కారణం. అవును. మీ వివాహానికి తప్పక వస్తాను.

మన్నిస్తారనే ఆశతో

మీ

'సోదరుడు రమేష్.

ఉత్తరం చదివి తనపొరపాటుకు చింతించాడు మాధవ్. ఆ సమయంలో మాట్లాడటానికి అతని గొంతు పెగల్లేదు. ఆనందాశ్రువులు రాలసాగాయి. రాధ తనను తన్ను ఆనందం లోన్ని నిలవనియ్యలేదు.

ప్రయత్నిస్తుంటాం లాం ఆమెను పట్టుకు పోయిందు. రెండు నిముషాలు ఆగకుండా వాతావరణం వేడి వాయువులతో నిండిపోయింది. గది దేవతలు వినిపిస్తున్న కిలుకిలుల్లా ధ్వని ఎందుకో అసవాయిం గా ఆగి పోయింది.

కాలచక్రం గిర్రున తిరిగి పోయింది. రాధ మాధవుల వివాహం వైభవోపేతంగా జరిగింది. జగన్నాథ వు గారు కట్టించిన ఆఫీసర్స్ ఇంట్లో వా విశ్రాంతి తీసుకొంటున్నారు. రవి, ఎక్సైట్ వ్యవహారాలు చూసుకొంటున్నారు.

* * *

శాంతి ఒక్కటే పార్టీకి రాధన్ని రవిని ఆహ్వానించింది. మాధవి ఉద్యోగ విషయం మీద క్యాంప్ కు వెళ్ళాడు అందువల్ల ఉదయమే బయలుదేరి వెళ్ళా రద్దరూ శాంతి వాళ్ళింటికి. రవి ఒకా దృష్టి ఉంగరం తీసుకున్నాడు ప్రజెంటేషన్ కి.

శాంతి రాధ కోసం ఎదురు చూస్తోంది. కారు హారన్ వినపడి బయటకు వచ్చి, రవి, రాధలను ఆహ్వానించింది. వాళ్ళను హాల్లో కూర్చోబెట్టి కాఫీ టిఫిన్ కోసం లోపలికి వెళ్ళింది, శాంతి. రాధ ఇల్లంతా పరిశీలిస్తూ, ఒక గోడకి తగిలించి ఉన్న రాధా మాధవుల చిత్రం మీద దృష్టి సారించింది. రాధ తన తల మాధవుడి భుజానికి ఆన్చి నిలబడింది. మాధవుడు వేణు వాయిద్యంలో లీనమైయుంటాడు. చాలా చక్కగా ఫ్యాబ్రిక్ పెయింట్స్ తో క్లాత్ మీద పెయింట్ చేసి ఉంది. ఆ ఫోటో ఎవరు వేశారో చూద్దామనుకొంటుండగా, శాంతి ట్రేతో ప్రవేశించింది. 'ఎవరు వేశారే ఈ చిత్రం? చాలా బాగుంది' అని అడిగింది. శాంతి తల ఊపుతూ 'నేనే వేశాను. బాగుందన్నావుగా తీసుకెళ్ళు' అంది. రవి కాఫీ సిప్ చేస్తూ 'ఏయ్ తో పాటుగా కళాకారులు కూడా మాట!' అన్నాడు టేబుల్ మీద ఉన్న [illegible] బిస్కెట్ పంటికి కొరుకుతూ. ముగ్గురూ కొంచెంసేపు నవ్వుకున్నారు. సరదాగా మాట్లాడుతూ ఒక గంట గడిచి పోయింది. రవి, శాంతి వంక దొంగా చూస్తుండడం రాధ గమనించక పోలేదు. శాంతి, రవి లను ప్రశ్నార్థక దృక్కుల్తో చూస్తూ మురిసి పోయింది. శాంతే తన వదినైతే....ఇంకా తనకు కావలసిందేముంది!

* * *

పెళ్ళి ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. రంగులన్నీ ఎక్సైట్ నంతా కప్పేశాయి. విద్యుద్దీపాల కాంతిలో ఫోర్టీలా ఉన్న భవన ప్రాంగణం బృందావనాన్ని మించి పోయింది. ఎక్కడ చూసినా ఆనందంగానే.!

(మిగతా వచ్చే సంచికలో)

అర్ధరాత్రి ఆర్తనాదం

(౧౪వ వారం తరువాయి)

పిస్టోలు క్రింద పడటంతో ఆ వ్యక్తి దానిని అందుకోవాలని వంగాడు. రాజు స్ప్రింగులా అతని మీదకు దూకబోయేటందుకు కాని అదే సమయంలో..

ఫెళ్లున అరచేతితో రాజు ముఖం మీద చరిచాడు రెండో వ్యక్తి. కళ్ళ ముందు మెరుపు మెరిసినట్లు ఉంది. రాజు స్పృహ తప్పినట్లు ఫీలయ్యాడు. కళ్లు తెరచి చూసే సరికి ఆ వ్యక్తులిద్దరూ తలుపులు తెరచుకొని బయటకు పరుగెత్తటం కనిపించింది.

రాజు రాకెట్ లా వారిని అనుసరించాడు. కను మూసి తెరిచేటంతలో వారు రోడ్డు ప్రక్కగా ఉన్న అంబాసిడరును అధిరోహించారు. మరు క్షణం రాజు తన రాలీయూత్ ను స్టార్టు చేశాడు.

ఆ పల్లె ప్రాంతంలో అంబాసిడరు, రాలీ యూత్ లు సందుల గుండా మెరుపుల్లా మెయిన్ రోడ్డెక్కాయి. అంబాసిడర్ వేగం తప్పుడికి, రాలీ యూత్ టుప... టుప... శబ్దానికి అక్కడి ప్రజలు భయ విభ్రాంతులై ప్రక్కలకి తప్పుకుంటున్నారు.

రాజు ఉద్రేకంగా అంబాసిడర్ ను అందుకోవాలనే పట్టుదలతో వేగంగా సైకిల్ నడుపుతున్నాడు. అట్టి పరిస్థితులలోనూ రాజుకు అందకూడదని అంబాసిడరు మరింత వేగంతో జర్రున ముందుకు పోతోంది.

రాను రానూ అంబాసిడరుకు రాలీ యూత్ కు మధ్య దూరం పెరుగుతోంది. వంద మీటర్లు... రెండు వందల మీటర్లు.... కనుచూపు మేర దూరం దాటిపోతోంది.

ఇక లాభం లేదని రాజు రాలీ యూత్ ని వెనక్కి త్రిప్పాడు. డగ్... డగ్... మని శబ్దం చేస్తూ తిరిగి మరలింది రాలీ యూత్. రాజుకి అప్పుడర్థం అయ్యింది [illegible]. వారు తన గదిలో ప్రవేశించే ముందే పెట్రోల్ టాంక్ కు సన్నని బెజ్జం చేశారని ముందే ఊహించాడు.

రాజు మోటారు సైకిల్ ను నడిపించుకొంటూ తన రూమ్ ని చేరుకొనే సరికి పది నిముషాలు పట్టింది.

లోపలికి ప్రవేశించిన రాజు ఒక్కసారి అదిరిపడ్డాడు. గది అంతా చిందరవందరగా ఉంది! ఎవరో వచ్చి గది అంతా సోదా చేసినట్లు స్పష్టంగా తెలుస్తోంది.!!

రాజు నొసలు ముడివడ్డాయి. ఆతని దృష్టి తీవ్రంగా అంతకు ముందు రాత్రి తను పడుకున్న మంచం పైన పడింది.!

అంతే! రాజు ఆశ్చర్యపోతూ మంచాన్ని సమీపించాడు.

* * *

ఆ రోజు సాయంకాలం:

క్రైం రిపోర్టర్ రాజు తిన్నగా పోలీస్ స్టేషన్ కి వెళ్లి అక్కడి ఇన్స్పెక్టర్ కు తన్ను పరిచయం చేసుకున్నాడు.

"టేక్ యువర్ సీట్! వాట్ కెన్ ఐ డూ ఫర్ యు" అని అడిగాడు ఇన్స్పెక్టర్.

రాజు కూర్చొంటూ టూకీగా చెప్పి

"ఇన్స్పెక్టర్! మా ప్రాంతంలో స్విట్జర్లాండ్ నుండి వచ్చే

-ను భారతదేశంలోకి స్మగ్లింగ్ చేస్తున్నారని మాకు ఇన్ఫర్మేషన్ అందింది. "సిటీ క్రయిమ్స్" పత్రిక తరఫున అనఫీషియల్‌గా వివరాలు సేకరించటానికి నేను వచ్చాను. ఈ యిటీవల జరిగిన సంఘటనలకు నేను వచ్చిన పనికి ఏ సంబంధం ఉందో తెలియటం లేదు. సురేఖ ఏమయింది? రాత్రి నేను సురేఖ గదిలో ఉన్నప్పుడు మీరు ఎలా రాగలిగారు?" అనడిగాడు రాజు.

"ఇనస్పెక్టర్ చేతికి విజిటింగ్ కార్డు" అందిస్తూ ఓ చోటికి చూపిస్తూ:

ఇన్‌స్పెక్టర్ ఆ విజిటింగ్ కార్డుని ఓ క్షణం పాటు పరిశీలించి, "మిస్టర్ రాజు! మీరు ఏం మాట్లాడుతున్నారో నాకు తెలియటం లేదు. సురేఖ మాయమవటం ఏమిటి? పోలీసులు రావటం, అగ్నిపంజరం కనిపించటం. చాలా విడ్డూరంగా ఉంది!" ఆశ్చర్యంగా ముఖం పెట్టి ప్రశ్నించాడు ఇనస్పెక్టర్.

కానిస్టేబుల్స్ అటూ ఇటూ తిరుగుతున్నారు. హెడ్ కానిస్టేబుల్ దూరంగా నిలబడి వీరి సంభాషణ వింటున్నాడు.

ఓ క్షణం పాటు రాజు మౌనంగా ఉండిపోయి, "నో! ఇనస్పెక్టర్! సురేఖను అగ్నిపంజరంలోంచి తీసుకుపోవటం నేను కళ్లారా చూశాను. ఆమె భయంతో చేసిన ఆర్తనాదం ఇంకా నా చెవుల్లో రింగుమంటూ తిరుగుతోంది." అన్నాడు రాజు దృఢమైన స్వరంతో.

"నో! మిస్టర్ రాజు! మీకు వినిపించిన ఆర్తనాదం మరెవరికీ ఎందుకు వినిపించలేదు? మీరే సురేఖను మాయం చేసి, ఆ తప్పును కప్పిపుచ్చుకోవటానికి ఏదో కట్టుకథను అల్లుతున్నారు" కోపంగా అన్నాడు ఇనస్పెక్టర్.

"నో! ఇనస్పెక్టర్! నా మాట నమ్మండి" కంగారుగా అరిచినంత పని చేశాడు రాజు.

"సురేఖకు ఏ ఆపద వాటిల్లినా ఆ బాధ్యత మీదే! నా యింకేమి"

రాజు భారంగా బయటకి కదిలాడు.

* * *


"ఇది జరిగిన కథ. దీనికి ముగింపు పాఠకులకే వదిలేస్తున్నాం! ఇక్కడినుంచి మొదలు పెట్టి, జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని, ముగింపు వ్రాసి పంపించవలసినదిగా పాఠకులను కోరుతున్నాము. అత్యుత్తమ రచనకు Rs 5/- పారితోషికము ఇవ్వబడును.

ఎంట్రీ ఫీ లేదు. అయితే "మేఘరాజ్ కళానికేతన్"కి సంబంధించిన వారు మాత్రం ఇందు పాల్గొనరాదు.

ఈ సదవకాశమును వినియోగించుకొని "మేఘమాల" పాఠకులు తమలోని రచనాశక్తిని పెంపొందించుకుంటారని ఆశిస్తున్నాం."

రచనలు మా కార్యాలయానికి ఆగస్టు 31 వ తారీఖులోగా చేరాలి. ఆ పైన అందినవి పరిశీలించబడవు.

ఎడిటర్



మోసగించిన మగువ ★ శ్రీదేవి

పెద్దకథ

3

(శ్రీరామ్ విశాఖపట్నంలో యమ్మే చదువుతుంటాడు. వెంకటి పరిచయం చేశాడు శ్రీరామ్‌ని రాధకు. రాధతండ్రి రామయ్యగారు శ్రీరామ్‌ని ఆయన దగ్గరే ఉంచుకుంటారు. రాధ రామ్‌ని ప్రేమిస్తూంటుంది లెటర్ ద్వారా ఆ విషయాన్ని అతనికి తెలియబరుస్తుంది కూడా! కాని శ్రీరామ్ లక్ష్మిని ప్రేమిస్తుంటాడు. ఈ మధ్యలో విజయ అనే ఒక అభాగినిని కాపాడి, చండీ అనే ఓ ఫ్రెండ్ దగ్గర ఉంచుతాడు రామ్. చండీ కూడా బాచిలరే! అయినా దిక్కులేని విజయను అతనికి తోడుగా ఉండటానికి అంగీకరిస్తుంది. ఆమెలోని మంచి గుణాలకు మెచ్చి చండీ విజయను పెళ్ళిచేసుకుంటాడు.— ఇక చదవండి)

శ్రీరామ్ ఇంటికి చేరా సరికి సాయంత్రం అయింది. లక్ష్మిని చూసి కూడా చాలా రోజులవడంతో ఆత్రంగా లక్ష్మి వాళ్ళింటి వైపు నుంచి వెళ్ళాడు. శ్రీరామ్ రాకని గమనించింది లక్ష్మి. కాని చొరవ పడడంలేదు వెళ్ళలేకపోయింది శ్రీరామ్ దగ్గరకు.

ఇంటికి వెళ్ళంగానే పిడుగులాంటి వార్త తెలిసింది సరళ ద్వారా. లక్ష్మికి పెళ్ళి సంబంధాలు వస్తున్నాయని. పిచ్చెక్కినట్లు ఆలోచించాడు. నెమ్మదిగా స్నానం చేసి బయటపడ్డాడు. అలా బజారులో కొంతసేపు కాలక్షేపం చేసి ఇంటికి బయలుదేరాడు. లక్ష్మి బయట కనబడితే కళ్ళతో రమ్మని సైగ చేశాడు. లక్ష్మి నవ్వి లోనికి

యింది. [redacted] ఒకసారి ఇంటికి వెళ్ళి లక్ష్మిని పిలుచుకురమ్మన్నాడు శ్రీరామ్. సరళ కొంటెగా వెళ్ళడిందా కాని, పిలుపు నా రాతెలు చాలాసేపు బ్రతిమాలాడు. రాత్రిపూట బైటకు వెళ్తే అమ్మ తిడుతుంది అని తప్పుకున్నది సరళ. లక్ష్మి వదినకు సంబంధం కుదిరిందట్లే అని పైకి అంటుంది ఆ అన్న ఏడిపిస్తానికి.

తెల్లారి ఏడు గంట్లకల్లా లక్ష్మి యింట్లో ప్రవేశించింది. ఇది తన పెళ్ళి శుభకార్యమేనని సంతోషించాడు. ఎక్కువగా చూస్తేమో వదినకు దిష్టి తగులుతుంది, చూడరు అంది సరళ పక్కనుంచి పుస్తకం వంక తల తిప్పుకుంటూ!

"ఇప్పటికి దయ కల్గిందన్నమాట దేవిగారికి?" అన్నాడు వ్యంగ్యంగా! "రాత్రే వద్దామనుకున్నాను, మీరు ఊరు నుంచి రావడం చూశాను, కాని మావదిన ఆపింది" అంది కొంచెం నసుగుతున్నట్లు. ప్రయాణం విశేషాలు అడిగింది లక్ష్మి. రాధ విషయం తప్ప అన్నీ చెప్పాడు శ్రీరామ్.



'త్వరలోనే మనం వివాహం చేసుకుందాం' అన్నాడు శ్రీరాం. లక్ష్మి కూడా అందుకు ఒప్పుకుంది. సరళ మధ్యలో వచ్చి, మా పెళ్ళికి, నన్ను కూడా పిలుస్తారా? అంది..

'నీవు లేకుండా ఎట్లా తల్లీ! అసలైన సూత్రధారిణివి' అంది లక్ష్మి. ముగ్గురు కులాసాగా నవ్వుకున్నారు. ఇంతలో వాళ్ళమ్మగారు అటుగా రావడంతో శ్రీరాం ఆ గదిలో నుంచి తప్పుకున్నాడు.

ఫైనల్ ఇయర్ పరీక్షలు దగ్గర పడటంతో మళ్ళీ విశాఖపట్నం వెళ్ళిపోయాడు శ్రీరామ్! రాధ దగ్గరుండి అన్ని పనులు చూస్తోంది. వారం రోజులు రాధ కూడా శ్రీరాం తోపాటు మేల్కొని ఉంటుంది. 2గంటలకొకసారి శ్రీరాం కు టీ ఇచ్చేది.

ఆఖరి పరీక్ష రోజున సంతోషంగా బయలుదేరాడు. "ఈరోజు ఇంత సంతోషంగా ఉన్నావు, ఏమిటి విశేషం?" అంటూ పెన్ తీసుకు వచ్చి ఇచ్చింది రాధ. 'ఈరోజుతో పరీక్షలు ఆఖరు' అన్నాడు శ్రీరాం. సుజాత కల్పించుకుని, 'ఓహో ఈరోజు సినిమా ప్రోగ్రాం ఉందన్నమాట; ఏ సినిమాకు తీసుకు వెళ్తారు?' అంది. ఇంటికి వెళ్ళాలనుకున్న శ్రీరామ్ కి, ఈ ప్రశ్న కొంత నిరాశ కల్గించింది. 'మా ఇష్టం! రెడీగా ఉండండి' అని వెళ్ళిపోయాడు.

సాయంత్రం 4 గంటలకల్లా ఇంటికి వచ్చాడు. సుజాతా, రాధ సినిమాకు రెడీ అవుతున్నారు. శ్రీరాం కాఫీ టిఫిన్ పూర్తి చేసి స్నానానికి వెళ్ళాడు.

శ్రీరాం, రాధ, సుజాత సినిమాకు బయలుదేరారు. సుజాత వాళ్ళ స్నేహితురాలొస్తే అక్కడకు వెళ్ళి కూర్చున్నది. సినిమా మధ్యలో రాధ కావాలని తన కాళ్ళు రామ్ కాళ్ళకి తగిలించింది. శ్రీరామ్ ఇష్టమైనా పట్టించుకోలేదు.

* * *

మర్నాడు ఉదయపోస్టులో [illegible]గా లెటర్ వచ్చింది వెంకట్ నుంచి.

డియర్ ఫ్రెండ్,

నీ పునర్జన్మ లక్ష్మి జాతకం నీకు పంపిస్తున్నాను. విప్పిచూడు. ఉత్తరంలో ఏమున్నాయో తెలుసా? లక్ష్మి నాకు వ్రాసిన లవ్ లెటర్లు. నేను సరదాగా చెబితే నవ్వుతావని ఇలా పంపుతున్నాను. లక్ష్మి నీ మీద

నీకు వ్యామోహం తొలకుండా చేయాలని రాధ మీద నీకు ప్రేమ కల్గించాలని చాలాసార్లు ప్రయత్నించాను. లక్ష్మి ఇద్దరిని కాదని మరొకతితో కులకబోతుంది. దాని జీవితం సర్వనాశనం చేయాలంటే ఎన్నో నిముషాలు పట్టదు. నీ జవాబు కోసం ఎదురు చూస్తుంటాను.

శ్రీరామ్! నిన్న "మనోవికారం కుదరదు. నా కువేళ సంబంధం నిశ్చయమైనది" అని నేంటకం పని లెటర్ వ్రాసి పంపింది. ఇంకా ఎంత మందిని మోసం చేస్తుందో వగలాడి లక్ష్మి. ఈ లెటర్ చూసిన వెంటనే బయలుదేరరా. దాని జీవితం నాశనం చేద్దాం.

నీ శ్రేయోభిలాషి
వెంకట్

రెండుసార్లు చదువుకున్నాడు వెంకట్ లెటర్ని. లక్ష్మి వెంకట్ కి వ్రాసిన ప్రేమలేఖలు కూడా చదివాడు. ఎంత వంచన నాటక గలది లక్ష్మి!

ఆ రాత్రి నిద్రపట్టలేదు శ్రీరామ్ కి. ప్రొద్దున్నే లేచి చూస్తే కళ్ళు ఎర్రబడ్డాయి. ఆరోజంతా చిరాకుగానే ఉన్నాడు.

"జరిగిందేదో జరిగింది. నన్ను కల్యాణం చేసిన లక్ష్మిని అనాథనే పోనివ్వనని" వ్రాసాడు వెంకటి. సరదాకు కూడా అలాగే వ్రాశాడు.

మధ్యాహ్నం, అంతా ఆలోచిస్తూ అప్పటివరకూ గడిపి ఇంటికి బయలుదేరాడు. రాధ ఎదురు చూస్తూ కూర్చుంది శ్రీరామ్ కోసం. మౌనంగా భోజనం చేశాడు శ్రీరామ్. ఆశ్చర్యభావం గానే ఉండటం భరించలేకపోయింది రాధ. శ్రీరామ్ అని పిలిచిన కంఠంలో అప్పుడే తనూ తీసేసింది. ఏదో పని మీద అటుగా వచ్చిన శ్రీరామ్ రాధ చేస్తున్న పని చూశాడు. సిగ్గుతో తలవంచుకొని తను తిన్న ఎంగిలి కంచంలోనే తింటుంది రాధ.

అప్పటికి తెలుసుకున్నాడు నిజమైన ప్రేమంటే ఏమిటో!

"నీకు పెళ్ళికి తప్పకుండా వెళ్ళు. "పెంపరించిన మగువ" అన్న పుస్తకాన్ని పంపుతున్నాను. నీవు దాన్ని నీ ప్రెజెంటేషన్ క్రింద చదివింపు. తాళ్ళైనా చూసి నేర్చుకుంటుంది" అని వ్రా

శాడు చెప్పలేక

ఈ సారి సెలవల్లో ఇంటికి వెళ్ళి బుద్ధి కొంటాడు శ్రీరాముడికి. రాధ తోటి మాట్లాడడం నేర్చుకున్నాడు. ఇన్నాళ్ళు రాధను అలా పరాయిగా చూసినందుకు ఎంతగానో బాధపడ్డాడు.

శ్రీరామ్ మారినందుకు కుటుంబాలు సంతోషించారు. అప్పటి నుంచీ గా తనతో మాట్లాడుతున్నందుకు రాధ ఆనందం నదీ ప్రవాహంలా పొంగిపొర్లి ప్రవహించసాగింది.

* * *

పెళ్ళి ఏర్పాట్లు ఎంతో వైభవంగా సాగాయి. శైల, చందీ రెండు కుటుంబాలు ముందుగానే పెళ్ళికి వచ్చారు. రాధను అందంగా ముందు ఎవరూ చూడలేదుగా! "అన్నయ్య మంచి సెలక్షనే చేశాడు" అంది ఉమాదేవి. శ్రీను తాపిన శ్రీమతి సరళ సుందరం. ప్రెజెంటేషన్లో "మౌన మగువ" అన్న పుస్తకం లక్ష్మి సంతకంతో రావడం చూసి సరళ శ్రీరామ్ నిశ్శబ్దంగా నవ్వుకున్నారు. చివరికి కథ సుఖాంతమే అయింది (సుఖం!)

పేజి 25కి సొల్యూషన్

ఇద్దరు దొంగలు స్టేషన్ (పెట్రోల్) ను లూటీ చేస్తుండగా జగన్నాథం వాళ్ళు వెళ్ళారు. సరిగా సమయానికి వాళ్ళు రావడంతో ఒకడు అటెండర్ లా, చొక్కా వేసుకుంటూ బైటకు వచ్చాడు. నిజమైన అటెండర్ కాదు. కాబట్టి అతనికి టాంకీ కాప్, ఎక్కడుందో తెలియలేదు.

"సూపర్వైజర్ ఓపేనే ఇక్కడున్నావా?" అని జగన్నాథం అడిగితే అవునని తలూపాడు. కానీ ఇంకొంత మంది మనుషులున్నట్లు అలికిడి అవడంతో అనుమానం అసలు బలపడింది. డబ్బులిస్తే టాంకీ కాష్ రిజిస్టర్ లో వేయకుండా జేబులో పెట్టుకొని, చిల్లర కాష్ డ్రాయర్ లోంచి తీయకుండా జేబులో నుంచి తీసి ఇస్తాడు. నిజమైన అటెండర్ ఎవడూ ఇలా చేయడు? *

ఫోన్ నడిగితే నాలుగ్గంటల్నుంచి పనిచేయడం లేదంటాడు. కానీ పల్లెటూళ్ళలో, (చాలా తక్కువ స్టేషన్లుంటాయి) అంత ఆలస్యం జరుగదు బాగు చేసే వాళ్ళు రావడానికి. కనుక వాడు నిజమైన అటెండర్ కాడని రూఢీ అయింది. అందుకే పోలీసులను పిలిచారు.

కొంత కాలానికి ఆ ఇద్దరు దొంగలనూ వాళ్ళు పట్టుకోవటానికి సాయం చేసినందుకు వాళ్ళకు అభినందనలు వచ్చాయి. *

(59 వ పేజీ తరువాయి)

లోనే వెనక్కి తిరిగి, కనుబొమ్మల్ని కుంచించి తీక్షణంగా చూచాడు యా యువకుడి వైపు.. అసలే గండు మనిషి, అందులో కోప చిహ్నాలు అంకితం పై ఉన్నై. విశ్వనాథం మాత్రం చాలా జడిసి పోయాడు, ఒక మహా సంగ్రామం జరుగ బోతోందని.

అదురుతోన్న పెదాలతో అరవాయన అన్నాడు పిలక శాస్త్రి నుద్దేశించి: "ఏన్రా అది! తిరిగి సొళ్ళు! బుద్ధి లేదా? దెబ్బ పడాలా?

అరవం, తెలుగు కలిసి ఉన్న ఆయన వాగ్ధోరణికి మా పిలకప్రభువుకు చిక్కుడు కాయ, పొట్ల కాయ కలిపి వండిన కూర వలె చాలా రుచ్యంగా ఉంది గాబోలు! ఒకసారి చప్పరించి, ఏమాత్రమూ జంకు గొంకు లేకుండా అన్నాడు: "ఇదిగో, మిస్టర్ అయ్యర్ సాంబ్ గారూ! నీవలాగా గుడ్లెర్ర చేసి చూసినంత మాత్రాన నాకు వెంట్రుక కూడ కదలదు. మీ దాక్షిణాత్యుల బల పరాక్రమాలు బాగానే ఎరుగుదును. బతుకు తెరువు కోసం మా దేశం వచ్చి మమ్మల్నే ఎదురించుతున్నావే! అన్నం తిని వాసాలు లెక్కపెట్టే జాతి మీది. జాగ్రత! ఆంధ్రులంటే ఏమిటనుకొన్నావో?"

"తెలియుం, బాగా తెలియుం. ఇతరులను అనుకరించటం — కోతులు."

"కోతులు కోతులు అన్నావంటే మూతి పగిలి పోతుంది జాగ్రత్త! నీవూ పందికొక్కువు. నీ భాష చచ్చు భాష. నీ సంసారు కూడ నీరసమైనది. నీ దేశంలోని నాగరికత. నీ శిల్పములు తోక లేని పాటలు వల అప్పుల్లా, మూతి వంకరలూ. మీ — ....'

'ఏన్రా అది? అంత దూషణ' అన్నాడు అయ్యరు.

'మాటలు అన్న గారం నీ, రా,నీ! అన్నావంటే తెలుసునా!' అని ఉరిమేడు పిలకశాస్త్రి.

"ఏమిరా చేస్తున్నావు?" అని మొండి జవాబు.

'ఏమి చేస్తానా? చూడు!' అంటూ పిలకశాస్త్రి మొఖాన్ని ఎర్రబడేసుకొని, గుడ్లురిమి, నడుము విరిచి, దబ దబా కుడి చేతి తొండి చొక్కాను పైకి తోసుకు కొట్టబోయేంత హంగామా చేస్తున్నాడు.

ఈ నాటకమంతా చూస్తూ నేనూ, రామారావూ ఒకరినొకరం చూచుకొని నవ్వుకున్నాం. — మన పిలకనాథుడు ఎక్కడికి వచ్చినా సున్నపు పిడత రకం;

గిల్లి కజ్జాలు పెట్టుకుంటాడు అన్న ట్లుగా విన్నాం. మాత్రం భయభ్రాం తుడై గుడ్లు వాప్పచెప్పి చూస్తున్నా డు ఆరంభు లిజ్జ కీటోసి. మానవ సమా జమైన ఈ యుగాలంలో కొంతమంది మా చుట్టూ మూగి వాగ్వివాదం చేస్తు న్నారు. ఇంతలో—

అయ్యారును కొట్టడానికి ఉద్యు క్తుడౌతున్నట్లు మహా నటన చేస్తున్న పిలకశాస్త్రిని సాంత్వన పరుస్తు న్నట్లుగా రాంలింగం ప్రారంభించాడు:

"ఇదిగో, శాస్త్రీ! పాపం, ఆపె ద్దమనిషితో ఎందుకు పోట్లాట, పద! మనిషన్నవాడు కోపం వచ్చి నా తమాయించుకుని శాంతపడాలి. మరో, అంత కోపమైతే ఎలాగ?"!

పిలకశాస్త్రి ఇంకా ఎక్కువగా కోపాన్ని నటించుతూ, "రాంలింగం? నాకు తెలియు; నీ విప్పుడు అర్థం కాదు, అయ్యార్లంటే నాకు వళ్ళు మంటపుట్టింది. వర్తకమంటూ వచ్చి ఇంగ్లీషు వాళ్ళు మన దేశాన్ని కాజేసిన మాదిరిగా ఈ తమిళులు కాఫీ హోటళ్ళు పెట్టుకునేందుకని ప్రవేశం సంపాదించుకుని మన ఆంధ్రరాష్ట్రాన్ని వాళ్ళ రాష్ట్రంలో కలిపేసుకున్నారు. ఎలుకలు కిచ కిచలాడినట్టు మాట్లాడుకుంటూ, గుండ కళ్లతో, —— గోష్పాద కాశబంధ చేష్టలతో శిష్యులలో కనిపిస్తారు. మన దేశంలో బడి లిన మరిగి, మరీ అన్యాయంగా ఐపోయింది వాళ్ళ ఆగడం." అంటూ నోటికొచ్చినట్లు అదుపు లేకుండా వాగేశాడు.

ఆంధ్రా బెర్నాడిలకు
"అరవ బెకబెకలు"

గుర్రెక్కి ఈ తమాషా అంతా చూసేందుకు మా చుట్టూ చాలాగా పోగైన్న జన సంఖ్య ఎక్కువైపోయింది. నాకు కడుపు చెక్కలయ్యేట్టుగా వస్తున్న నవ్వును బలవంతంగా ఆపుకుని అయ్యారుగారిని సమీపించి "మీకెందుకు పోండి బాబూ! మాటాడంతో తెలిసి అలాగే వాగుతుంటాడు. స్వభావం. పాపం! అంటూ అయ్యర్ని ప్రసన్నంగా అటుగా మరలించాను.

పిలకశాస్త్రి అప్పటికైనా ఊరుకోకుండా 'మళ్ళీ మా పై ఆంధ్రరాష్ట్రమే పోరు కావాలియుంది. చెబుతాను: జెర్రులు జెర్రులన ట్టుగా నట్లు యమ్మెల్యేలందరిని మా సొంత పోరులలో తీసుకుంటాం చేస్తాం' అంటూ బడాయిగా అరిచాడు.

ఆ మాటకు అయ్యారు గారు ఏమీ అనలేకపోయారు. కాని నేను ఆయన్ని సాంత్వన పరుస్తూ మళ్ళీ ముందుకు

నడిపించుకు పోయాంను.

"ఇక చాలు గదికి పదండి
ఇంకా ఉన్నామంటే మన పిలక
నాయకుడు మరికొన్ని కొత్తపాటలు
పెట్టుకోకుండా ఉండలేడు. ఎవర్నై
నా ఇంతకంటే గడుసువాడు
సంభవించాడంటే నాలుగుచెప్పే
టాలు మళ్లీ ఇచ్చుకొని బుర్ర
తిరుగుతాడు. ఆయనతో ఉన్నం
దుకు మనకు కూడ తగులుతై
అన్నాడు రామారావు కొంచెం
శాస్త్రిని ఉడికించటానికి. శాస్త్రి
అందుకు సమాధానం చెప్పబోయే
లోగా గాని —

దేవాలయపు ఆవరణనిండా
ఉత్సవం కోసమని రచించబడి
న విద్యుద్దీపాలన్నీ ఒక్కసారిగా
ఆరిపోయాయి. అంతా చీకటి
మయం. నాటకశాలలో ఎంత
సేపటికీ తెర ఎత్తకపోతే ప్రే
క్షకులలో చెలరేగే అరుపులు,
చప్పట్లు, ఈలలూ, అక్కడా వినిపిం
చినై. ఇప్పుడు ఎక్కువై పోయింది
హైడ్రాలిక్ ప్రెస్‌తో దూది వేళ్ళు
అయి పోయున్నాం. ఒక నిముషం
అవస్థ పడ్డాం అలాగ. నాపాటు
మళ్ళీ వెలిగినై. 'అమ్మయ్య' అని
ఊపిరి పీల్చుకున్నాం.

మేము నిలబడి ఉన్న చోటుకు
దక్షిణంగా భజన కలకలం విన

నిద్దుర వస్తూ ఉంది. నాపాటు
అనప్పుడు కూడ భజన ఆగిన
ట్లు లేదు. అటుగా వెళ్ళాము
కొని రెండడుగులు వేశామో న
లుగురమున్నా.

కాని వెనుకనుంచి ఒక స్త్రీ
ఆరాధన ధ్వని వినబడడం చేత అం
దుగులు ముందుకు సాగలేదు.
పాపం ఆ ఇల్లాలు ఏడుస్తూ నే
మధ్య మధ్య విడుస్తున్నమా
టల్ని బట్టి ఆమె మెడలోని
బంగారపు గొలుసు ఎవరో కత్తి
రించుకు పోయారని తెలుస్తోం
ది. బహుశః ఆ దొంగ అనంతో
పాటు ఆరిపోయినప్పుడు జరిగియుం
డాలి.

'గొలుసు పోయింది'

అంతే కాదాలి, ఆ దొంగ
ఎవడో మంచి ముద్దు చెప్పాడు.
ఇక్కడే మెం మంచి పోలీసులుంద
ని ఎవరు దమ్ములున్నారు? ఇళ్ళ
కు తాళాలు పెట్టడం; దుడదు
డాం ఇక్కడకు చేరబడడం.
అక్కడ భర్తలు ఇళ్ళకు వచ్చి
తాళాలు చూచి తిరిగి పోవడం
డడం; తెలకపోతే బజార్లో
వాళ్ళ కోసం కనిపెట్టుకుని తొట్రు
డా అంటూ ఆకలి మంటలతో
పచాళ్లు చెయ్యడం. ఏం? వెళ్లాం

లా ఈ భజనను, రాకపోతే ఏ దేముడేస్తాడని? బత్తె శాస్త్రి చేశాడు. నా మనసుకు నచ్చిన దొంగ వాడెవడో అంటూ రాలు రావు అనగుండెలోని ఉద్దేశాన్ని బయటపెట్టాడు. విశ్వనాథం మాత్రం ఆ ఏడుస్తున్న యువతి కేసి జాలిగా చూస్తూ నిల్చున్నాడు. 'పాపం, గొలుసు చాలా విలువైనదై ఉండాలి; ఇవ్వాళ భర్తచేత ఈమెకు చీవాట్లున్నై గాబోలు' అన్నాడు.

నేరస్తుడు కళావేత్త

రామారావు అందుకుని 'విశ్వం! నీ కింకా జాంబవంతుడి కాలం నాటి నీ ఉద్దేశాలను మార్చుకోవేం? భర్తచేత చీవాట్లు అన్నా ఆడది ఎవరయినా ఈ రోజుల్లో. మొగుణ్ణి తిట్టి, కొట్టక పోతే పదివేలనుకో, నీకూ పెండ్లయితేనే గాని సంగతి సందర్భాలు బాగా తెలిసిరావు. అసలు నీకీ సంగతి అనుభవం లోకి రాందే అర్థం కాదుగా! సైకిలు తొక్కడం నేర్చుకుని, మోకాళ్ళు విరగ పడే వరకూ నీకు బెజవాడ రోడ్లు ఎగుడు దిగుడుగా ఉంటాయని తెలిసిందే?" అంటూ విశ్వనాథం స్వభావాన్ని వ్యాఖ్యానించడంలోకి దిగాడు.

గుంపులో కలకలం ఎక్కువైపోయింది. ఏ వంక చూచినా జరిగిన దొంగతనాన్ని గూర్చిన ప్రశంసే. కొంతమంది అపరాధ పరిశోధకులు అయిపోయారు అప్పుడే. మా పిలక శాస్త్రి కూడా 'పాంచకడీ దేవ్', 'షెర్లక్ హోమ్స్' మొదలైన సుప్రసిద్ధ డిటెక్టివ్ నవలాకారుల ఆంధ్రానువాదాన్ని చదివి నేర్చుకున్న కౌశల్యాన్ని వినియోగించుకునే అవకాశం దొరికింది కదా అని పని కల్పించుకున్నాడు. కానీ అపరాధ పరిశోధకుడు విమర్శకుడు మాత్రమే! కాని నేరస్తుడు కళావేత్త. ఆ దొంగ ఎవడో ఈ విమర్శకులకందరికీ అందని గొప్ప కళాభిజ్ఞుడై ఉండాలి. దొంగ దొరకలేదు.

"గుడిలో దొంగలున్నారు"

పాపం గొలుసు పోగొట్టుకొన్న ఆవిడ చాలా దుఃఖాకలితయై, మనసు నిరాశచేసుకొని దేవాలయం నించి నిర్గమించింది. రైలు స్టేషన్లలో, కాఫీ హోటళ్ళ ముందు, సినిమా బుకింగుల దగ్గర రాసిఉన్నట్టుగా

దేవాలయాల్లో కూడా "దొంగలున్నారు జాగ్రత్త!" అనే హెచ్చరిక ప్రకటించవలసిన అవశ్యకత దేవాలయ ధర్మకర్తలెవ్వరు గుర్తెరుగుతారా అని నాలో ఆందోళన బయలుదేరిందప్పుడు.

ఇలాంటి ఉత్సవ సమయాల్లో పేరాశా కాంక్షితులకు శుభదినాలు. చోర శిక్షాముఖులకు విహార భూములు; మాయగాళ్లు దొంగల్లో: గిరీశం లాంటి వాళ్ళు ఉబుసుపోకకు వచ్చి చుట్టలు తగలేసుకుని వెళ్ళే మరుగు చోట్లు; సాధులు విశ్రాంతిగా కూచుని అరమోడ్పు కన్నులతో గంజాయి దమ్ము పీలుస్తూ మత్తిల్లి ఉండే మఠాలు; తలిదండ్రులకు తెలియకుండా పిల్లలు వచ్చి చేరుకునే చోట్లు; సదా ఘూంకారుల ప్రేమ విహారోద్యానవనాలు అయిన దేవాలయాల్లోనికి హరిజనులకు కూడ ప్రవేశము సంపాదించి పెట్టాలని దేశనాయకులు చేసిన, చేస్తున్న ఆందోళన నాకు అర్థం కాకుండా ఉంది. దేవాలయాల వల్ల ఉపయోగం ఎంతవరకు? "బాలబాలికలు గుళ్ళల్లోకి వెళ్ళడం అంత తప్పు కాదు; కానీ పెద్దవాళ్ళే కూడ వెడుతున్నారంటే అది క్షమార్హము కాని పని" అని చెబుతాడు. వివేకానందుడు. అంటే మానవుని ఆధ్యాత్మికాభివృద్ధికి దేవాలయము అవసరము కాదని, అయితే ప్రథమ సోపానము కావచ్చునని తెలుసుకున్నది. భగవన్నిర్మితమైన మానవ శరీరమే సకలార్థ సాధన కరణమైన ప్రత్యక్ష దేవాలయం. దాన్ని ప్రతివారూ పరిశుభ్రము చేసుకుని అందులో భగవజ్జ్యోతిని ప్రతిష్ఠితం చేసుకుని ఆరాధించుకోవాలి. దేవాలయము లోనికి వెళ్ళడమంటే దృష్టిని స్వశరీరంలోకి ప్రసరించడమే.

మానవుడు తనలోని జ్ఞాన దీపం వెలిగించుకోవాలి. ప్రథమంలో శ్రీ కృష్ణ పరమాత్మ వలన నరుడికి ఉపదేశింపబడి- తరువాత బుద్ధభగవానుడి అహింసా తత్త్వములో నిమిడియుంపుగాబడి; ప్రస్తుతము అణుపరీక్ష జరిపినను, దానిని శాంతియుతముగా అహింసాయుతంగానే ఉపయోగిస్తామన్న భారతదేశ వాదములో, అహింసాచరణలో సాధనలచే ప్రపంచ వ్యాప్తము కానున్నది. నిష్కామ కర్మయోగా జ్ఞాన సమే భగవత్సేవ. ఒకప్పుడు దేవాలయా

లు కేవలం ఫ్యాషనులయాలుగా
నే కాక, గొప్ప విద్యా సంస్థలు
కూడ. ఒక్కొక్క దేవాలయం ఆ
వరణున ఒక్కొక్క పెద్దగ్రంథాలయం
వుండేది. అందుకనే వాటి కాంతి
ఇళ్లల్లో ఎంతో విలువ, పవిత్ర
త వుండేవి. ఇప్పుడవి నిష్ప్ర
యోజనమైన రాతి కట్టడాలు
గా మిగిలి వున్నై. అట్టి వాటిల్లోకి
మేముకూడా యెందుకు రాకూడదు?
వస్తాం, అని కొందరు హరిజనులు మొండి
పట్టు పట్టడం మూర్ఖం. అంతకం
టే మూర్ఖం సనాతన పండితు
లు వాళ్ళను రానీయమని పట్టు
బట్టడం. నిమ్న జాతుల కు
దేవాలయ ప్రవేశపు వాకిళ్లను
చేకూర్చి పెట్టినంత మాత్రాన
వాళ్ళ స్థితిని ఒక్క అంగుళం
కూడా ఉద్ధరించిన వాళ్ళం కా
లేము. వాళ్ళ ఆకటికి అలమ
టించకుండా వుండే మార్గాలు
ను వెదకాలి మొదట. విజ్ఞానగం
ధాన్ని వెదజల్లాలి — సనాతనులు
రావద్దంటున్న గుళ్ళల్లోకి మనము
నడిచిపోవద్దు. 'వస్తాం' అని పట్టుబట్టి
మన పురోభివృద్ధికి ఆటంకం కల్పించు
కోవద్దు. దేవాలయాల్లో ప్రస్తుతం
ఏమీలేదు పట్టిన మకిలి తప్ప —
పూజారుల తాంత్రికం తప్ప....



"జ్ఞాపకాలు"

48వ పేజీ
తరువాయి

న్నాను.
పండ్రెండు మాసాల క్రితమే ఆ
పిల్లల్ని తీసుకుని విజయవాడ
క్షేమంగా చేరుకున్నాను. మ
ళ్లీ యాత్రిక జీవితం మొదలైం
ది....

కానీ, ఆనాడుల్లో డు చంద్రం
సాగనంపుతూ... 'నేను విజ
య వాడ వచ్చి మిమ్మల్ని విడ
చి వస్తున్నా, మీరు రాజమం
డ్రి వచ్చి తిరిగి వెళ్ళిపోతున్నా
నా మనస్సు చాలా బాధగా వుం
టుంది. ఏమిటో ఈ జీవితా
లు — విడబాటంటే ఎడబాటే
మళ్లీ...!" అన్న మాటలు,
అతని విచారమైన వదనం
తలచుకుంటేనే మనస్సం
తా ఆప్యాయతా రాగాల తో
నిండి కళ కళ లాడుతుంది....! ★

విజ్ఞప్తి


ఈ సంచికపై పాఠ
కుల అభిప్రాయాలను
ఆహ్వానిస్తున్నాం!!

విశ్వకవి

~~యస్.ఎల్.ఎన్.కె.~~ "ప్రసాద్"

విశ్వకవి రవీంద్రుని పేరు వినగానే మనకు గోచరమయ్యేవి 1. జనగణమన (జాతీయగీతం) 2. గీతాంజలి. 3. శాంతినికేతన్.

జనగణమన మనదేశ జాతీయ గీతంగా గుర్తించబడితే, గీతాంజలిని ప్రపంచమంతటా ఉత్తమగ్రంథంగా గుర్తించారు. శాంతినికేతన్ చిన్న విద్యా సంస్థగా స్థాపించబడి, 'విశ్వభారతి' అన్న పేరుతో విశ్వవిద్యాలయంగా రూపొందింపబడింది. నేటి నవకవులకు రవీంద్రుడు ఆదర్శమూర్తి అయినాడు. [redacted],



రవీంద్రుడు 1861 వ సంవత్సరము మే 7వ తేదీన కలకత్తా నగరంలో జన్మించాడు. తండ్రి దేవేంద్రనాథ ఠాగూర్, తల్లి శారదాదేవి. వారిది చాలా పెద్ద కుటుంబం. రవీంద్రుడు వారికి 14వ సంతానం. అందరిలో చిన్నవాడవటంతో, అతనంటే అందరికీ ఇష్టమే. అతి గారాబంగా పెంచారు చిన్నప్పట్నించి.

రవీంద్రునకు యినిమిదవఏట ఒక బంధువు గణాలను నేర్పి, బెంగాలీలో పద్యాలను రచించడం నేర్పాడు. పద్యాలు వ్రాయడం అంటే ఏమిటో కూడా తెలియని రవీంద్రుడు పద్యరచనలో తన చిన్నపుడే కృతకృత్యున్నైనాడు. ఆయన తన మొదటి పద్యం 'పద్మం' మీద వ్రాశాడు. కుళాయి క్రింద స్నానంచేయడం, కిటికీలో కూర్చుని, గంటలతరబడి యెదురుగా వున్న తోటలోకి చూడడం ఆయన చిన్ననాటి సరదాలు.

అక్షరాభ్యాసం అయిన తరువాత కొన్నాళ్ళు రవీంద్రుడు 'నార్మల్' స్కూలులో చదివాడు. అతనికి అక్కడ విద్యావిధానం నచ్చక పోవడం వలన [redacted] ఆంగ్లం, బెంగాలీ, సంస్కృత భాష

లను ఇంటివద్దనే నేర్చుకునేవాడు.

తన ఇద్దరు సోదరులతో పాటు, రవీంద్రునకు 13వ ఏటనే ఉపనయన మైనది. అప్పుడు తండ్రి దేవేంద్రుడు, ఆము గ్గురుకూ, ఉపనిషత్తులలోని కొన్ని మంత్రాలను సరియైన ఉచ్ఛా రణతో చదవడం నేర్పాడు. ఏకాగ్రతతో మంత్రంచదవడం రవీంద్రుడు అలవాటు చేసుకున్నాడు.

'భానుసింహుడు' నే పేరుతో సనాతన వైష్ణవకీ ర్తనలను వ్రాసినాడాయన. అవి 'భారతి' అనే పత్రికలో ప్రచురి తమయినాయి. 'నిశికాంత చటర్జీ' అనే ఆయన ఆకీర్తనల కు పూర్వకవుల రచనలతో పాటు, గౌరవమిస్తూ ఒక 'థీసిస్' వ్రాసి, డాక్టరేట్ బిరుదును పొందాడు.

'భగ్నహృదయ' అనే గేయనాటికకు అప్పటి, 'త్రిపుర' మహారాజా తన మంత్రిచేత ఆయువకవికి శుభా కాంక్షలను పంపించారు. 'సంధ్యాసంగీతం" అనే పద్యసం పుటికి శ్రీబంకించంద్ర చటర్జీ, ఎవరో తనకు వేసిన దండను తీసి, రవీంద్రుని మెడలో వేసి అతని రచనా చాతుర్యాన్ని అభినందించారు.

తన 18వ ఏట రవీంద్రుడు మృణాళినీ, అనే ఒక కాంతను 1883లో వివాహ మాడినారు. ఆనం దమయమైన వారి దాంపత్య జీవితంలో, ఇరువురు కుమా ర్తెలు, ముగ్గురు కుమారులు కలిగారు. అయితే, వారి ఆనం ద జీవితం ఎక్కువకాలం నిలువలేదు. ఒక కుమారుడు 1881 లో మరణించాడు. తన 42వ ఏట భార్యావియోగం జ రిగింది. ఆ బాధలో ఉన్న రవీంద్రునకు భార్యావియోగం తో గాయు చుట్టుపై రొకటి పోటులా బాధకలిగించింది. ఇంతలో, ఒక కుమార్తె, రెండవ కుమారుడు వెంటువెంటనే మరణించడంతో ఆయన చలించిపోయాడు. ఆ దుఃఖం అతని మనస్సులో శాశ్వ తంగా ఉండిపోయింది.

1887 లో ఫ్రాంసుకి సమీపంలో జరిగిన నౌకాప్రమాదం గూర్చి రచించినదే "సోనార్ తరీ" (బంగారునౌక) ఆ గేయం ఆయన రచనలలో ఉత్తమమైనదని కొందరి భావన.

రవీంద్రుడు కేవలము రచయితే కాక, దేశభక్తుడు, రాజకీయవేత్త. స్వాతంత్ర్యోద్యమంలో ఆయన పాత్ర ప్రముఖమైనది. ఉదాహరణకు 1898లో బ్రిటిష్ ప్రభుత్వం లోకమాన్యుని అరెస్టు చేసినపుడు ఆ చర్యను రవీంద్రుడు ఖండించాడు. కలకత్తాలో జరిగిన బహిరంగ సభల్లో ఆయన ఆంగ్లేయులపై ఉరిమాడు. ప్లేగువ్యాధి నివారణకు ఆయన కలకత్తాలో సోదరి నివేదితకు విరాళాలు, వైద్య సహాయ సేకరణలలో అప్పటి ప్రజలకు సేవచేశారు. 1914లో, ఆంగ్ల ప్రభుత్వము అతనికి 'సర్' బిరుదునిచ్చింది. కాని, జలియన్ వాలా బాగ్ హత్యాకాండ, ప్రభుత్వ ధోరణికి,ఆయన తన సర్ బిరుదును విసర్జించారు.

1912లో రవీంద్రుడు, ఇంగ్లాండు వెళ్తూ తన ప్రయాణ కాలంలో తాను రచించిన 'గీతాంజలి' ని ఆంగ్లానువాదం చేసాడు. ఆంగ్ల రచయితలు ఈ అనువాదాన్ని ప్రశంసించారు. దాంతో రవీంద్రుని పేరు ఇంగ్లాండులో మారుమ్రోగిపోయింది. 1913 లో ఆయనకు ఆ గ్రంథరచనకై నోబుల్ బహుమానం వచ్చింది. 'గీతాంజలి'లోని గేయాలు మొదట బెంగాలీ లో వ్రాసినవే అయినా వాటి గొప్పతనం ఆంగ్లంలోనికి అనువదింపబడి, నోబుల్ ప్రైజ్ పొందిన తరువాత కానీ స్వదేశీయులు మేల్కొనలేదని రవీంద్రుడు బాధపడ్డాడు. బహుమతిగా వచ్చిన సొమ్మును ఆయన శాంతినికేతన్ కిచ్చివేశాడు.

1921లో రవీంద్రుడు స్థాపించిన శాంతినికేతన్ ను 'విశ్వభారతి' అన్న పేరుతో, విశ్వవిద్యాలయంగా రూపొందించాడు. దీనికి, కొందరు విదేశీయులు కూడా సహాయము చేశారు.

ఇటలీ నియంత 'ముసోలిన్' ఆహ్వానంపై రవీంద్రుడు ఇటలీని 1920 లోనూ, పరిషియన్ చక్రవర్తి ఆహ్వానం

పై 1930 లో పర్యటన సందర్శించారు.

రవీంద్రుని 70 వ జన్మదినోత్సవాన్ని ప్రపంచ ప్రఖ్యాత పురుషులందరూ కలిసి ఉత్సవంగా జరుపుకున్నారు. ఆయనను గూర్చిన ప్రశంసలను పోగుచేసి, ప్రముద్రించి దానిని ఆయనకు సమర్పించుకున్నారు.

రవీంద్రుడు కవి, విశ్వకవి. గొప్ప గాయకుడు, చిత్రకారుడు, నటుడు, తత్వవేత్త, గొప్ప వక్త. ఆయన ప్రకృతిని, సౌందర్యాన్ని ఆరాధించారు. మానవుని కష్టసుఖాలతో పాటు, ఆయనకు గాలి, నీరు, వెలుతురు, భూమి, ఆకాశం, మేఘాలు ఒకటేమిటి సమస్తం కవితా వస్తువులయ్యాయి. ఆయన కలానికి ఎల్లలు లేవు! ఈ సువిశాల ప్రపంచంలోని ప్రతి వస్తువు ఆయన కథా వస్తువే!

వేలకొలది గేయాలను, పద్యాలను, రచించిన ఆయన కలం నుండి ఎన్నో కథలు, కావ్యాలు, నాటికలు, నాటకాలు, నవలలు, గ్రంథాలు వెలువడ్డాయి. రవీంద్రుడు నోబుల్ బహుమతి పొందిన మొదటి భారతీయుడే కాక మొదటి ఆసియా ఖండ వాసికూడా! భారతీయ కవితా ప్రతిభను బాహ్య ప్రపంచానికి వెల్లడించి, విశ్వ మానవ సౌభ్రాతృత్వానికి కృషిచేసి, భారతదేశానికి శాశ్వత కీర్తిని తెచ్చిన రవీంద్రుడు 1941 వ సంవత్సరము, ఆగస్టు 7వ తేదీన, తన 80వ ఏట, తాను జన్మించిన గృహమునందే కన్నుమూశారు.

ఆయన రచించిన "గీతాంజలి" వంటి కావ్యాలు, జనగణమన వంటి గేయాలు, స్థాపించిన 'విశ్వభారతి' వంటి విద్యాలయాలు, భారతీయులు మరువలేనివి. ఆయన కీర్తికాంత చిరంజీవిని!

రచన

"కెవ్వ్" మంటూ భయంకరంగా అరిచారెవరో!
మంచం మీంద పడుకొని నిద్ర పోతున్న రాజు
ఠిగ్గున లేచి కూర్చున్నాడు. గుండెల్లోంచి దూసుకు పోంతో
ఆ చావు కేక ఇంకా అతని చెవుల్లో RORల్ల తిరుగుతు
ది. కళ్ళు తెరచి చుట్టూ కలియ చూశాడు. అది తనగ
తను పడుకొనే బెడ్రూమే ఎలా ఉండేదో అలాగే ఉంది. ఎటు
వంటి మార్పులు జరుగలేదు. గదిలో నీలం రంగు జీరో వాల్టు
బల్బు వెలుగుతోంది. చెవులు రిక్కించి విన్నాడు. రూము లో
బిగ్-బెన్ "టిక్... టిక్..." మంటూ చేస్తున్న శబ్ధం తప్ప
శా చప్పుడూ వినిపించడం లేదు. ఊంక దూరంగా ఉన్న సముద్ర



అర్ధరాత్రి ఆర్తనాదం

పోరు మామూలుగానే ఉంది.

టైమ్ చూశాడు. బిగ్‌బెన్ అర్ధరాత్రి పన్నెండు గంటలు అయినట్లు చూపెడుతోంది. బిగ్ బెన్ చేస్తున్న చప్పుడుతో అతని గుండెలు బరువెక్క సాగాయి. తనకెలా అర్థాంతరంగా ఎందుకు మెలకువ వచ్చిందో అర్థం కాలేదు రాజుకి.

మళ్ళీ ఏదో చప్పుడు వినిపించింది. ఈసారి జర... జర... జరమంటూ శబ్దం వినిపించింది. పాము పాకుతుంటే వచ్చే శబ్దం! చెవులు రిక్కించి విన్నాడు. కళ్ళు చిట్లించి చూశాడు.

"అమ్మో" మళ్ళీ వినిపించింది.

ఏదో చావుకేక! ఏదో ఆర్తనాదం!!

దిండుకి జేరగిలబడి ఉన్న రాజు చటుక్కున నిటారుగా కూర్చున్నాడు. అతని దృష్టి అప్రయత్నంగా ప్రక్కింటి కిటికీ మీద పడింది. అంతే! ఆ దృశ్యం చూసేసరికి రాజు వంట్లో రక్తం వడివడిగా ప్రవహించసాగింది. శరీరంలోని నరాలు బిగుసుకుపోయినట్లనిపించింది. గుండె వేగం ఎక్కువయింది.

ఎదురుగా ..... ప్రక్కింటి మేడ కిటికీ మీద రెండు నీడలు భయంకరంగా కన్పిస్తున్నాయి. ఒకటి ఆ పోర్షన్ లో నివసించే ఎక్స్‌ట్రా నటి సురేఖది. రెండోది ..... ఆయాసు కొంటేసే వ గగుర్పాటుస్తోంది. ఆ రెండవ ఆకారం ఓ అస్థిపంజరం. గుంట కళ్ళు, చట్టి ముక్కు, పళ్ళికి ఊడిపోయిన నోరు, నున్నటి తల. ఆ అస్థిపంజరం చేతుల్లో గిలగిలా కొట్టుకుంటోంది సురేఖ.

రాజుకు ఒక్కక్షణం పాటు మెదడు మొద్దుబారినట్లయింది. అస్థిపంజరం సురేఖ మెడను, తోటకూర కాడలా ఎండిపోతున్న తన చేతి వేళ్లతో నులుముతోంది. ఆమె గింజుకుంటోంది. ఆమె ముఖంలో భయం, ప్రేతకళ స్పష్టంగా కన్పిస్తున్నాయి.

రాజు సిటీ క్రైమ్స్ వ ఇన్స్పెక్టర్. ఆ ఊరికి ఈమధ్యనే ఇన్స్పెక్టర్ గా వచ్చాడు. వచ్చి నెలరోజులు కూడా కా

రాజుది ఆరడుగుల శ ఆజానుబాహువు. కండ తిరిగిన శరీరం. విశాలం

నా కళ్ళు ఎప్పుడూ చురుగ్గా చూస్తుంటాయి.

కిటికీలోని ఆ దృశ్యాన్ని చూసేసరికి రాజు వర్ణనాతీతమైన ఎక్సైటింగ్ కల్గించింది. అతని వృత్తి ధైర్యాన్ని చెప్పింది. అతనిలోని యువ రక్తం వెన్ను చరిచింది!

చటుక్కున సురేఖ గదిలోని లైటు ఆరిపోయింది. కిటికీ మీదున్న రెండు నీడలు కనుమరుగయ్యే సరికి, రాజు ఒక్క క్షణం వృథా చెయ్యకుండా స్ప్రింగ్‌లా మంచం మీద నుంచి క్రిందికి గెంతాడు. వడివడిగా రెండు మెట్లకు ఓ అంగవేస్తూ, మెట్ల మీద నుంచి క్రిందికి పరుగెత్తాడు.

మూడు నిముషాలలో రాజు ప్రక్క భవంతి గేటును సమీపించాడు. గేటును తీసుకుని లోనికి ప్రవేశించాడు. చప్పుడు కాకుండా పైకి ఎక్కనారంభించాడు. రాజు సురేఖ గదిలో ప్రవేశించేటప్పటికి, —

గదిలో జీరో వాట్సు బల్బు వెలుగుతోంది. గదిలో ఎవరూ లేరు. మనుష్యులున్నట్లు అలికిడి వినిపించడం లేదు.

రాజు మస్తిష్కం వేగంగా పని చేయసాగింది. అంతకు క్రితం తనకు కనిపించిన అస్పష్ట ఆకారం, సురేఖలు మాయమైపోయాయి! తాను త్వరగానే వచ్చాడు. వాళ్ళు వారిలా ఎలా మాయమయ్యారు? అస్థిపంజరం మానవునిలా ప్రవర్తించడం ఏమిటి?

ఆలోచించే కొద్దీ రాజుకు బుర్ర వేడెక్కసాగింది. జేబులోంచి సిగరెట్ ప్యాకెట్ తీసి సిగరెట్టు నోట్లో పెట్టుకుని, వెలిగించుకోకుండానే లోపల గదుల్ని వెతకసాగాడు. అడుగులో అడుగు వేసుకుంటూ, అదిరే గుండెలతో కిచెన్ రూమ్ లోకి ప్రవేశించాడు. కిచెన్ వెనక వైపుకు వుంది. ఆ వైపుగా ఓ కిటికీ ఉంది. కిటికీలోంచి క్రిందికి చూస్తూ, అగ్గిపెట్టె తీసి వెలిగించుకో బోయిన వాడల్లా చటుక్కున ఆగిపోయాడు.

మెట్లమీద టక....టక మంటూ చప్పుడు వినిపిస్తోంది.

ఒకరు కాదు.....ఇద్దరు కాదు .....ఎవరో నల్గురు పైకి పరుగెత్తుతూ వస్తున్నారు.

ఆ పైకి వచ్చేవాడు పోలీసులు అని గ్రహించే సరికి రాజు భయంతో వణికి పోయాడు. అసలే గాలి స్తంభించిపోయేమో యుక్కకి చెమటలు పట్టాయి.

రాను రాను బూట్ల శబ్దం దగ్గర అవుతోంది. రాజు ఒక్క క్షణం ఆలోచించి కిటికీ గుండా క్రిందికి చూశాడు. కిటికీ ప్రక్కనే వాటర్ పైపు కన్పించింది.

అంతే! వెంటనే రాజు కిటికీలోంచి, వాటర్ పైపు పట్టుకొని చిర్రున క్రిందికి జారసాగాడు.

"ఈ ఇంట్లో ఎవరూ లేరా"

కర్కశంగా విన్పించిందొకరు.

రాజు క్రిందకు జారడం ఆపేశాడు. భయంతో గోడకి బల్లిలా అతుక్కుపోయాడు. మేడ మీద పోలీసులు గదిలో తటనీ, వెతుకుతున్నట్లు వారి బూట్ల శబ్దం భయంకరంగా వినిపిస్తోంది.

* * *

— 2 —

ఉదయం ఆరుగంటలయింది. పోలీసులు సురేఖగదిలో ఎవరూ లేకపోయేసరికి తిరిగి వెళ్ళిపోగానే రాజు ఎవరికంట పడకుండా తన గదిని చేరుకున్నాడు. అప్పటినుంచి తెల్లవారేవరకూ ఆలోచిస్తూ కూర్చునేసరికి అతని కళ్ళు ఎఱ్ఱబడి జ్యోతుల్లా మెరుస్తున్నాయి.

తనకు కొద్దిలో ప్రమాదం తప్పిపోయింది. లేకపోతే తను ఈ పాటికి కటకటాల వెనక ఉండవలసి ఉండేది.

సురేఖ, అస్థిపంజరంతో కలసి కన్పించటమేమిటో ఇప్పటికీ మిస్టరీ? అస్థిపంజరం మానవుని వలె ప్రవర్తించగలగటం ఎలా సంభవం?

ఆ చావుకేక తనకుమాత్రమే విన్పించిందా? లేక సురేఖదేనా? అయితే, చెవులు చిల్లులు పడేటట్లు తనకు విన్పించిన ఆ భయంకర ఆర్తనాదం, చుట్టు ప్రక్కల వారికి ఎందుకు విన్పించలేదు? దానిలోని అంతర్యం ఏమిటి?

అసలు తను మద్రాసు నుంచి ఇక్కడకు వచ్చిన పని వేరు. స్వాతంత్ర్యదిన

ఓ భారతదేశానికి దొంగతనంగా ఫ్రాన్స్ వస్తువులు మద్రాసుకు దూరంగా వున్న ఈ ప్రాంతం నుంచి లోపలికి రవాణా అవుతున్నాయని, "సిటీ క్రయిమ్స్" చీఫ్ ఎడిటర్ చెప్పి తనను ఇక్కడకు పంపించాడు. తన పరిశోధన ఇక్కడ అడుగు కూడా ముందుకు సాగలేదు.

అసలు పోలీసులు ఇక్కడికి ఎలా రాగలిగారు? వారికి "టిప్" ఇచ్చిన వ్యక్తి ఎవరు? రాజుకి ఆలోచించే కొద్దీ మెదడు వేడెక్కి మొద్దుబారినట్లనిపించింది. ముఖం కడుక్కుందామని మంచం మీద నుంచి లేవబోయాడు. కానీ, అదే సమయంలో...

దగ్గరకు వేసున్న తలుపులు భళ్ళున తెరుచుకున్నాయి. దృఢకాయులైన ఇద్దరు వ్యక్తులు లోపలికి ప్రవేశించారు. రాజు ఉలిక్కిపడి పైకి లేవబోయాడు.

'మిస్టర్! కదలక!' ఓ వ్యక్తి కర్కశంగా అంటూ మెరుపులా జేబులోంచి రివాల్వర్ తీసి రాజుకు గురిపెట్టాడు.

రాజు కదలకుండా చేతులు పైకెత్తి ఉండిపోయాడు.

"మిస్టర్ రాజూ! మూటముల్లె సర్దుకొని మద్రాసు తిరిగి వెళతావా? లేదా ఇక్కడే చచ్చిపోతావా?" రివాల్వర్ పుచ్చుకున్న వ్యక్తి తాపీగా అడిగాడు.

"ఎవరు మీరు" అనవసరంగా ప్రశ్నించాడు రాజు.

రివాల్వర్ కు ఎదురు నిలువటం అపరాధ పరిశోధకులకు కొత్త కాదు. అందుకే రాజు ఏ మాత్రం చెక్కుచెదరలేదు.

"అది నీకనవసరంరా! లఫూట్! మర్యాదగా మద్రాసు తిరిగి వెళ్ళిపో" అతని కంఠంలో కాఠిన్యం తొంగి చూస్తోంది.

"వెళ్ళకపోతే?"

"నీ తల పేలిపోతుంది" అంటూ ఆ వ్యక్తి రివాల్వర్ పుచ్చుకొని రాజు కేసి ఒక్కొక్క అడుగే వేయసాగాడు.

రాజు పిస్తోలు వంక చూశాడు. ఆ వ్యక్తి పిస్తోలు పుచ్చుకున్న తీరు, చేయి ఏ మాత్రం

లోపు కుర్చుండగా ఆ వ్యక్తి నడవ గల్లడం, చూసి రాజు తను పిస్టలు ఉపయోగించడంలో ఆరి తేరిన వాడని గ్రహించాడు. రెండో వ్యక్తి తలుపు దగ్గర నిలబడి వున్నాడు.

ఆ వ్యక్తి తనను సమీపించే లోపే తను పూర్తిగా వారిని యెదుర్కొంటానికి ప్లాన్ ఆలోచించాలి. రాజు గది అంతా ఒకసారి కలయ చూసి ఊపిరి బిగించాడు. శరీరాన్ని బిగించి ఉక్కు కట్టెలా చేశాడు.

ఆ వ్యక్తి మరింత ముదుకు వచ్చాడు. ఇప్పుడు రాజుకు అతనికి నాలుగడుగులు మాత్రమే దూరం ఉంది. రాజు ఒక్క క్షణంలో తను ఏం చేయవలసిందీ నిర్ణయించుకున్నాడు. ఏమాత్రం తన ప్లాన్ బెడిసి కొట్టినా తన ప్రాణం పోవడం ఖాయం! అయినా రాజు రిస్కు తీసుకొని తెగించాడు.

ఆ వ్యక్తి ఇంకో అడుగు ముందుకు వేశాడు.

అంతే! రాజు అమాంతం పైకి ఎత్తిన రెండు చేతులతోను అతని భుజాల మీద చరచా బాదాడు. రాజు ప్లాన్ గ్రహించిన ఆ వ్యక్తి ప్రక్కకు జరిగి ఒక అడుగు వెనక్కి వేశాడు. ఉక్కు కట్టె లాంటి రాజు చేయి అతని భుజాల మీద పడాల్సింది పోయి పిస్టలు పట్టుకొన్న చెయ్యి మీద పడింది.

[మిగతా 72వ పేజీలో ...]

ఒక విన్నపము

ప్రతి వ్యక్తిలోనూ రచనాశక్తి అంతో యింతో అణిగిమణిగి వుంటుంది. ఆ శక్తిని పైకి తెచ్చి తద్వారా వ్యక్తి వికాసాన్ని యింకా వ్యాపైన దేశవికాసాన్ని పెంపొందింప చేయాలనే సదుద్దేశంతో యీ పత్రికను నడుపుతున్నాము. ఈ మా ఆశయాన్ని సఫలీకృతం చేయవలసిన బాధ్యత ప్రతి పాఠకునిది. "నేటి పాఠకులే రేపటి రచయితలు."

ఉంటాం!
సెలవు.
(సంపాదక వర్గం)


కార్టూన్ పేజీ

(1)



(2)

మహాజనులారా! మీరు నిశ్శబ్దంగా
వుంటే యుష్ముడు సోషలిజం గురించి
మాట్లాడుతాను...



మనం ఎవ్వరం చేయని పనులన్నీ దేవుడు చేసినట్లే. కర్తృత్వం ఒకడి పైన పెట్టాలి కాబట్టి. దేవుడు చేశాడంటున్నాము గానీ. అతడిని నేను చూడలేదు.

చూడక పోయినప్పటికీ, అతడు మంచి మస్సస్త్రియుడనే గట్టి నమ్మకం వుంది. తన సృష్టిని తాను నవ్వులాట పాలు చేసుకుంటూ ఉంటాడేమో అనే చింత కలుగుతూ ఉంటుంది గానీ, ఎవరిని అడిగి తీర్చుకోను ఈ శంక? కొన్ని చింతలు అట్లా ఉండి పోతేనే మంచిది. కొన్ని శంకలు అట్లా మిగిలి పోతేనే పౌక్షం కొనసాగుతూ వుంటుంది.

ఇంతకూ — దేవుని హాస్య ప్రియత్వం ముచ్చట

మేము ఏ ఊళ్ళో ఉంటే అదే మా ఊరు. ఏ ఇంట్లో అద్దెకు ఉంటే అదే మా ఇల్లు. ఇట్లాగ బ్రతుకుతున్నాం. సమా

ఒక ఇంట్లో ఉన్నాం. ఆ ఇంటికి ప్రక్కన ఒక మేకదాటు వున్నాయి. దాని ప్రముఖంగా కలిసి ఉండే రెండుమైళ్ల లోపున ఉన్న గుట్టలో పుట్టి, పైలు దూరాన ఉన్న చెరువులోకి చేరుకుంటుంది. పేరు పేరి ఏరు. మా ఇంటికి ముందు ఆవరణ, గోడ, వెనకన ఒక పెరడుగా, ఏటికి పోయే గట్టుల మార్గంగా, ఒక గరాజీ కూడా ఉంది. దాని వలన మాకు ఉపయోగం లేదు. మధ్యాహ్నాం పూట కొలువు విరామంలో తీసుకోవడానికి పనికి వస్తూ ఉండేది. "అద్దె కట్టకుండా కొలువు విశ్రాంతి తీసుకోవడానికి గరాజీ ఉన్నదా! అని ఇంటి యజమానురాలు ఉపన్యాసమిస్తూ వుండేది. ఆ గరాజీని, గోడను చుట్టు ప్రక్కల వారు ఇళ్లు కట్టించుకునే ముందే కట్టించిందట -- తాను అనేక వేలు చెల్లించి దానికి నిర్మాణ సామాగ్రిని సేకరించి, గరాజీకి సూటిగా ఇంటి ముందు ఆవరణ గోడకు పెద్ద గేటు కట్టించింది. ఆఫీసరు కోసం కట్టిన ఇల్లు సుమా అని ఇంటి యజమానురాలు ఖరాఖండిగా వ్యాఖ్యానిస్తూ ఉండేది. నేను ఆఫీసరును కాను.

ఇంటికి ఎగువన, అంటే ఏటికి పడమరగా ఎగువన, ఆవాడలోకి వచ్చే అడ్డు కోసం గాను ఒక చిన్న వంతెన కట్టారు. వంతెన కట్టిన వ్యక్తి ఉద్యోగ విరమణ చేసిన ఇంజనీరు. అతడు [illegible] వంతెన నిర్మాణ సామగ్రిని ఎక్కువగా తెప్పించి, [illegible] పని ప్రారంభించుకున్నాడంటూ ఉంటారు. అంటూ [illegible] విపరీతం! అందరూ అట్లా అతనపై దుష్ప్రచారము చేస్తున్నారని ఆయనే చెప్పాడు. బ్రాహ్మణులు ప్రచారం చేస్తే, ఈ బ్రాహ్మణులు అందరూ ఇంతేనంటాడు. అబ్రాహ్మణులు ప్రచారం చేస్తుంటే, అసలు వీళ్లంతా ఇంతేనంటాడు. అతడి జవాబు దొరకని ప్రశ్న ఉండదు. తెలివిగలవాడే అనాలి. నాకు ముచ్చటగా వేదాంతం చెప్తూండేవాడు.

మేమున్న ఇంటికి పడమరగా, ఏటి ఒడ్డున ఉన్న
జాగాలో ఒకావిడ గుడిసె వేసింది. ఆ జాగా మరెవరిదో నట. వాళ్ళు ఎంతకాలానికీ ఇల్లు కట్టించుకొనక పోతే, ఆమె ఒక గుడిసె వేసుకున్నది. కావాలంటే కిరాయి ఇచ్చివేస్తానంటుంది. జాగా యజమాని కావాలన్నవాడే మో తెలియదు. గుడిసెకు తడికల అడుపు. తడికల లోపల మెల్లి మెల్లిగా గోడలు లేవనెత్తు తున్నదని సహకారవాడ బంట్రోతు అంటుండేవాడు. జాగా యజమానికి గుడిసె ఇల్లాలిని చూస్తే భయం. చూస్తే తప్పేది. అతడు దొవ్వడే చూస్తాడనే అని అనటం నేను కూడా విన్నాను. జాగాలకు, ఇళ్ళకు సంబంధించిన వ్యవహారాలు నాకెందుకులే అనుకుని, అన్నీ వింటూ ఉండేవాడిని.

ఒక ఏడాది -- వర్షాలు లేవు. వస్తాయన్న ఆశకూడా లేదు. 'మా ఇంటి యజమానురాలు పంటలు మాడిపోతున్నవని, మేము అద్దె పెంచాలని చెప్పడానికి రాత్రి వేళ వచ్చి, వరాలాగనే అన్నం అని విశ్రమించింది --

పంటలు ఉండవు కాబట్టి, ధాన్యం తెప్పించి, ప్రజలను ఆదుకోవాలని పంచాయతీ కట్టిన ఇంజనీరు సైకలు వేసుకుని, ఊళ్ళకి వెళ్ళారు.

గుడిసె ఇల్లాలు, కిరాయి కష్టాలలో ఉన్నట్లుంది. దాని కొడుకు ఎక్కడో సినిమా హాలులో గేటు కీపరు. దాని పని బాగుంది. పంటల ముచ్చటలు ఆమెకు పట్టవు. కొడుకుని, మనుమడిని వేసుకుని సినిమా చూడ వెళ్ళింది.

నేను నెల జీత గాడిని. నేను ఎక్కడికి పోను గనక పైగా ఇంటి యజమానురాలు వచ్చె. ఆఫీసులో యజమాని. ఇంటికి ఒక యజమాని. యజమాని ద్వయ భక్తిలో ఇంటిలోనే ఉన్నాను.

ఈ స్థితిలో --- రాత్రి తొమ్మిది గంటలప్పుడు ఒక మేఘ శకలం చంద్రుని వద్దకు చరచర వచ్చి, అతడిని సగం మూసింది. అది చూసి మరొక మబ్బు తునక చిరచిర వచ్చి మిగతా కొంచెం మూసింది. అంతే, ఎక్కడినుంచి వచ్చినవో ఈ తునకలు ముసురుకుని వచ్చి, కొంచెం చినుకనారంభించాయి. అరగంటలో చినుకో చినుకు. ఏరు గలగలమన్నది. ఇంటి యజమానురాలు, ఈ చినుకులతో అయ్యేనా పొయ్యేనా అని వర్షి తత్వాన్ని ప్రబోధిస్తున్నది. వర్షం ఆగడం లేదు.

సహకారవాడ బంట్రోతు తాగి పాడుకుంటుంటే వినవస్తోంది. వర్షపు తాకిడిను గానీ, ఏటి సంగమ లవు గానీ సరిగా వినని వ్వాడు వాడిగొంతు వినూనా.

వరండాలో నుంచుని చూస్తున్నాను. రోడ్డుకు బదులు నీరు పారుతోంది. బాగానే వస్తోంది. చెత్తా చెదారం మా గేటుకు ఎగదట్టి, వాననీరు దానిని పైకెత్తంగా వస్తు ఉన్నది. మా ఆవరణ అంతా నీరే!. గరాజి వైపు ప్రవాహం జోరుగా వెళ్తోంది. గేటు ఊగిసలాడుతు ఉన్నది.

రాత్రి పది అయింది. ఆ కాసేపటిలో పది నిముషాల ముక్కల వర్షం కురిసి ఉంటుందనే అనుకున్నాను. కురుస్తూనే ఉంది వర్షం. గేటు ఉధృతంతో ఊగిపడింది. మా ఇంటి ఎలుబేమాను రాలు నిప్పేర పోయి చూస్తున్నది. ఇంట్లోళ్ళం అందరమూ వరండాలోనే ఉండి చూస్తున్నాం.

ఇంతలో.... 'ఢాంయ్!' అనే శబ్దం! ఎక్కడిదో అని? నవాకారం వాడు ఇంట్లోంచి అప్పటికి పారిపోయి, నన్ను రమ్మని కేకలు పెట్టాడు. కాంపౌండ్లోనే పోయినాను. చూడను గదా, నానా బీభత్సం! ఎక్కడో చెత్తా చెదారం కొట్టుకు వచ్చి, వంతెన కన్నాలకు అడ్డుపడి, నీరు ఎగదట్టి, ఆ నీరు పైకి ఉబికి, రోడ్డుకు అడ్డంపడి, మా గేటును కొట్టి, ఆవరణలోగా.... ఎక్కడికో పోయున్నాయి. పోనీండి! మరి ఈ 'ఢాంయ్' ఏమిటి? ఇంట్లోయి ఎవరో మునగగా చూశాడట. ఈలోగా బుడుంగ్ మని ఎవరో తేలి, చెయి ఊపుతున్నారు. గబ గబా వెళ్ళి పట్టుకున్నాం! ఇంజినీరు! సైకిల్ తో సహా గాలితో నీళ్ళల్లో పడ్డాడు!

అంత కాలువ ఎట్లా పడింది? వంతెన ఎగదట్టిన నీరు, రోడ్డును కోసుకుని, రోడ్డుకు గుండంగా చేసుకుంటు మా గేటును కొట్టివేసిందన్నమాట.

ఇంజినీరును పైకి లాగాం! అతడి సైకిల్ అప్పట్లో కానరాలేదు. ఇంజినీరును ముందుగా మా వరండా లోకి చేర్చాం. అక్కడ మా ఇంటి ఎలుబేమాను రాలు కనిపించ లేదు. గరాజి కూలిందని వాళ్ళకి వెళ్ళింది. ఆవరణ గోడ మొత్తం పడుకుంది. దాని మీదనుంచి నీరు పోతోంది. పాపం, ఎక్కడెక్కడో కలుస్తోంది ఆమెకు సొంత భూమి చూపే వ్యవధి లేదు. ఇంజినీరు సంగతి చూస్తున్నాం. అతడి కాలు విరిగింది. మూతి చిట్లింది. చాలా గాయాలైనాయి. అతడి ఇద్దరు పిల్లలు ఏడ్చారు.

మొత్తానికి రాత్రి ఏ పన్నెండు గంటలకో నిద్రపోయాం! ఎట్లా వింటే — 18 ముక్కాల వర్షం కురిసిందన్నారు.

తెల్లవారింది. చక్కగా ఎండ వచ్చింది. గుడిసె
ఇల్లాలు ఎవరినో తిడుతోంది. చుట్టూ జనం చేరారు. మామూలుగా ఆమె ఇంజనీరును తిడుతూ ఉంటుంది. ఈనాడు ఎవరిని తిట్టిందో తెలియడం లేదు. కొన్ని తిట్లు ఆడవాళ్ళపైనా, కొన్ని తిట్లు మగవాళ్ళపైనా సాగించేస్తున్నది. "అది," "వాడు" అనే శబ్దాలు తప్ప పేర్లు లేవు. ఏమిటి సంగతి?

గరాజి దాటి వెళ్ళిన నీరు, ఆమె గుడిసె క్రిందగా వెళ్ళి పొల్లోకి చేరుకున్నాయి. అందువలన ఆమె గుడిసె గుడిసెగానే ఉంది. అడుగు లేదు — నీరు తొల్చివేసింది. ఆమె ఆ రాత్రి సినిమా చూసి, బంధువుల ఇంట్లో పడుకుని తెల్లవారి రాగానే, ఇంట ఉన్నాయిలం జరిగింది. కోళ్ళు లేవు, కుండలు లేవు, పెట్టె చాపా లేవు. అన్నీ అడుగు నుంచే పొల్లోకి పోయినాయి. పైన బంట్రోతులు కాపేదా? లేదే — వాడు మా వరండాలో ఉన్నాడు ఉదయం వరకూ.

ఉదయమే ఇంజనీరును ఆసుపత్రిలో చేర్పడానికి వెళ్ళాడు.

గుడిసె ఇల్లాలు, ఇక తనకు ఆ జాగా అచ్చిరాలేదని, అక్కడ నుంచి వెళ్ళిపోయిందనుకొండి. చివర్న వరకూ ఆ ప్రాంతమంతా పోయినా, ఒక్క గిన్నె కూడా దొరకలేదు.

వంతెన వేయించు ఇంజనీరు పడిన గుంట అడుగున అతడి సైకిలు దొరికింది. ఏడు గజాల గుండం! వెన్న ముద్దను కోసినట్లు రోడ్డును నీరు కోసింది! ఇంజనీరు ఏడు నెలలు ఆసుపత్రి లోనే ఉన్నాడు. ఆయన భార్య తన కృతజ్ఞత చెప్తూ, ఆయన ఎంత కష్టపడి ఆ రోడ్డు, వంతెన వేశాడో మాకు ఈ ఏడు నెలల్లో చెప్పేసింది.

ఏమయిందో మా ఇంటలిజెన్సువారు ఇప్పటి వరకు మరి తెలుపలేదు.







సీతారాం

సంఘ వైశిష్ట్యానికి, మంగళ ప్రదమైన జీవితానికి, మానవతకు, నైర్మల్యానికి, స్త్రీ నిదర్శనం. నిర్మలమైన, పవిత్రమైన స్త్రీ హృదయ సౌందర్యం సాటిలేని ప్రకృతి — సృష్టికి మూలము, మహోత్తరమైనటువంటి మాతృత్వం స్త్రీకి సంక్రమించింది. స్త్రీని గౌరవించలేని ఏదేశము పైకి రాలేదు, రాదు. అనాదిగా భారతదేశంలో స్త్రీ ప్రాముఖ్యము ఎనలేనిది. స్త్రీని ఒక ఆదిదేవతగా పూజించే సాంప్రదాయం! — కాని నేడు స్త్రీని పూజించనవసరము లేదు. కనీసం మామూలు మనిషిగా చూస్తే చాలునని పిస్తోంది.

రాజా రామమోహనరాయులు, వీరేశలింగం గారి వంటి, సంఘ సంస్కర్తల వలన స్త్రీ చాలా సమస్యలకు జయించింది [అనుకుంటాం!] కాని సంఘంలో స్త్రీ గౌరవం మాత్రం పెరగలేదు సరికదా, రోజు రోజుకి అది క్షీణిస్తోంది. నేడు కాలేజీలలో విద్యార్థినులు ఏడే అగచాట్లు ఎన్ని? ఈ నాడు చదువుకున్న స్త్రీకి సంఘంలో ఎంత గౌరవం లభిస్తోంది? ఉద్యోగాలు చేస్తున్న వనితలు ఎదుర్కొనే సమస్యలెన్ని?, అపవాదులెన్ని? పెళ్ళి చేసుకొని ఆశయాల్ని, వ్యక్తిత్వాన్ని, చంపుకుని, ఆ మొగుడికి బానిసగా మారి, పిల్లల్ని కంటూ, వెట్టి చాకిరీ చేస్తూ, రోగాలతో — కష్టాలతో బ్రతికే బ్రతుకు కేవలం గృహిణి జీవితంగా తలచే గృహిణులెందరు లేరు? వీటన్నిటికి కారణం ఏమిటి?

'స్త్రీకి సమాన హక్కులిచ్చారు' అని కొందరు అనవచ్చు! హక్కులిచ్చిన మాట వాస్తవమే కాని..... ఆ హక్కులను వినియోగిస్తున్న స్త్రీకి సంఘంలో ఏపాటి గౌరవం లభిస్తోంది? దీనికంతటికి కారణం పురుషుని సంకుచిత మనస్తత్వం కావచ్చు! పురుష హృదయాలలో మంచి మార్పు వస్తే తప్ప, స్త్రీల పరిస్థితి మెరుగు కాదన్న శ్రీమతి ముప్పాళ రంగనాయకమ్మ గారితో నేనేకీభవించకుండా ఉండలేను.

నా స్నేహితురాలు కామేశ్వరి ఎంతో ప్రయత్నం మీద ఒక ఉద్యోగం సంపాదించింది. కానీ ఆ ఉద్యోగంలో చేరిన ఇరవై రోజుల లోనే మానేస్తానంది. 'ఆ ఆఫీసులో ఉద్యోగం చేసి ఇంటికి వెళ్ళిపోవడం కంటే పస్తులు ఉండటం మేలు.' అని చెప్పింది. 'నీ కుటుంబ స్థితి నీకు తెలియనిదా? అట్లా మానేస్తానంటే జీవితం గడిచేదెట్లా? ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే సర్దుకుపోవాలి' అన్నాను నేను. 'ఎలా సర్దుకుపోవాలి? మా ఆఫీసులో నేను ఒక్కర్తినే ఆడపిల్లని, ప్యూను మొదలు పెద్దవారి దాకా అందరూ ఆ క్లైమణే! ప్రతివారూ ఏదో కామెంటు చెయ్యని నిమిషం ఉండదు. ప్రతివారూ నా వైపు ఒక వింత జంతువును చూసినట్లు చూసి వెకిలిగా నవ్వటం. ఆ కేమనేజరు చీటికి మాటికి పని పేరున్న ఏదో వంక పెట్టుకుని తన గదికి పిలవడం. ఈ రోజు నా చెయ్యి కూడా పుచ్చుకున్నాడు. చెంప మీద ఒకటి అంటించి వచ్చా' అంటూ చెప్పింది.

ఏ ఒక employ కూడా అలా అసభ్యంగా ప్రవర్తిస్తే భరించ గలరు? శీలం అనేది ఒక్క స్త్రీకి పరిమితం కాదు. అది పురుషుడికీ వర్తిస్తుంది. అసలది ప్రతి వ్యక్తికీ సంబంధించినది.

సినిమా హీరోల్లా కావాలని కాళ్ళు లాక్కొస్తుంటూ పోయేటి యువకులను ఏమనాలి? సినిమా వదలగానే ఏదో లోకంలో ఉన్న వాళ్ళలా ఒళ్ళు తెలిసుకుంటూ, డాన్సింగ్ హీరోలా ఊపుకుపోతూ, కావాలని భుజాలు తగిలేట్లు, ఢీ కొట్టేట్లు మీద పడుతూ పరిగెత్తే వారిని ఏమనాలి? బస్సుల్లో కూడా అంతే! (ఆడవాళ్ళు కన్న మొగాని నొక్కినా తూగ్గా కుంటాస్తేట

దగ్గరగా) నిలబడి, ఫుట్ బోర్డుల పై వేలాడుతూ, తమ హీరోయిజాన్ని ప్రదర్శిస్తూ - అందరికీ వినబడేలా కామెంట్స్ చేస్తూ, అంతటితోనే ఆగక జడకి పూసినట్లు తనకు తానే ఒక పెద్ద ఘనకార్యం చేసే విద్యార్థుల్ని ఏమనాలి?

కాలేజీలలో ముందు బెంచీలలో కూర్చున్న విద్యార్థినుల పై పేపర్ బాల్స్ వేసి, బోర్డుల మీద, బెంచీల మీద అసభ్యకరమైన బొమ్మలు గీచి, ఆడపిల్లలకు నిక్ నేమ్ లు పెట్టి, ఏడిపించే కాలేజ్ స్టూడెంట్స్ ను ఏమనాలి?

నా క్లాస్ మేట్ కి బుగ్గమీద నల్లని గుండ్రంగా మచ్చ వుంది. ఆమె క్లాసుకు వస్తుంటే 'కొత్త పెళ్ళి కూతురా రారా....' అంటూ ఎక్కడ నుంచో ఒక గొంతు వినిపిస్తుంది. నల్లగా వున్న మా మేడమ్ ముకానిక్కి 'కాడ్ బరీస్' అంటారు. లీలా అని ఒక అమ్మాయి ఉంది మా క్లాసులో. "లీలా ఫర్ ఓన్లీ వన్ రూపీ' (లీలా అనే ఐస్ క్రీం కూడా ఉంది లెండి) చీప్! రండి! లీలానందాన్ని అనుభవించండి" అని అంటారు. ఇలా ఇక్కడ ఎందరో మహానుభావులు, కిల్లర్ లు, సోఫియా లారెన్ లు, మంజాధరులు వెలిశారు. ఇది కళాశాలలో పైద్వ విద్య నభ్యసిస్తున్న విద్యార్థుల్ల సంస్కారం.

ఈ విధంగా ఇల్లు దాటాలంటే భయం. కాలేజీలో అడుగు పెట్టాలంటే భయం. ఆఫీసుకెళ్ళాలంటే హడల్ ...... ఇలా అనిపిస్తుంటే ఏ స్త్రీ ధైర్యం వహించి ముందుకు సాగలుగుతుంది?

కన్నెలు సాధారణంగా మంచి వరుణ్ణి కోరుకుంటారు. కానీ పురుషులు పెళ్ళయిన తరువాత కోరని అంటూ ఉండదు. ఆప్యాయత, ఆత్మీయత చూపించిన స్త్రీ— ఒక స్నేహితురాలిలో ఆ ఆత్మీయతను, ఆప్యాయతను చవి చూడ గలడు ఆ పవిత్ర స్నేహంలో దుఃఖాన్ని మరచి మనసారా నవ్వగలడు. కానీ ఈకాలం అంతటి ఉదాత్తమైన ఆలోచనలకు దూరమయ్యారు. అప్పుడుకూడ వారిని అర్థం చేసుకోలేక, లేని పోని కథలు అల్లి, కల్పనలు చేసి, వారి పవిత్రమైన, వారిపై వారికే నమ్మకం పోయేటట్లు చేస్తారు.

స్త్రీ పురుషులకుంటే స్నేహము అతి పవిత్రమైనది. అది అతి సహజమైన ఒక బంధము. అందుకే దాన్ని స్నేహ బంధం అన్నారు. కాని కొందరు అసహజమైన చేతలతో, ఆ పవిత్ర బంధాన్ని అపవిత్రం చేస్తున్నారు. అందుకే ఈ నాడు స్త్రీ పురుషుల స్నేహం, ఆ పవిత్ర నామానికి తగినదిగా లేదు. అసలీ అపవాదులు, పోయిటువంటి కొందరికి అసూయలు ఈర్ష్య, అసూయలూ, రాగ ద్వేషాలు, ప్రతీకారాలు కారణం కాగా, మరికొందరికి ఈ అపవాదులు కల్పించి, ప్రచారం చేయడం అదొక ఒక సరదా! అందునా, గాలికంటే వేగంగా పయనించేది ఒక్క ఈ పుకారు, మన నిత్యజీవితంలో మనం అనుభవించేదదే!

ఈ పుకార్లు స్త్రీల జీవితం పై ఎంతగా ప్రభావితం చేస్తున్నాయంటే, అవి భరించలేక, అనేక మంది యువతులు తమ విలువైన జీవితాలను బలి చేసుకుంటున్నారు. అపవాదుల పాలై మసైపోతున్నారు. ఇటువంటి అభాగినులు మన దేశంలో ఎందరో ఉన్నారు.

ఆధునిక భావాలు గురించి, స్త్రీల అభ్యుదయం గురించి ఎన్నో కబుర్లు చెప్పే పురుషులు (కొందరు తప్ప) తమ సోదరి గాని, భార్య గాని, పర పురుషునితో మాట్లాడు తేనే సహించలేరు. తమ భార్యలను ఉద్యోగాలు చెయ్యడానికి అంగీకరించినా, కొందరు భర్తలు వారి ప్రతి కదలికను అనుమానిస్తుంటే, ఆ స్త్రీని చిత్ర హింస పెట్టినట్లు గాదా? ఇది స్త్రీల తప్పా? పురుషుల మనస్తత్వమా? వివేకం, సంస్కారం, విద్యా— అన్నీ పెరిగిన స్త్రీయందు నమ్మకం గౌరవం ఎందుకు క్షీణిస్తోంది? ఒక మనిషి మనసును నరక పాలయింగా హింసించేది ఒక్క అనుమానం మాత్రమే! స్త్రీ సమస్యలకి మూలకారణం వారికి జరిగే గౌరవలోపమే! వారి హృదయాలలో ఆత్మస్థైర్యం కలిగిన నాడే ఉత్తమ సంఘ జీవనానికి నాంది— .. ☆☆☆

ప్రణయ గీతి

పాడవే! పాడవే! ఓ నాతి!
మళ్ళీ మళ్ళీ మన ప్రణయ గీతి!
మధుర భావాల నాటి....
కోమల గానము తోటి! ॥పాడవే॥

చేతుల్లో చేతులు కలిపి
మనసుల్లో మమతలు నిలిపి
నందనవనం లో మనం
మాట్లాడుకున్న మాటలన్నీ
పాటగా మలచి..[redacted]..
పాడవే! పాడవే! ఓ నాతి!
మధురమైన మన ప్రణయ గీతి!

నీ భావ సుధా వెన్నెలపథంలో
వర్షిస్తున్నాయి ఆనంద బాష్పాలు.
నా గాన లహరి తీరాన
కవ్విస్తున్నాయి చల్లని మల్లియలు.
చెరగని అందం నీదే!
తరగని స్నేహం మనదే!
అందాల ప్రకృతి తోడుగా...
కడదాం మనం నేస్తం!

మన ప్రణయ బంధాన్ని
పాటగా మలచి....
పాడవే! పాడవే! ఓ నాతి!
మళ్ళీ మళ్ళీ మన ప్రణయగీతి!
మధుర భావాల నాటి!...
కోమల గానము తోటి!

— చిరంజీవి

Page Missing.

చిత్రమాల



పద్మశ్రీ
అక్కినేని. నాగేశ్వరావు



చిన్నారి కోరిక

రి కోరిక

చిత్రం: ఇంద్రభ



'బై బై మిస్ గుడ్‌నైట్'

రాజేష్ ఖన్నా

మేఘరాజ్ కళా నికేతన్

[సంగీత, సారస్వత, సాహిత్య సమాఖ్య]

కార్యవర్గ సభ్యులు —

1. శ్రీ జి.వి. పూర్ణచంద్ (ప్రెసిడెంటు)
2. శ్రీ టీయం. రామమోహనరావు (సెక్రటరి)
3. " డి.వి.యస్. ప్రసాద్ (ఆర్గనైజర్)
4. " యం. పి ప్రకాష్ (మెంబరు)
5. శ్రీమతి కె. సుందరి (ట్రెజరర్)
6. " ఇవటూరి సరోజినీదేవి (మ్యూజిక్)

గౌరవ సభ్యులు

1. శ్రీమతి జి. యస్. ప్రసూన
2. శ్రీ యం. ప్రసాదరావు
3. " కె. సదాశివరావు
4. " పాండు రంగారావు
5. " యస్. యం. మూర్తి
6. " ఆర్. వి. ఎల్. నరసింహారావు (వైస్ ప్రెసిడెంటు)
7. " యం. వి. పి. స్వామి (జాయింటు సెక్రటరి)
8. " యం. ఎన్. ఆర్. కె. ప్రసాద్ (పబ్లిసిటి)
9. శ్రీమతి పి. భవాని (")
10. " భవాని (
11. శ్రీ ఆర్. రామమోహన్

గౌరవ సలహాదారు

శ్రీ జి. కృష్ణ

శ్రీ మేఘరాజ్ కళా నికేతన్ 1974 లో స్థాపించబడింది. మానవుడు యంత్రంగా మారరాదు. అతని జీవితం ఒక మహాకావ్యం. ~~[illegible]~~ ఆ కావ్యంలో ప్రతి నవరసాలు ఆలికించే మధురమైన ఘట్టాలు. వాటిని అనుభవించి చేసుకుంటూ తన జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలి. అందుకు సాధనాలే. సంగీత, సారస్వత, సాహిత్యాల ఈ సంగమమే మాయీ సమాఖ్య. మా సమాఖ్య సభ్యులందరూ మా నిజమైన బంధువులు. వ్యక్తి యొక్క వికాసము, సంఘ వికాసము కావాలి. అందరూ ఆనందంగా ఉండాలి. అదే మా ఆశయం. మా యీ సదాశయానికి అన్ని విధాలా సహకరించాలి.

ఇట్లు

మేఘరాజ్ కళా నికేతన్.

విజయవాడ – 2

వచ్చే సంచికకు
వచ్చే క్రొత్త అందాలు

కలాల బలాలు
(నవ కవితలు)

లేడీస్ అండ్ జంటిల్ మెన్

'కుటుంబనియంత్రణ'
గురించి వ్యాసాలుగా
నీ, కథలు గానీ, నవ
న కవితలుగానీ
మీరూ పంప
వచ్చును.



ఒక విన్నపము

పాఠకులలో రచనాశక్తిని, ఉత్తమ భావాలను పెంపొందించే శీర్షికలు, క్విజ్ లాంటివి అనేకము ఇంతవరకూ నిర్వహిస్తూ వచ్చాము. అదే సమస్థానము లో "యువ కలం" అనే శీర్షికను రాబోయేటి సంచిక నుండి ప్రవేశ పెట్టదలచాము. యువతీ యువకులు తమకు గల అభిప్రాయాలు, అభిరుచులు, ఆశయాలు మాకు పంపితే, వాటిలో ఉత్తమమైన భావాలు గలవాటిని ఎంచి, "యువ కలం" లో వారి ఫోటోతో సహా ప్రచురిస్తాము. ఆ ఆలోచనతో ఈ విన్నపమును చేయుచున్నాము. ఈ శీర్షికపై పాఠకులు తమ అభిప్రాయాలు కూడా పంపవలసినదిగా కోరుచున్నాము.

యువ కలం విశేషాలను పంపువారు తమ ఫోటోలు రెండు కాపీలు పంపవలెను. కార్డులయిం చిరునామాలు మొదటి పేజీలో రాయాలి

— ఎ. పీటర్.

ఇది మా సహాయక వర్గము

కె. రమేష్
పి. రమేష్
జి. విజయ్ కుమార్
యస్. వెంకటేశ్వరరావు
బి. రాజారాం
బి.యస్. ప్రసాదరావు
యం.పి.పి. స్వామి
బి. పసుల
కుమారి. విజయరాధిక

